Vol. X
No. 2

25th June, 1979.
(Monday)
4 Ashadh, 1901 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | .. 139 |
| Short Notice Questions and Answers. | .. 162 |
| Written Answers to Questions. | .. 169 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | |
| re: Nomination of non-local M.L.A. as the Chairman of Advisory Committee for Puttur Panchayat Samithi, Chittoor District. | 193 |
| Papers Laid on the Table. | .. 201 |
| Government Bills: | |
| (1) The Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1979. | .. 202 |
| (2) The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1979. | .. 217 |
| (3) The Andhra Pradesh Municipalities and Gram Panchayats (Amendment) Bill, 1979. | . 223 |
| (4) The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979. | .. 232 |
| (5) The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1979. | .. 241 |
| Announcement: | |
| re: Messages from the Council. | .. 245 |
| Statement by the Chief Minister: | |
| re: Service Conditions and allowances of Police Officers and Policemen in the State. | .. 246 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1982

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Eighth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 25th June, 1979.

The House met at Half-Past Eight of the clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Scheme for having Homeopath and Ayurveda Physician in Primary Health Centres

85—

*3272-Q.—Sri K.B. Siddaiah (Puttur):—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that the Government have decided to have Homeopath and a Ayurveda Physician in every Primary Health centre;

(b) if so, the No. of Primary Health centres in which this scheme was introduced; and

(c) the time by which this scheme will be implemented in all P. H. Cs?

ఆరోగ్య, వైద్యశాఖమంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్) :—

(ఎ) లేదండీ.

(బి), (సి): ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ కె. బి. సిద్దయ్య :—ఇది గ్రామీణ ప్రాంతానికి సంబంధించిన విషయం. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక హోమియోపతి వైద్యుని ఒక ఆయుర్వేద వైద్యుని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు వార్త అందింది. దానిపైన ఈ ప్రశ్న ఇవ్వబడింది. మంత్రిగారేమో అలాంటి ఆలోచనే లేదు అంటున్నారు. ఈనాడు ప్రతి పి. హెచ్. సెంటరులో కూడా ఒక హోమియోపతి, ఒక ఆయుర్వేద డాక్టరుని వేయవలసిన అవసరం వున్నది. కాబట్టి మరల పునరాలోచన చేసి అలాంటి ప్రతిపాదనలు ఏవైనా పరిశీలన చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ? ఇది చాల అవసరం.

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటరులో ఆయుర్వేద వైద్యునిగాని, యునాని వైద్యునిగాని వేయాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోలేదు. కాకపోతే ప్రయిమరీ హెల్త్ సెంటరు ఎక్కడైతే స్టేషను అయి ఉంటుందో అక్కడ కాకుండా సబ్ సెంటర్సులో ఎక్స్‌పరిమెంటల్ బేసిస్ మీద కొన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్సులో మూడవ డాక్టరుగా వేయాలని టు ట్రైన్ ది కమ్యూనిటీ హెల్త్ వర్కర్సు, ప్రివెంటివ్ అండ్ క్యూరేటివ్ అండ్ ప్రమోటివ్ వర్క్ కొంత రూరల్ ఎసిస్టెన్సు కూడా వారికి ఇవ్వాలని దీనికి ప్రస్తుతం విశాఖపట్టణంలో 15, శ్రీకాకుళం జిల్లాలో 1, కడప జిల్లాలో ఒకటి, హైదరాబాదులో ఒకటి, ఇతర జిల్లాలలో 7 మొత్తం 35 మందిని ఎక్స్‌పెరిమెంటల్ బేసిస్ గా వేయాలి అని అనుకున్నాము గాని ప్రతి ప్రయిమరీ హెల్తు సెంటరులో వేయాలి అనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోలేదు.

శ్రీ పూల సుబ్బయ్య (మార్కాపురం) — ఇప్పుడు ఎలోపతి ఎక్కడైతే ఫెయిల్ అయిందో అక్కడ హోమియోపతి ఆయుర్వేదం సక్సెస్ అవుతోంది. ఇది చాల మంది గ్రామీణ ప్రజలలో చాల రోగులలో ఉన్న విశ్వాసం, అందువల్ల మంత్రివర్యులు ప్రజలలో ఉన్నటువంటి అట్లాగే రోగులలో ఉన్నటువంటి అభిప్రాయాన్ని గమనంలోనికి తీసుకొని తప్పకుండా ప్రతి పి.హెచ్.సి.కి ఒక డాక్టరుని నియమించడం ఉచితము, న్యాయము. అది హోమియోపతి, ఆయుర్వేదము సాంప్రదాయసిద్ధముగా వస్తున్నది కాబట్టి దీనిని ఎన్‌కరేజి చేయడం మంచిది. చాలా ఎయిల్‌మెంట్సు ఉన్నాయి. అవి అలోపతికంటే ఆయుర్వేదము, హోమియోపతితో నయము అవుతున్నాయి అని అది చాలమందికి తెలిసిందే. నాకు అనుభవం ఉంది. కాబట్టి మంత్రివర్యులు ఆట్లా ఆలోచన చేసి ప్రజానీకాన్ని ఆదుకుంటారా ? రోగగ్రస్తులను ఆదుకుంటారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఆయుర్వేదము మాత్రము సాంప్రదాయం అండి. హోమియోపతి మాత్రం సాంప్రదాయం కాదు. ఏది ఎట్లా అయినా ఇప్పుడు ఉన్న నిర్ణయం ఇది. నేను ఇప్పుడే చెప్పినట్లుగా 35 ప్రాథమిక కేంద్రాలలో సబ్ సెంటర్సులో వీరిని వేసి ప్రజల ఆదరణ అభిమానం వారు ఎంతవరకు సేకరించుకో గలుగుతారో దానిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరల పునరాలోచన చేస్తుంది.

శ్రీమతి ఎం. స్వరాజ్యం (తుంగతుర్తి) :—మంత్రులు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేయడం చాల అన్యాయం అసలు అది నిరశించతగిన విషయం. సాంప్రదాయం కాదు అని మంత్రిగారు సెలవిచ్చారు. మరి సాంప్రదాయం కానిదే హోమియోపతి కాలేజి ఎందుకు పెట్టారు ? డాక్టర్సుని ఎందుకు ట్రయిన్ చేశారు ? పైగా ఈనాడు అది చీప్ వైద్యము, హోమియోపతి వైద్యాన్ని మనం పెట్టుకున్నదే అందుకు, ఎలోపతి వైద్యాన్ని అంత బడ్జెట్ పెట్టి అందించలేము. ఆయుర్వేదము యునాని హోమియోపతి ప్రారంభించాలని అనుకున్నాము చీప్ వైద్యము కనుక ట్రైనింగు ఇచ్చాము. ఆ ట్రయినింగు అయిన డాక్టర్లు చాల మంది ఈనాడు నిరుద్యోగులయి కూర్చున్నారు అందుచేత ప్రాథమిక సెంటర్సులో కాకున్నా సబ్ సెంటర్సులో అయినా పెట్టి మనం విస్తృతంగా

గ్రామ ప్రజలకు వైద్యం అందించడం అవసరం ఈ విషయంలో గ్రామాలలో ఏమైనా చేస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—హోమియోపతిని నేను విమర్శించలేదు. ఆయుర్వేదమే సాంప్రదాయముగాని హోమియోపతి సాంప్రదాయం కాదు అన్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) :—వారు చెప్పిన సమాధానంలో విశాఖపట్టణంలో 15 కేంద్రాలలో వారు పోస్టు చేసినట్లు చెప్పారు. ఇంకా కొన్ని జిల్లాలలో వేసినట్లు చెప్పారు. ఏ ప్రాతిపదిక మీద అసలు ఈ పోస్టింగ్సు అనేవి చేస్తారు ? దీనికి ఏమయినా ప్రాతిపదిక ఉన్నదా, లేదా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—వేసినాము అని చెప్పలేదు. వేయడంకొరకు ఆలోచన జరిగింది అని చెప్పినాను. దీనికి ప్రాతిపదిక ఏమీ లేదు. We have got to make some begining somewhere.

శ్రీ ఎం. ఆదెయ్య (పాయకరావుపేట) :— మంత్రిగారు సమాధానంలో విశాఖ జిల్లాలో 15 కేంద్రాలలో వేస్తామని ప్రతిపాదన ఉంది అని అన్నారు. ఉంటే దయచేసి ఏయే కేంద్రాలలో ప్రపోజు చేశారో తెలియజేస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఆ వివరాలు నా దగ్గర లేవు.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట) :—ఆ మంత్రిగారేమో వంద పోస్టులు ఇస్తామని చెప్పారు. మీ రేమో 35 పోస్టులు వేయడానికి ఆలోచిస్తున్నాము అని చెప్పారు. ఈ వంద పోస్టులు వారు చెప్పినట్లుగా ఇవ్వడానికి ఎంత కాలం పడుతుంది ?

Sri A. Madan Mohan :—The whole thing is unfortunately misunderstood by the Hon. Members. Answering (A), I said "No.". We are employing them in Sub-Centres. That d es not mean that we are creating employment in Sub-Centres.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—ఇది ఆరోగ్య శాఖ మంత్రికి సంబంధించిన క్వశ్చన్ కాదు. కాని వీరికి వచ్చింది. ఎందుకంటే హోమియోపతి మరియు ఆయుర్వేద వైద్యులను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వేస్తామని దానికి సంబంధించిన మంత్రిగారు ప్రకటించారు.

మిస్టర్ స్పీకర్ :—ఆ విషయం వేరు. పి.హెచ్.సి సెంటర్లలో వేసే విషయం వేరు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—వారు ప్రకటన చేశారు. దానికి దీనికి వైరుధ్యం ఉంది. ఆలోచించి ఒక సరి అయిన ప్రకటన చేస్తారా ?

శ్రీ కె. బి. సిద్దయ్య :—ఇది చాల ముఖ్యమైన విషయము. మంత్రిగారు పునరాలోచన చేసి ప్రతి పి.హెచ్.సి. సెంటరులో కూడా వేస్తారా ? మన మిత్రులు స్వరాజ్యం గారు చెప్పినట్లుగా అవి చాల చీప్. నేను స్వయంగా అనుభవించాను. అవి చాల చీప్ మెడిసన్స్. ఒక్క రూపాయి తీసుకుంటే సరిపోతుంది. ఇది దృష్టిలో పెట్టుకొని కనీసం ఇప్పటికైనా ఆ విధంగా చర్య

తీసుకుంటారా ? మన దేశం బీద దేశం. సబ్ సెంటర్సులో ఆలోచన చేస్తున్నాము అని చెప్పారు. కనీసం ప్రతి పి. హెచ్ సి. సెంటరులో వేసేదానికి ఆలోచన చేసి ఎప్పుడు వేయగలుగుతారో చెప్పాలి. వేయబోతున్నామని కాదు. ఖచ్చితంగా జిల్లాకి ఒక డాక్టరుని వేస్తామని ఒక స్పష్టమైన ప్రకటన చేస్తారా ?

Sri A. Madan Mohan :—As I have submitted earlier, on experimental basis, appointment of doctors will be made at about 35 places. I am also making it clear that we are not going to stand on prestige issue. Government is trying to supply the medicines at cheaper cost.

Purchase of Electrical meters by Electricity Board from Baroda Electrical Company

86—

*4003-Q.— Sri M. Yarraiah Reddy (Bhadrachalam) :—Will the Minister for Finance & Power be pleased to state :

(a) the number of companies from which electrical meters have been pucharsed by the State Electricity Board during last year i.e.1978 together with the number of meters purchased for giving to ryots;

(b) whether. it is a fact that the meters supplied by the Baroda Electrical Company, have gone out of order in no time;

(c) the action taken thereon by the Electricity Board; and

(d) the total cost of those meters ?

ఆర్థిక మరియు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ జి. రాజారాం) :—

(ఎ) 1978 సంవత్సరంలో రైతుల వ్యవసాయ సర్వీసులకు ఉపయోగపడే త్రీఫేజ్ ఎలెక్ట్రికల్ మీటర్లు సరఫరా చేయవలసిందని ఈ క్రింది కంపెనీలను కోరడం జరిగింది.

| | | | |
|---|---|---|---|
| 1. | మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిక్ ఎక్విప్‌మెంటు కార్పోరేషను | .... | 42,400 |
| 2. | మెస్సర్స్ సిమ్కో మీటర్స్, తిరుచిరాపల్లి. | .... | 42,400 |
| 3. | మెస్సర్స్ బరోడా ఎలక్ట్రికల్ మీటర్స్, బరోడా | .... | 10,000 |

(బి) కొన్ని మీటర్లు సరిగా పనిచేయడం లేదని ఫీల్డు ఇంజనీర్లనుండి ముఖ్యంగా కడప ఆపరేషను సర్కిలు నుండి ఫిర్యాదులు అందాయి.

(సి) చెడిపోయిన మీటర్లను సరిచేయడానికి తమ మెకానిక్‌ను పంపవలసిందిగా కంపెనీని కోరడం జరిగింది. కంపెనీవారు పనిచేయని మీటర్లను సరిచేయడం, అవసరమైన సందర్భాలలో క్రొత్త వాటిని ఇవ్వడం జరిగింది.

(డి) కంపెనీ వారు తమ ఖర్చులతో చెడిపోయిన మీటర్లను సరిచేయడం వల్లనూ, అవసరమైన సందర్భాలలో క్రొత్తవి ఏర్పాటు చేసి ఉన్నందువల్లనూ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం. ఓంకార్ (నరసరావుపేట) :—బి. కి సమాధానం చెబుతూ చెడి 8-40 a. m. పోయినవి అని అన్నారు. బరోడా కంపెనీవారు సప్లయి చేసినవే చెడిపోయినవా? ముందుగా సాంపిల్‌గా చూపినటువంటి స్టాండర్డ్‌వి కాకుండా తర్వాత సబ్ స్టాండర్ మీటర్స్‌ను పంపించారా? ఇందులో ఏదైనా కుంభకోణం వుందా?

శ్రీ డి. రాజారాం :— కుంభకోణం ఏమీలేదు. ఆ రోజుల్లో మీటర్ల అవసరం చాలా వుండింది. ఎప్పుడూ సప్లయిచేసే రెండు కంపెనీలు 42, 400 కంటే ఎక్కువగా ఆ సంవత్సరం సప్లయి చేయలేమన్నారు. అందువల్ల 10 వేల మీటర్లు అదనంగా అవసరమైనందువల్ల బరోడా కంపెనీకి యిచ్చిన మాట వాస్తవమే. అవి సరిగా పనిచేయడం లేదని చాలా వరకు బరోడా కంపెనీపైన ఫిర్యాదులు వచ్చాయి. అయితే సరి చేసారు, కొన్ని కొత్తవి వేసారు. అవి సరిగా లేవని తెలుసుకొన్న తర్వాత 1978లో యిచ్చిన ఆర్డర్సును 1979లో ఆపివేసాం.

శ్రీ కె.బి. సిద్దయ్య :—మీటర్ల విషయం చాలా ముఖ్యమైంది. మా నియోజక వర్గంలో మిట్టకుంట అనే గ్రామం వుంది. మీటర్ సక్రమంగా లేదని. డిస్కులో పుల్లపెట్టడానికి వీలుగావుందని కంప్లయింట్ యిచ్చిన అతనిపై కేసు పెట్టారు. నేను అలాంటివాణ్ణి కాదు మొన్ననే మీటరు పెట్టికున్నాను అని అతడంటే ఇంకో కొత్త మీటరు బిగించారు. బిగించినా పెద్ద పుల్ల పట్టేదానికి అవకాశం వుండింది. ఇది యాక్చ్యువల్‌గా జరిగిన కేసు. మీటర్లుబాగా లేవని కడపనుంచి కూడా రిపోర్టువచ్చింది, కాబట్టి మొట్టమొదటే సక్రమమైన మీటర్లు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటారా?

శ్రీ డి. రాజారాం :—ప్రతి మీటర్‌ను కూడా బోర్డుయొక్క లాబొరెటరీలో టెస్ట్ చేసి పంపిస్తారు ట్రాన్స్‌పోర్టు యిబ్బందుల వల్ల కొన్ని చెడిపోతాయి. బిగించేటప్పుడు కొన్ని చెడిపోతుంటాయి సమాధానంలో చెప్పినటువంటి రెండు కంపెనీల విషయంలో ఎలాంటి కంప్లెయింట్స్ రాలేదు. బరోడా కంపెనీపై చాలా ఫిర్యాదులు రావడంవల్ల మానివేసామని చెప్పాను. చిత్తూరు, పుత్తూరు నుండి కొంతమంది రైతులు, ప్రజలు వస్తే ఇక్కడి నుంచి ఒక ఛీఫ్ ఇంజనీర్‌ను నేను పంపించాను. బోర్డు తప్పో, వినియోగదారుల తప్పులు వున్నాయో మున్నగు విషయాలు చూసి చెప్పమని సి. ఇ. గారికి చెప్పడం జరిగింది. వారు అక్కడ వారం, పది రోజులు వుండి చూసారు. వారి వద్దనుండి మాకింకా రిపోర్టు అందలేదు.

శ్రీ పూల సుబ్బయ్య :-బరోడా కంపెనీ వారు పంపిన 10 వేల మీటర్లలో ఎన్ని చెడిపోయాయి, ఎన్నింటిని రిప్లేస్ చేసారు మొదలగు వివరాలు చెబుతారా?

శ్రీ డి. రాజారాం :—మా బోర్డు వారు అర్థం చేసుకున్నది ఏమిటంటే they are not upto the standard. తర్వాత వాటిని కొనడం మానివేసాం.

శ్రీ పూల సుబ్బయ్య :—వారు పంపినవాటిలో ఎన్ని చెడిపోయాయి.

శ్రీ డి. రాజారాం :—వారు సప్లయి చేసినవి 10 వేలు. అందులో ఎన్ని చెడిపోయాయి అంటే ఎలా చెప్పగలను.

శ్రీ పూల సుబ్బయ్య :– గ్రామాలలో వుండబడే రైతులకు కరెంటు సప్లయికి మోటరు చాలా ప్రధానమైనది. కాబట్టి సప్లయిచేసిన పదివేల మీటర్లలో ఎన్ని చెడిపోయాయి ?

శ్రీ జి. రాజారాం :– ఆ 10 వేల మీటర్లలో అన్నీ కడపకు పంపలేదు. వేరు వేరు చోట్లకు పంపించాము. కాని కడపనుంచి ఫీల్డ్ ఇంజనీర్స్ కంప్లెయింట్ చేస్తే వెంటనే మెకానిక్స్‌ను పంపించి రిప్లేస్ చేయించాము లేకపోతే రెక్టిఫై చేయించాము. అంతేగాని దీనివల్ల రైతులకు ఏమీ నష్టం జరగలేదు.

శ్రీ వడ్డె రంగారావు (బందరు) :–ఈ మధ్య ఒకాయనకు 43 వేల రూపాయల పెనాలిటీ వేసి మీటర్ కూడా డిస్‌కనెక్ట్ చేసారు అక్కడ అన్యాయం జరిగిందనే అబ్జక్షన్ కూడా ఏమీ లేదు. విచారణ ఏమీ చేయకుండా ముందు డబ్బు కట్టేయమన్నారు ఇలాంటి అన్యాయాలు ఆ మీటర్లవల్ల జరుగుతున్నాయి. కాబట్టి ఇప్పుడైనా విచారణ జరిపిస్తారా ?

శ్రీ జి. రాజారాం :–ఇలాంటి మిస్‌యూజ్, పిల్ఫరేజ్ అని కంప్లెయింట్స్ చాలా దొరకబడతారు. ఇలాంటప్పుడు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్‌కు, ఎస్. ఇ. కి కూడా అప్పీలు చేసుకునే హక్కు వినియోగదారులకు వుంది. బోర్డు వరకు కూడా అప్పీలు చేసుకోవచ్చు. గతంలో ఎంత కాల్చారు, అప్పుడు ఏ పంట వుండింది. ఈ సంవత్సరంలో ఏ పంట వుండింది మున్నగు విషయాలు చూడవలసి వుంటుంది.

శ్రీ వడ్డె రంగారావు :–డబ్బు మొదలు కట్టాలి కదా! తర్వాత కేసుపెడితే ఏం లాభం.

(జవాబు లేదు)

Increase in the Price of Milk Purchased from Suppliers

87—

*4540- Q.— Sri B. Ramasubba Reddy (Kanigiri):— Will the Minister for Animal Husbandry and Information & Public Relations be pleased to state.

(a) whether it is a fact that the Government have decided to increase the price of milk purchased from the suppliers,

(b) if so, the extent of price proposed to be increased; and

(c) whether the said increase will not affect the selling price?

పశు సంవర్ధన,సమాచార సంబంధాల శాఖా మంత్రి(శ్రీ బి. రాందేవ్):–

(ఎ) సరఫరాదారుని నుండి కొనుగోలు చేసే పాలధర పెంచేందుకు ఆంధ్ర ప్రదేశ పాడి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషను నిర్ణయం తీసుకొన్నది.

(బి) 1979 మే 10వ తేదీన నుండి లీటరు ఒక్కంటికి 10 పైసలు.

(సి) కొనుగోలు ధరలోని పెరుగుదలకు అనుగుణంగాను, పాడి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషనుకు పరిహారంగాను, లీటరు ఒక్కంటికి 10 పైసలు

చొప్పున పాల విక్రయ ధరను కూడా పెంచే దుకు బోర్డు నిర్ణయించింది. అయితే ఈ పెరుగుదలకు ప్రభుత్వ ఆమోదం ఇవ్వవలసి ఉన్నది. ప్రభుత్వం, కార్పోరేషను నుండి ఒక సవివరమైన నివేదికను తెప్పించి, పెరుగుదలవల్ల కలిగే పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, ఈ ప్రతిపాదనను పరిశీలించడం జరుగుతున్నది.

శ్రీ జంగారెడ్డి :—పాడి పశువులను పెంచేవారి, వాటి మేత ధర తదితరమైన ఖర్చులు పెరగడం వల్ల గిట్టుబాటు లేకుండా పోతుంది కాబట్టి యిప్పుడు పెంచిన పది పైసలు కాకుండా అదనంగా ది పైసలు పెంచడానికి బోర్డుకు ప్రభుత్వం ఏమైనా ఆదేశాలు ంచేస్తుందా?

శ్రీ బి రాందేవ్ :—సేల్ ప్రైజ్ పెంచడంచే ఏ పరిణామాలు వస్తాయో జాగ్రత్తగా ఆలోచించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని వుంటుంది. ఇప్పుడు పది పైసలు పెంచినందువల్లనే 40 లక్షల అదనపు ఖర్చవుతుంది.

శ్రీ సి జంగారెడ్డి :—కోట్ల రూపాయల విలువచేసే పరిశ్రమలో 40 లక్షలు ఏమి లెక్క. మరో 10 పైసలు పెంచడానికి ప్రయత్నించండి.

శ్రీ బి. రాందేవ్ :—ఇప్పుడు 10 పైసలు పెంచితేనే 4 లక్షల ఖర్చు అవుతుంది. మరో 10 పైసలు పెంచితే 80 లక్షలు అవుతుంది.

శ్రీ యం ఆదెయ్య :—పాయకరావుపేట నక్కపల్లి పంచాయతీ సమితిలో వుండే పాలబూతుకు పాలు అమ్మేవారికి సరైన రేటు చెల్లించడం లేదు.

శ్రీ బి. రాందేవ్ :—ప్రయత్నిస్తున్నాం.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—పరిపాలనా సంబంధంగా డైరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వారికి లీటర్ 1కి 70 పైసల నుంచి 1 రూపాయి వరకు ఖర్చు అవుతుంది. ఇది ఇట్లావుంటే ఇటీవలే కార్పొరేషన్ చైర్మన్ తన యింటికోసం 75 వేల రూపాయల ఫర్నిచర్ కొన్నాడు. ఇది కన్స్యూమర్, ప్రొడ్యూసర్స్ డబ్బు. ఆ 75 వేల రూపాయల ఫర్నిచర్ కొనడానికి బోర్డు ఒప్పుకున్నదన్న సంగతి మీకు తెలుసా?

శ్రీ బి. రామ్ దేవ్ :—ఇప్పుడు చెప్పారు వారు. వ్రాసి పంపించండి. లేకుంటే నేను తెలుసకుంటాను. అయితే ఎస్టాబ్లిష్ మెంట్ ఎక్స్పెండిచర్ తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నాము. క్రొత్తగా రిక్రూట్ మెంట్ చేయకూడదనే బాన్ వున్నది. మాతో పర్మిషన్ తీసుకుని రిక్రూట్ చేస్తున్నారు. పర్మిషన్ తీసుకొని మినిమమ్ స్టాఫ్ పెట్టుకుంటున్నారు. 8-50 a. m.

శ్రీ జి. వెంకటనారాయణరెడ్డి (మదనపల్లి) :—మదనపల్లి చిల్లింగ్ సెంటరును చి పాల సరఫరా ప్రత్యేక సంస్థకు యిచ్చినారు. వారు బాటిల్స్లో ఫిల్ చేసేది, ప్లాస్టిక్ కాప్స్ ఫిక్స్ చేసేది మరల పాలు అమ్మేటప్పుడు ఆ కాప్సు వాపస్ తీసుకొని పోయేది. ఇలా చేస్తే దానివల్ల అడల్టరేషన్కు చాల స్కోప్ వున్నది. ఫూల్ ప్రూఫ్ కాప్స్ ప్రొవైడ్ చేసే ఆదేశాలు వారికి యిస్తారా?

శ్రీ బి. రామ్‌దేవ్ :—సెపరేట్ క్వశ్చన్ కావాలి.

శ్రీ కె. బి. సిద్ధయ్య :—జైపాల్ రెడ్డిగారు చెప్పినట్లు పాలు కొనుగోలు ధరకు అమ్మేధరకు మధ్యలో ఖర్చు చాల ఎక్కువ వున్నది.

శ్రీ బి. రామ్‌దేవ్ :—ఒక రూపాయి వున్నది.

శ్రీ కె. బి. సిద్ధయ్య :—ఒక లీటర్ పైన ఒక రూపాయి ఉంటే అన్యాయం. ఈ ఖర్చును తగ్గించి ఎవరైతే ఉత్పత్తి చేస్తున్నారో వారికి ఎక్కువగా యిచ్చేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకుంటుంది?

శ్రీ బి. రామ్‌దేవ్ :—ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్ తగ్గించేదానికి ప్రయత్నం చేస్తున్నాము. ఆపరేషన్ చార్జెస్ ఎక్కువ పెరుగుతున్నాయి. పెట్రోలు ధరలు నూనె ధరలు పెరుగుతున్నాయి. అవన్నీ ఆలోచిస్తున్నాము.

శ్రీ బి. సమ్మయ్య (పర్కాల) :—10 పైసలు పెంచాము అని చెప్పారు' రైతులనుంచి వచ్చిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని పెంచారా? కార్పొరేషన్‌కు ఉన్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని పెంచారా? ఇది యిట్లా పెంచడానికి కలిగిన ముఖ్యకారణాలు ఏమిటి?

శ్రీ బి. రామ్‌దేవ్ :—ఎక్కువ ధర కావాలని రైతులు కోరినారు. దానిని ఆలోచనలో పెట్టుకొని ఎక్కువ చేసినారు.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి) :—చాల ముఖ్యమైన విషయం. చాలమంది మిస్ చేస్తున్న విషయం. డైయిరి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వచ్చిన తరువాత గ్రామాలలో మజ్జిగ పోసుకోవడంలేదు. పాలు త్రాగడంలేదు. నెయ్యి తినడంలేదు. డబ్బు ఎక్కువ వస్తుందని ఎన్ని పాలు వస్తున్నాయో అన్ని పాలు అమ్మేస్తున్నారు. దానివల్ల అనారోగ్యంతో బాధపడుతున్నారు మా గ్రామాలలో చాలమంది పేద ప్రజలు మజ్జిగ త్రాగడంలేదు. డబ్బు వస్తుందని పాలు అమ్మేస్తున్నారు. కొంత రిస్ట్రిక్షన్ చేసి కొన్ని త్రాగడానికి ఉంచుకొని కొన్ని అమ్మాలని ఆదేశాలు యిస్తారా?

(జవాబు లేదు)

శ్రీ ఎమ్. ఓంకార్ :—నగటున ఒక లీటర్ పాలకు ఓవర్ హెడ్ చార్జెస్ ఎంత అవుతున్నాయి.

శ్రీ బి. రామ్‌దేవ్ :—ఒక రూపాయి అవుతున్నది.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఓవర్ హెడ్ చార్జి వేసుకొని ఒక లీటర్ పాలు ఎంతకు యిస్తున్నారు?

శ్రీ బి. రామ్‌దేవ్ :—ఏమంటున్నారు మీరు?

మిష్టర్ స్పీకర్ :—ఉత్పత్తిదారుల దగ్గర కొనేటప్పుడు వారికి యిచ్చేది ఎంత, మీరు అమ్మేటప్పుడు యిచ్చేది ఎంత అని అడుగుతున్నారు.

శ్రీ బి. రామ్‌దేవ్ :—ఆ ఫిగర్స్ లేవు. టేబుల్ మీద పెట్టమంటే పెడతాను.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :—ప్రొడ్యూసర్‌కు, కన్‌స్యూమర్‌కు డిఫరెన్స్ ఒక రూపాయి. మధ్యలో వెన్న తీసుకుంటున్నారు. దానిమీద ప్రాఫిట్ కాకుండా, పర్సంటేజ్ తగ్గించి రూపాయి ప్రాఫిట్ కన్‌స్యూమర్ దగ్గర. ఏ ప్రైస్‌కు అయితే కొన్నారో దానికి డబుల్ చార్జ్ చేస్తున్నట్లు దాని అర్థం, ఓవర్ హెడ్ చార్జెస్ తగ్గించకపోతే సైంటిఫిక్ బేసిస్ మీద ఆ డిపార్టుమెంట్ నడుపుతున్నమాట అర్థంలేనిది. గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఈ మాట చెప్పడం జరుగుతున్నది. ఇప్పటికైనా ఓవర్ హెడ్ చార్జెస్ తగ్గించకపోతే ప్రొడ్యూసర్‌కు కన్‌స్యూమర్‌కు బెనిఫిట్ లేదు. క్వశ్చన్ వచ్చిన తరువాత కూడ డిపార్టుమెంట్ దగ్గర డెఫినిట్ ప్రపోజల్స్ లేవు. దానికి ఏదైనా ప్రభుత్వం మార్గం ఆలోచిస్తారా ?

శ్రీ బి. రామ్‌దేవ్ :—Sale price తక్కువ చేయాలంటే ఆ డిటెయిల్స్ అన్నీ తెప్పించుకున్నాము. 8-50 a. m.

Collection of Contributions from Milk Producers by D.D.C. for Construction of Palanilayam

88—

*3944-J. Q-. Sri V. Sobhanadreeswara Rao (Vuyyuru):—Will the Minister for Animal Husbandry and Information & Public Relations be pleaced to state:

(a) whether it is a fact that the D.D.C. has appealed to the Milk producers for contributions to construct the Palanilayam:

(b) if so, whether the contributions have been made compulsory:

(c) the procedure adopted for collection of these contributions: and

(d) the total amount collected so far?

పశు సంవర్థన, సమాచార సంబంధాల శాఖామంత్రి (శ్రీ బి. రామ్‌దేవ్ :—

(ఎ) అవునండీ.

(బి) లేదండి. స్వచ్ఛంద ప్రాతిపదికపై చందాలు స్వీకరించబడుతున్నాయి.

(సి) పాల ఉత్పత్తిదార్ల సమ్మతి పొందిన మీదట పాలకు చెల్లించే పైకం నుండి ఈ చందాలను మినహాయించుకోవడం జరుగుతుంది.

(డి) 15-6-79 తేది వరకు రూ. 5,46,448-46 పైసలు వసూలు చేయబడినాయి.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :—స్వచ్ఛందంగా వసూలు చేశామని మంత్రిగారు చెప్పారు. కాని చాలా చోట్ల నిర్బంధంగా వసూలు చేశారు. పాలు పోసిన తరువాత మామూలుగా ఒక వారం అయిపోగానే వెంటనే పేమెంట్

యిచ్చేస్తూంటారు. దీనికి మాత్రం ఇవ్వనన్నారు అని దాదాపు వారం పది రోజులు పేమెంట్ యివ్వలేదు సొంతం మొండికేసినా వాడిని ఏమి చేయలేక పోయారు. కాని వీరైనంత వరకు ప్రయత్నం చేశారు. లోగడ బడ్జెట్ సమయంలో ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ పాల నిలయం పాల ఉత్పత్తిదారులకు ఏమి ఉపయోగమో నాకు అర్థ కావడం లేదు. బెజవాడలో ఉన్నాయి అంటే 14 గెస్ట్‌హౌస్‌లు ఉన్నాయి. లెజిస్లేటర్స్‌కే జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లో తప్పితే ఎంట్రిన్స్ లేదు. హైదరాబాదులో పాల నిలయం కట్టి కడప, శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన పాలు మీ కార్పొరేషన్ అధికారు లకు కాకుండా రైతులకు యిస్తారు అంటే జరిగే విషయం కాదు. పాల నిలయం ఏ రకంగా రైతులకు ఉపయోగపడబోతున్నదో మంత్రిగారు చెబితే ధన్యవాదాలు

శ్రీ బి.రాందేవ్ :—కంప్లెన్ లేదు అక్కడ యూనియన్స్ ఉన్నాయి కలెక్షన్ సెంటర్స్‌కు అక్కడ గ్రూప్ లీడర్స్ వచ్చి, వారు ఈ ఆఫీసర్స్ కలిసి నచ్చచెప్పి చేయడం జరుగుతుంది. వారి అనుమతి తీసుకొని 4-2-79న ఏదైతే కలెక్షన్ వున్నదో పాలది అది పూర్తిగా వారి దగ్గర వసూలు చేయడం జరుగు తున్నది. మార్చిలో ఈ ప్రశ్న లేవదీసిన ప్పుడు సమాధానం చెప్పాను. కంప్లెన్ లేదు. అటువంటి ఉదాహరణలు ఉంటే నాకు చెప్పమని అడిగారు. ఎంక్వయిరీ చేసి తగు చర్య తీసుకుంటాను అని చెప్పాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—పాల ఉత్పత్తి దారుల సంఘం ఈ విరాళం యివ్వడానికి రిఫ్యూజ్ చేసినది. అయినా కూడా వారి దగ్గర కలెక్ట్ చేయడం జరుగుతున్నది.

శ్రీ బి.రామ్‌దేవ్ :—చిత్తూరు నుంచి, తెలంగాణ నుంచి కర్నూలు నుంచి స్వచ్ఛందంగా యిచ్చినామని వ్రాసిన లెటర్స్ మా దగ్గర ఉన్నాయి.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— అధికారులు గ్రూప్ లీడర్సును ఒప్పించాము అంటేనే ఫోర్స్. మీరు ఒప్పించే సమస్య ఎందుకు ఉత్పన్నం అయింది ?

శ్రీ బి. రామ్‌దేవ్ :—అప్పీల్ ఏమి వున్నదో అది చెప్పాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—బిల్లులో కట్ చేసినప్పుడు బిల్ యిచ్చేది మీరు అయితే కట్ చేసుకుంటే స్వచ్ఛందం ఏమి వున్నది ?

శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) :—వారు ఒప్పుకున్నా గాని అసలు రియాలిటీస్ ఈ బీద దేశంలో రైతు ఎంత యిబ్బంది పడుతున్నారో తమకు తెలుసు. వారి పశువులకు మేత లేని పరిస్థితి ఏర్పడ్డప్పుడు పాల నిలయం బిల్డింగ్‌లు కట్టుకొని తందనాలాడమని ఎవరు చెప్పారు ? మా దగ్గర నిర్బంధంగా తీసుకొన్నారని ప్రూవ్ చేయడానికి 1000 మంది రైతులను తీసుకువస్తాను. ప్రూవ్ చేయిస్తాను. ఈ మంత్రి శిక్షకు ఒప్పుకుంటారా ?

శ్రీమతి మల్లు స్వరాజ్యం : — రూపాయికి రూపాయి పెంచారుగదా ఇంకా చందాలు దేనికి ? ఎవరు మింగడానికి ? ఆపి వేయడానికి ఆలోచిస్తారా

శ్రీ బి. రామ్‌దేవ్ :—ఆపివేయడం అంటే కంప్లయింట్ వస్తే గదా? వారు తయారైనారు. యిచ్చినారు. 6 లక్షల 50 వేల రూపాయలు వసూలు అయినాయి. నియక్షి 7 లక్షల రూపాయలు పూర్తిగా వసూలు అవుతాయి. తక్కిన డబ్బు కార్పొరేషన్ వారు యిస్తారు,

Development of a Tourist centre in Visakhapatnam coastal area

89—

*4494 Q.-Sri D. Narsaiah (Asifabad):—Will the Minister for Tourism and Women Welfare be pleased to state :

(a) Whether the Central Government is considering the proposal of State Government to develop a Tourist Centre in Visakhapatnam Coastal area: and

(b) If so, the stage at which the matter stands now?

The Minister for Tourism (Smt. RodaMistry):—(a)The Government of Andhra Pradesh have requested the Government of India for taking up the development of Visakhapatnam Beach as a Tourist resort in the Central sector.

(b) No reply has ben received so far from them.

శ్రీ డి. నరసయ్య :—అధ్యక్షా, విశాఖపట్టణం యాత్రీకులకు మంచి ప్రదేశం, ఔటర్ హార్బర్ వుంది. విదేశాలనుంచి కూడా వస్తూ వుంటారు. ఇది దేశానికి ఆదాయం చేకూర్చే కాంప్లెక్స్. అందుకని త్వరగా దీనిని టూరిస్టు కేంద్రంగా డెవలప్ చేయడానికి ప్రయత్నిస్తారా? మన రాష్ట్రాలు, ఇతర రాష్ట్రాలనుంచేగాక, ఇతర దేశాల నుంచి కూడా యాత్రీకులు వస్తున్నారు, ఇది త్వరగా డెవలప్ చేస్తే దేశానికి ఆదాయం పెరుగుతుంది.

శ్రీమతి రోడా మిస్త్రీ :— బీచ్ రిసార్టు డెవలప్ చేయడానికి చాలా డబ్బు కావాలి. రాష్ట్ర ప్రభుత్వం వద్ద అంత డబ్బు లేదు. దాని కొరకు కేంద్ర టూరిజం డిపార్టుమెంటుకు వ్రాశాము వారు ఆరవ ప్రణాళికలో దీనిని చేర్చారు. 9-00 a. m.

Non-payment of Salaries to Hindi Teachers working under Half a Million Jobs Scheme in High Schools

90—

*3576 Q.-Sri Nallapareddi Srinivasul Reddi (Venkatagiri):—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that salaries have not been paid to the Hindi teachers working under plan provision, and half a million jobs scheme in the High Schools and Upper primary schools in the State for the last since ten months;

(b) if so, the reasons therefore; and

(c) when will the salaries be paid and services of the said teachers regularised?

విద్యాశాఖ, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ బి. వెంకటరామ రెడ్డి) :—

(ఎ) లేదండీ. అయిదు లక్షల ఉద్యోగాల పథకం క్రింద ఉపాధ్యాయులెవరు వేతనం లేకుండ లేరు. కాగా ప్రణాళిక కేటాయింపు క్రింద కొంతమంది హిందీ పండితులకు వేతనాలు అందలేదు

(బి) ప్రణాళిక ఉద్యోగాలు కొనసాగించాలని తదుపరి ఉత్తరవులు ఇంకా జారీ కాలేదు.

(సి) కొనసాగింపు ఉత్తరవులు జారీ చేసిన వెంటనే వేతనాలు చెల్లింపబడతాయి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ఈ ప్లాన్ ప్రొవిజన్ క్రింద సంవత్సరంపైనుంచి కూడా జీతాలు రాలేదు హిందీ పండితులకు, అదేవిధంగా ఒకటిన్నర మిలియన్ జాబ్స్ ప్రోగ్రాం క్రింద కూడా జీతాలు రావడంలేదు. నికృష్టమైన జీవితాలు వారు అనుభవిస్తున్నారు. వెంటనే, ఆ హెడ్ ఆఫ్ ఎకౌంట్ క్రింద లేకపోయినప్పటికీ, వేరే హెడ్ ఆఫ్ ఎకౌంట్ క్రిందకు డైవర్ట్ చేసి వారిని కాపాడతారా? వెంటనే వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేస్తారా?

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి :— ఈ హిందీ పండితుల విషయంలో, 78-79 కి సంబంధించినంతవరకు, కొన్ని జి. ఓస్ ప్రకారంగా, యీ పోస్టులు కంటిన్యూ చేసే విషయం కన్సిడరేషన్‌లో వున్నది, జూన్ '79 ఆఖరికి యీ విషయం పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ సి. జంగారెడ్డి :— హిందీ పండితులకు ఇచ్చే జీతాలు సెంట్రల్ గవర్నమెంటువారు యిస్తారుగదా. ఆ పైసలు వారు ఇవ్వడం లేదా? లేక యిస్తే మీరు వాడుకుంటున్నారా?

శ్రీ బి వెంకటరామ్‌రెడ్డి :— వారు యిస్తే వాడుకోవడమనే ప్రసక్తిలేదు. తుది నిర్ణయం జూన్ ఆఖరులోగా తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పూల సుబ్బయ్య :— సంవత్సరానికి పైగా వారు జీతాలు లేక అవస్థ పడుతున్నారు. వారికి ఎడ్‌హాక్ గ్రాంట్ అయినా యిచ్చి వారిని ఆదుకుంటారా? సంవత్సరానికి పైగా వారికి జీతాలు యివ్వకుండా వెట్టి చాకిరి చేయించుకోవడమే ప్రభుత్వ విధానమా?

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి :— జూన్ ఆఖరికి, ఈవేళటికి మధ్య ఐదు రోజులు వున్నది. దీనిలో ఇంటీరియమ్ రిలీఫ్ అంటే ఎట్లా?

## Non payment of Salaries to the Teachers working in Aided Educational Institutions

91—

*2982 Q-Sri M. Omkar:-Will the Minister for Education be pleased to state:

(a) The number of aided Institutions in the state;

(b) the number of institutions not paying salaries to the teaching staff promptly:

(c) the steps taken by the Government in this regard: and

(d) whether the Government are contemplating to arrange direct payment of salaries to the teaching staff of such institutions as is being one in west Bengal, Kerala and Bihar.

శ్రీ బి. వెంకటా్రిమరెడ్డి:—

(ఏ) 2770

(బి) 83

(సి) కొన్ని పాఠశాలల్లో, ప్రభుత్వమువారు ఉపాధ్యాయులకు జీతము లను నేరుగా ఇచ్చుచున్నారు. కొన్ని పాఠశాలల యాజమాన్యంపై వచ్చిన ఫిర్యాదులు విచారింపబడుచున్నవి.

(డి) అవసరాన్నిబట్టి ప్రభుత్వముచే బోధనాసిబ్బందికి నేరుగా జీతము లను చెల్లించు విధానము అవలంబింప బడుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—ఈ విషయం ఇదివరకు అనేకసార్లు చర్చకు వచ్చిన ప్పుడు నేరుగా ప్రభుత్వమే చెల్లిస్తుందని, అది కూడా చెక్కుల ద్వారా చెల్లిస్తుందనే హామీలు యిచ్చారు. గత బడ్జెట్ సమావేశంలో నేను నాకున్న అనుమానాన్ని వెల్లడి చేశాను. నిర్ణయం తీసు న్నా, ఒక మంత్రిగారి ప్రభావం వలన అది అమల్లోకి రాకుండా ఆపివేయబడింది అనే వదంతులున్నాయి, అది నిజమేనా ? ఇప్పటికీ అది అమల్లోకి రాకుండావున్నది ఈవిషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నది ?

శ్రీ బి. వెంకటరామ్ రెడ్డి :—ఏ మంత్రివల్లా కూడా ఆపడం జరగలేదు. అట్లా మంత్రులవలన ఆపడమనేది జరుగదు. ఒక నిర్దుష్టమైన పాలసీనిబట్టి పోవడం జరుగుతుంది. ఇటీవలికాలంలో మేనేజిమెంట్సు అసోసియేషన్ ఒపీనియన్ కూడా తీసుకున్నాం. టీచర్సు ఒపీనియన్ కూడా తీసుకున్నాం. వాటిని ప్రోసెస్ చేసి త్వరలో ఒక తుది నిర్ణయం తీసుకుంటామని మనవిజేస్తున్నాను. అది వీలయినంత త్వరలో చేయాలని ప్రభుత్వ ఉద్దేశం.

శ్రీ పి. వెంకటరావు :—డబ్బు మీరు యిస్తున్నారు, వారికి అందడంలేదనే యిబ్బంది వుంది. ఫేజ్డ్ ప్రోగ్రాం క్రింద గవర్నమెంటు కంట్రోల్ లోకి తెచ్చుకునే విధంగా ఆలోచించకూడదా ?

శ్రీ బి. వెంకటరామ్ రెడ్డి :—ఈ సూచన పరిశీలన చేయబడుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :—ఇదేమీ కొత్త నిర్ణయంకాదు, ఇదివరకే యీ నిర్ణయం తీసుకున్నారు. శాసనసభలో కేటగారికల్‌గా ఎస్యూరెన్స్ యిచ్చారు. ఉపాధ్యాయులకు నేరుగా చెల్లిస్తామని అన్నారు. మళ్ళీ పరిశీలన చేయడం అవసరంలేదు. పాత నిర్ణయానికి కట్టుబడి వుండి, జూన్ నెలాఖరులోగా యిది అమలులోకి వచ్చేట్లు చూస్తారా ?

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి :—నిర్ణయం తీసుకోవడమంటే-గౌరవ సభ్యులు అభిప్రాయమేమిటో నాకు తెలియదు. తుది నిర్ణయం తీసుకోవడం జరగలేదు. పరిశీలనలో వున్నమాట మాత్రం వాస్తవం. దీనిలో ఇన్‌వాల్వ్ అయివున్న ఆల్ సెక్షన్స్ ఒపీనియన్ తీసుకుని, తుది నిర్ణయం తీసుకోడానికి అంతా సిద్ధమై వుంది. త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

## Starting of Three Years Associate Degree Courses after Tenth Class in Job-oriented Subjects.

92—

*2184-Q-Sarvasri Ch. Rajeswara Rao (Siricilla) and Ch. Vithal Reddy (Narasapur):—Will the Minister for Education be pleased to state:

(a) whether the Government propose to start three year associate degree courses after tenth class in Job-oriented subjects in our State:

(b) if so, in which subjects: and

(e) from which academic year the said courses will be started?

విద్యాశాఖ, సాంస్కృతిక వ్యవహారాల శాఖమంత్రి శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి:

(ఎ) కాదండి (బి), (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:— ఇప్పుడు రాష్ట్రంలో వృత్తివిద్యా కోర్సులు పెట్టని పర్యవసానంగా నిరుద్యోగం తీవ్రంగా పెరిగిపోతున్నది ఇది చాలా ప్రాముఖ్యతగల విషయం కాబట్టి, ప్రభుత్వం వెంటనే పరిశీలనచేసి, పదవ తరగతి తరువాత యీ వృత్తి విద్యా కోర్సులు పెట్టినట్లయితే, వారు ఆ వృత్తిని స్వయంగా చేసుకోవడానికి అవకాశం వుంటుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆలోచించి నిర్ణయం తీసుకుంటుందా ?

శ్రీ బి. వెంకటరామ్‌రెడ్డి:— ఈ విషయంలో ఇంతకుముందు త్రి ఇయర్స్ కోర్సు-కమర్షియల్ కోర్సు పెట్టడం జరిగింది. అయితే, వృత్తిపరంగా విద్య నేర్పడానికి సంబంధించి, మెట్రిక్ తరువాత మూడు సంవత్సరాలు పెట్టి ఎసోషియేట్ డిగ్రీ యిచ్చే ప్రాతిపదికపై కూడా ఒక ఆలోచన చేయడం జరిగింది. అయితే దీనిని మన రాష్ట్రంలోనేగాక, ఇతర యూనివర్శిటీలు కూడా ఒప్పుకోవాలి లేకపోతే, మన విద్యార్థి ఇతర రాష్ట్రాలకుపోతే, అక్కడ దీనికి రికగ్నిషన్ లేకపోతే ఇబ్బంది అవుతుంది, ఇంటర్‌స్టేట్ మొబిలిటీ కష్టమవుతుంది, కాబట్టి, ఇది ఆలోచనలో వున్న మాట వాస్తవం. ఇతర రాష్ట్రాలతో సంప్రదిస్తున్నాం. అయితే, వృత్తి విద్యా ప్రతిపాదికపై అది రిస్టార్ట్ చెయ్యాలనే దానికి సంబంధించి ఇటీవల వైస్ చాన్సిలర్స్ సమావేశంలో అండర్ గ్రాడ్యుయేట్స్, వొకేషనల్ దానిని ప్లస్-టు లెవెల్‌లో ఇంట్రడ్యూస్ చెయ్యడానికి ఆలోచన జరిగింది వారం రోజుల్లో సిలబస్ ఇతర వివరాలు వస్తాయి, ఈ సంవత్సరం ప్లస్-2 లెవెల్‌లో ఇంట్రడ్యూస్ చేసి, వచ్చే సంవత్సరం నుంచి అండర్ గ్రాడ్యుయేషన్‌గా చేయడం జరుగుతుంది.

Upgrading of the Post of District Social Welfare Officers as Class IOfficers

93—

*4248-Q-Sri T. Amrutha Rao (Tadikonda) :—Will the Minister for Social Welfare' Commerce & Export Promotion be pleased to state:

(a) whether there are any proposals with the Government to upgrade the District Social Welfare, Officers to Class I Officers as being done in Maharashtra; and

(b) if so, when it will be implemented?

సాంఘిక సంక్షేమ, వాణిజ్య, ఎగుమతి అభివృద్ధి శాఖల మంత్రి (శ్రీ కె. వి. ఆర్. ఎస్. పద్మనాభరాజు) :—

(ఎ) లేదండీ

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ టి. అమృతరావు :— డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ చాలా బాధ్యతతో కూడిన పనులు చేస్తున్నారు వారి గురించి ప్రభుత్వం సరిగా ఆలోచించడం లేదేమోననే అనుమానం వున్నది. మహారాష్ట్రలో వారు అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. అదేవిధంగా మన ప్రభుత్వం కూడా ఎందుకు చర్యలు తీసుకోకూడదని నేను ప్రశ్నిస్తున్నాను.

శ్రీ కె.వి.ఆర్.యస్. పద్మనాభరాజు:—ఇక్కడకూడ ప్రభుత్వ ఆలోచనలో వుంది. జిల్లాకు ఇద్దరు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఉన్నారు. 6 పోస్టును జాయింట్ డైరెక్టర్స్‌గా అప్‌గ్రేడ్ చేయాలనే ఆలోచన వుంది. నిర్ణయం తీసుకొన్నతరువాత చేయబడుతుంది. 9-10 a.m.

శ్రీ టి. అమృతరావు:— పరిశీలన ఎంత కాలం పడుతుంది?

శ్రీ కె.వి.ఆర్.యస్. పద్మనాభరాజు:—అరుగురు జాయింట్ డైరెక్టర్లను వేస్తే బాగుంటుందని డిపార్టుమెంటు అనుకొని ప్రభుత్వానికి పంపించారు ప్రభుత్వ పరిశీలన వేగంగా జరుగుతుందని ఆశిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :—ఇళ్ళ స్థలాల కేటాయింపులో ఆలస్యము, హాస్టల్స్‌లో అవకతవకలు జరుగుతున్నాయి.

శ్రీ కె.వి ఆర్.యస్. పద్మనాభరాజు :—విఠల్‌రెడ్డిగారు అడుగుతున్నది అసలు ప్రశ్నకు సంబంధించినది కాదు. ప్రతి జిల్లాకు యిప్పుడు ఇద్దరు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ వున్నారు. ఒకరు సోషల్ వెల్ఫేర్, రెండవవారు లాండ్ అక్విజిషన్ చూస్తున్నారు. లాండ్ అక్విజిషన్ రెవెన్యూ డిపార్టుమెంటుకు యిచ్చి ఇద్దరిని కూడ సోషల్ వెల్ఫేర్ అఫీసర్లు అని ప్రభుత్వం ఈ మధ్యనే ఆర్డరు యిచ్చింది. జిల్లాను రెండు భాగాలుచేసి హాస్టల్స్‌ని చెక్ చేస్తే బాగుంటుందని ఈ మధ్యనే ఆ ఆర్డరు యిచ్చాం.

**Construction of percolation tank in each District under Pilot Scheme**

94—

*3933(A) Q–Smt. Mallu Swarajyam, Sarvasri M. Yerraiah Reddy (Bhadrachalam), M. Omkar and A. Laxminarayana (Miryalaguda):-Will the Minister of Panchayati Raj and Roads and Buildings be pleased to state:

(a) whether the Government have taken a decision in 1978 to construct one percolation tank in each district, under a pilot scheme to improve underground water table; to be completed by the end of March, 1979;

(b) whether it is also a fact that not even a single percolation tank has been constucted in any district in the State so far;

(c) whether it is also a fact that the Government is contemplating to give up the scheme; and

(d) if so, the reasons therefor?

పంచాయతీరాజ్ శాఖా మాత్యులు (శ్రీ యం. బాగారెడ్డి):—

(ఎ) అవునండీ

(బి) భూగర్భపు నీటిమట్టాన్ని పదిలంచేసే చెరువుల నిర్మాణ విషయంలో సక్రమమైన పరిశోధన, సరియైన స్థలాల ఎంపిక, సవివరమైన అంచనాల తయారీ, టెండర్లను పిలవడం, వాటిపై తుది నిర్ణయం తీసుకోవడం ఇలాంటి పనులు ఎన్నో వుంటాయి. కాబట్టి ఈ పనులు చేపట్టటానికి కొంత కాలం తీసుకొంటుంది. ఈ పథకాల పని ఏయే దశలలో వున్నదీ అనుసూచిలో తెలియచేయడం అయింది

(సి) లేదండీ.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

ప్రశ్న నెం. 3933—ఎ కు అనుసూచి.

రాష్ట్రంలో భూగర్భపు నీటిమట్టాన్ని పదిలం చేసే చెరువుల నిర్మాణపు పనుల ప్రగతిని తెలిపే వివరణ.

| | | |
|---|---|---|
| నిర్మాణపు పని సాగుతున్న పథకాలు (10) | ... | 1. విశాఖపట్నం. |
| | | 2. పశ్చిమగోదావరి. |
| | | 3. కృష్ణా. |
| | | 4. గుంటూరు. |
| | | 5. ప్రకాశం. |
| | | 6. నెల్లూరు. |
| | | 7. కడప. |
| | | 8. అనంతపురం. |
| | | 9. మహబూబ్‌నగరు. |
| | | 10. కరీంనగరు. |

ఆమోదం లభ్యమైంది కాని పనులను ఇంకా మొదలు పెట్టవలసినవి (8)
1. చిత్తూరు.
2. కర్నూలు.
3. వరంగల్లు.
4. నల్గొండ.
5. రంగారెడ్డి.
6. మెదక్.
7. నిజామాబాదు.
8. ఆదిలాబాదు.

భూగర్భ నీటి శాఖ ఆమోదంకోసం వారి వద్ద పెండింగులో వున్న పథకాలు (1) .. 1. ఖమ్మం.

స్థలాలు ఇంకా ఎంపిక కావలసి ఉన్న పథకాలు (1) .. 1. తూర్పుగోదావరి.

పనిని చేపట్టలేకపోయిన పథకాలు (1) .. 1. శ్రీకాకుళం.

శ్రీ యం. ఓంకార్ :— 1979 మార్చి ఆఖరుకు పూర్తి చేద్దామనుకున్నారు. ఇంతవరకు ఒక్కటి పూర్తి చేయలేదు. ఎన్ని నిర్మించాలని పథకం వేసుకున్నారు? పరిశోధన ఏ స్టేజిలో వుంది. అసలు ఎప్పటికి ఆరంభమవుతుంది?

శ్రీ యం. బాగారెడ్డి :— దీనిని మన రాష్ట్రంలో కొత్తగా తీసుకొన్నాం. చాల టెక్నికల్ గా చూసి సైట్ సెలక్టు చేయవలసివస్తుంది. మహారాష్ట్రలో కొన్ని జిల్లాలలో చేశారు, ఈ మధ్య ఎలక్ట్రిసిటీ వచ్చిన తరువాత బావుల నిర్మాణము పెరుగుతున్నది. ఉన్న బావులలో వాటర్ ని లిఫ్ట్ చేయడం జరుగుతున్నది. సబ్ సాయిల్ వాటర్ క్రిందకు పోతున్నదనే ఉద్దేశ్యముతో ఇక్కడ కూడ గత సంవత్సరం ఈ పని ప్రారంభించాం. పెర్ కొలేషన్ ఏ శాయిల్ లో అవుతుంది, బావులు ఎక్కడ వున్నాయి ఎక్కడ ఈ పెర్కొలేషన్ టాంక్ నిర్మిస్తే జయప్రదమవుతుంది, రైపేరియన్ రైట్ ఎఫెక్టు కాకుండా వుండాలని కొన్ని నిబంధనలు పెట్టడం జరిగింది. దీనిని యిర్రిగేషన్ డిపార్టుమెంటువారు చేపడుతున్నారు. ప్రతి జిల్లాలో ఒకటి తీసుకోవాలని చెప్పాము. కొన్ని జిల్లాలలో తీసుకొన్నారు. 8 లక్షల 60 వేలు ఖర్చు అయింది. జిల్లాలవారీగా చెప్పాలంటే స్కీముకు అండర్ ప్రోగ్రెస్ విశాఖపట్టణం, వెస్టు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కడప, అనంతపురం, మహబూబ్ నగర్, కరీంనగర్. The schemes were sanctioned and yet to be started at Chittoor, Kurnool, Warangal, Nalgonda, Ranga Reddy, Medak, Nizamabad and Adilabad districts. At Khammam, the scheme is pending with the Ground water Department. At West Godavari, the selection of site for the scheme has yet to be made, and the scheme could not be taken up at Srikakulam district. అయితే మనం ఖర్చుపెట్టినపుడు సద్వినియోగం కావాలనే ఉద్దేశ్యముతో గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంటువారు కూడ పోయి సైట్ సెలక్టు చేయడం జరుగుతున్నది. పంచాయత్ రాజ్ వారు ఫండ్స్ ప్రొవైడ్ చేస్తారు. ఇర్రిగేషన్

డిపార్టుమెంటు కన్‌స్ట్రక్టు చేస్తుంది. గ్రౌండ్‌వాటర్ డిపార్టుమెంటు టెక్నికల్ అప్రూవల్ యిస్తున్నారు. వారిని పిలిచి మీటింగ్ పెట్టాను. కొంత సాంక్షన్ ఎక్కువ తీసుకొంటే అది పూర్తిగా ఖర్చు అవుతుంది. అనంతపురం జిల్లాలో ఒకటి, రెండు మూడు తీసుకుని స్టార్టు చేయాలని చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం ప్రొవైడ్ చేసిన డబ్బు పూర్తి అవుతుంది. ఎక్కువ అవసరం పడవచ్చునని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆమదాలవలస) :— శ్రీకాకుళం జిల్లాలో సైట్ గురించి ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. జిల్లా డెవలప్‌మెంట్ మీటింగ్‌లో మేము సలహా యిచ్చాం. ఉన్న టాంకునే పెర్కొలేషన్ టాంక్ క్రింద కన్వర్టు చేస్తామని కలెక్టరు అన్నారు. ఉన్న టాంక్‌కి సోర్సెస్ ఉన్నాయి. ఉన్న టాంక్‌ని కన్వర్టుచేయడం అసాధ్యం. క్రొత్తగా స్థలం సెలక్ట్ చేసి పెర్కొలేషన్ చేసే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి : —ఉన్న టాంక్స్‌ని కన్వర్టు చేయడం అసాధ్యము. ఉన్న టాంక్స్ క్రింద ఆయకట్టు వుంది. పెర్కొలేషన్ టాంక్ అంటే దాని క్రింద ఆయకట్టు వుండదు, టెక్నికల్ పీపుల్ చెప్పాలి కాని కలెక్టరుకు సంబంధం లేదు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:—ఇది పైలట్ స్కీమ్. 79 మార్చి ఆఖరుకు టార్గెట్ పెట్టుకున్నారు. ఒక్కటి పూర్తి చేయలేదు. పూర్తి అయితే వాటి ఫలితాలను స్టడీ చేసి మాస్ స్కేలులో చేయడానికి వీలు వుంటుందా లేదా అనేది చూడడానికి వీలవుతుంది. 200, 300 బోర్స్ వస్తున్నాయి. వాటర్ టేబుల్ పైకి పెంచాలి. ముఖ్యమైన యిస్యూ కాబట్టి తొందరగా పూర్తి చేస్తారా ? దీనికి కేంద్రం సహాయం ఏ మేరకు వుంది ?

శ్రీ యం. బాగారెడ్డి :—వారన్నట్లు యిది పైలట్ స్కీం. ఏ స్కీము తీసుకొన్నా మొదటి సంవత్సరం కొన్ని హార్డల్స్ వుంటాయి. రెండవ సంవత్సరం నుంచి ప్రోగ్రెస్ వుంటుంది. కేంద్రం నుంచి ఎటువంటి సహాయం లేదు. స్టేటు గవర్నమెంటు ఫండ్సు నుంచే చేసుకుంటున్నాము.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి) :—బాగారెడ్డిగారి చేతులలోనికి పంచాయితీ రాజ్ వచ్చిన తరువాత ఎంతో మెరుగుపడినది. వారు మాకు భగీరథునిలాగ తయారై పెర్కొలేషన్ టాంక్‌లను చేపట్టారు. వారిని అభినందిస్తున్నాను మా గుత్తి గ్రామంలో ఎప్పుడో రాజుల కాలములో కట్టించిన కుంట వుంది, దాని క్రింద 50 బావులు వున్నాయి. ఇరిగేషన్ లేదు. పెర్కొలేషన్ టాంకు కట్టించాలంటే 10 లక్షలు అవుతుంది,పంటకు నీరు వచ్చే స్కీము ఏర్పాటు చేశారు. ఆ స్కీము ద్వారా టాంకు నుంచి నీరు తెప్పిస్తే 2 లక్షల ఖర్చుతో ఊరంతా నీరు వస్తుంది. దానికి సహాయం చేస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :—నెల్లూరు, ప్రకాశం జిల్లాల యస్.ఇ. లు తప్ప మిగతా యస్.ఇ లు అందరిని పిలిచి ఈ విషయం చర్చించడం జరిగింది. రాయలసీమలో అనంతపురం జిల్లాలో ఎక్కువ సంఖ్యలో తీసుకోవాలని చెప్పడం జరిగింది. దీనిలో వున్న రహస్యము పెర్కొలేట్ కావాలి. ఆ చెరువునుంచి క్రింది భాగానికి పెర్కొలేట్ అయ్యే పరిస్థితి లేని భూమి వుంటే అక్కడ డబ్బు ఖర్చు పెట్టినా లాభం వుండదు. గుత్తి విషయం శ్రద్ధ తీసుకొంటున్నాం.

శ్రీ డి. మునుస్వామి (కోడుమూరు):— పంచాయతీ రాజ్ మంత్రిగారిని భగీరథుడని మీరు పొగిడారు. అనంతపురం జిల్లాకు చెందిన బి. టి. యల్. ఎస్. చౌదరిగారు ఎంక్వైర్ జిల్లాలో నీటి ఎద్దడి వుంది, త్వరగా తొలగిస్తారా అని కాల్ అటెన్షన్ తీసుకువస్తే పి వి. చౌదరిగారు సమాధానం చెప్పారు. ఆ నీటి ఎద్దడిని తొలగించడానికి ఏమి ప్రయత్నం చేస్తారు?

శ్రీ యం. బాగా రెడ్డి:— కోస్తా జిల్లాల్లో వర్షాలు ఎక్కువ. అనంతపురం జిల్లాలో ఒక్క నీటి చుక్క కూడా పడకుండా నీటి ఎద్దడి వున్న మాట వాస్తవమే. ఈ సంవత్సరం డబ్బు కొరత ఏమీ లేదని, స్కీములను తీసుకోవాలని, రిగ్స్ తీసుకోవాలని కలెక్టర్లకు చెప్పాం. డిపార్టుమెంటు రిగ్స్ దొరకకపోతే ప్రైవేటు రిగ్స్ తీసుకోండి, ఓపెన్ వెల్స్ తీసుకోండి అని చెప్పాం. ఇంకా సాధ్యము కాకపోతే ట్రక్స్ ద్వారా నీటిని సప్లయి చేయాలని చెప్పాం. బి.టి.ఎల్.ఎన్. చౌదరిగారు అనంతపురం, ధర్మవరం మునిసిపాలిటీల విషయం అడిగారు. అందువల్ల మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు సమాధానమిచ్చారు. అవే కాకుండా జిల్లా మొత్తంమీద త్రాగునీటి యిబ్బంది వుంది. దాని నివారణకు ప్రయత్నం చేస్తాం.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్):— పైలట్ స్కీముగా మన రాష్ట్రములో తీసుకొనడం అనవసరం. మహారాష్ట్రలో ఎక్స్‌పెరిమెంట్ చేశారని మంత్రిగారికి తెలుసు. ప్రతి జిల్లాలోను కొన్ని గ్రామాలలో మంచినీటి సమస్య వుంది. పెర్కొలేషన్ టాంక్స్‌ద్వారా మంచినీరివ్వాలని ఈ స్కీము తెచ్చారు జిల్లాకు ఒక చెరువు తీసుకొంటామంటే చాల ఆశ్చర్యంగా వుంది. అందువల్ల మంచినీటి సమస్య వున్న ప్రతిచోట ఈ స్కీమును అమలుచేస్తారా?

శ్రీ యం. బాగారెడ్డి:—ఇది మల్టీ పర్పస్ స్కీము. వ్యవసాయానికి, మంచినీటి సప్లయికి ఇది ఉద్దేశించబడివుంది. శాయిల్‌ని బట్టి పెర్కొలేట్ అవుతుందో లేదో చూడాలి. మహారాష్ట్రలో కూడ అన్ని జిల్లాల్లో తీసుకొనలేదు. శాయిల్ సూటబిలిటీని బట్టి, రైపేరియన్ రైట్స్ ఎఫెక్ట్ కాకుండా, ప్రాజక్టులు వచ్చే అవకాశం లేనిచోట, ఇరిగేషన్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయడానికి వీలులేని చోట్ల తీసుకొన్నారు. మన రాష్ట్రములో కూడ సూటబిలిటీవున్న చోట తీసుకోవాలని ఉద్దేశ్యము.

శ్రీ పి. వెంకటరావు;—పెర్కొలేషన్ టాంక్స్ స్కీము ఎక్స్‌పెరిమెంట్ చేయవలసిన పని ఏమీ లేదు. నాన్ డెల్టా ఏరియాస్‌లో, నీటి సమస్య వున్న చోట వారిచ్చిన ప్రొపోజల్స్ వున్నాయో లేదో తెలియదు. అవి వుండేటట్లు యివ్వాలి. డ్రెయినేజి సమస్యను రెడ్యూస్ చేయడానికి దీనిని ఉపయోగించుకొనవచ్చు. మన స్టేటు గవర్నమెంటే కోటి రూపాయలు ఖర్చు పెడితే కాదు. సెంట్రల్ అసిస్టెన్స్ కూడ తీసుకొనడానికి కేంద్రాన్ని అప్రోచ్ అవుతారా?

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :— ఇది మంచినీటికి, వ్యవసాయానికి ఉపయోగి స్తాయి అన్నారు. మెదక్ జిల్లాలో ఈ స్కీములు ఎన్ని తీసుకొన్నారు.

9.20 a.m. శ్రీ యం. బాగా రెడ్డి :— జిల్లాకు ఒకటి తీసుకోవాలని చెప్పాము. అవసర మనుకుంటే ఎక్కువ తీసుకోవాలని చెప్పాము. మెదక్‌లో ఇంకా స్టార్టు కాలేదు. దిగువాల దగ్గర తీసుకున్నాం.

## Construction of Second Road Bridge on Krishna River near Vijayawada

95—

*4481 Q.—Sri G. Mallikarjuna Rao (Gurajala):-Will the Minister for Panchayati Raj and Roads and Buildings be pleased to state:

(a) whether there is any proposal to construct a second road bridge on Krishna river near Vijayawada;

(b) if so, the name of the place at which the bridge will be constructed; and

(c) the time by which it will be started?

పంచాయితీరాజ్, రోడ్లు భవనముల శాఖామాత్యులు ( శ్రీయం. బాగా రెడ్డి):—

(ఎ) అవునండీ,

(బి) విజయవాడ వద్ద రైల్వే బ్రిడ్జికి దిగువన,

(సి) కేంద్ర ప్రభుత్వ ఆమోదం అందిన వెంటనే పని మొదలవుతుంది.

శ్రీ జి. మల్లికార్జునరావు:— రెండవ రోడ్ బ్రిడ్జి కడతారా అంటే అవును అన్నారు. సంతోషం. గుంటూరు-విజయవాడ మధ్య రద్దీ విపరీతంగా వున్నందు వల్ల ప్రతి రోజు ఒక ప్రమాదం జరుగుతున్న విషయం తెలుసు. దీనిదృష్ట్యా ఈ రోడ్‌ని వన్ వే ట్రాఫిక్‌గా మార్చడానికి ప్రతిపాదన వుందా ?

శ్రీ యం. బాగా రెడ్డి:— ఇంకొక బ్రిడ్జి కట్టడానికి ప్రపోజల్‌ని కేంద్రానికి పంపించడం జరిగింది. 6వ ప్రణాళికలో ఇన్‌క్లూడ్ చేయడానికి వారు కన్సిడర్ చేస్తున్నారు. ప్రిలిమినరీ సర్వే చేసి పంపించాలని చెబితే ప్రిలిమినరీ కూడ చేసి పంపించడం జరిగింది 10-3-79 న వారికి రిమైండర్ వ్రాయడం జరిగింది. దీనికి ఎస్టిమేటు 8 కోట్ల 50 లక్షలు. 6వ ప్రణాళికలో చేయాలని కన్సిడర్ చేస్తున్నారు. అది అయితే తొందరగా పని ప్రారంభమవుతుంది.

శ్రీ జి.మల్లికార్జున రావు:— గుంటూరు విజయవాడ రోడ్ పైన ట్రాఫిక్ ఎక్కువగా వుంది. అక్కడ వన్ వే ట్రాఫిక్ ఏర్పాటు చేస్తారా ? రెండవ రోడ్ వేసే ప్రతిపాదన వుందా ?

శ్రీ యం. బాగా రెడ్డి :— వన్ వే ట్రాఫిక్ అంటే రెండవ బ్రిడ్జి కడితే అవుతుంది. రెండవ బ్రిడ్జి కట్టే ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం.

Inclusion of Members of Legislature in the Co-ordination Committee constituted for every Municipality

96—

*3948(D)—Q.—Sri Ch. Parasuram Naidu (Parwathi Puram) :— Will the Minister for Endowments and Municipal Administration be pleased to state :

(a) whether a committee called Co-ordination Committee has been constituted for every Municipality for tackling the civic problems in the Municipalities and for co-ordination between the various departments in securing maximum amenities for the civic population ;

(b) the reasons for exclnding the MLAs whose constituencies cover the Municipalities from sueh an important body ; and

(c) whether the Government will immediately provide for the people reprentatives a place in the committee preferably as its Chairman ?

దేవాదాయ, మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ పి.వి.చౌదరి):- (ఎ) మునిసిపాలిటీలలో ప్రజల సమస్యలను పరిష్కరించే నిమిత్తం, అంతే కాక అన్ని పట్టణ ప్రాంతాలలో జాగు లేకుండా అన్ని సదుపాయాలను కలుగచేయ టంలో పెక్కు శాఖల నడుమ సమన్వయం పెంపొందించే నిమిత్తం ప్రభుత్వం ప్రతి మునిసిపాలిటీకి ఒక ఉన్నత స్థాయి సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది, ఈ అంశం 4-8-78 తేది గల, మునిసిపలు పరిపాలన శాఖ మిస్ నెం. 614 జి.ఓ. లో జారీ అయింది.

(బి) అనేక శాఖల నడుమ సమన్వయం నెలకొల్పే నిమిత్తం ఈ సంఘాలలో కేవలం అధికారులు మాత్రమే ఉంటారు. ఎట్టి జాప్యం లేకుండా చర్యలు తీసుకుని, వీలయినంత సమన్వయం కలిగించటమే ఈ సంఘాల ఉద్దేశం.

(సి) ఈ సంఘాలలో ప్రజాప్రతినిధులను చేర్చే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏదీ లేదు.

శ్రీ పి. శ్రీరామమూర్తి:— పంచాయతీ సమితులను ప్రిసైడ్ చేసే అవ కాశం శాసన సభ్యులకు యిచ్చారు. మునిసిపాలిటీల దగ్గరకు వచ్చేటప్పటికి ఆ అవకాశం ఎందుకు లేకుండా చేశారో అర్థం కాదు. ప్రజల కష్టసుఖాలు అధికారుల దగ్గర కంటె ప్రజా ప్రతినిధుల దగ్గరకు వచ్చి చెప్పుకొనడానికి ఎక్కువ అవకాశం వుంటుంది. అందువల్ల మునిసిపాలిటీలలో కూడా స్థానికముగా వున్న శాసన సభ్యులు ప్రిసైడ్ చేసే అవకాశం కలుగ చేస్తారా ?

శ్రీ పి. వి. చౌదరి:— పరసురామనాయుడుగారు పంపిన విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి నాన్ అఫిషియల్ అధ్యక్షులుగా వుండే విషయం ప్రస్తుతం ఆలోచనలో లేదని చెప్పడం జరిగింది. 9-30 a. m.

శ్రీ కె. వెంకట్రామయ్య :—అధ్యక్షా, పంచాయతీరాజ్ లో ప్రతి సమితి ఎం.ఎల్.ఏ.ను ఎట్లాగయితే యింఛార్జిగా పెట్టి గ్రామ విషయములో గాని ప్రజల

విషయములో గారి సక్రమంగా జరుపుతున్నారో అదే విధంగా మున్సిపాలిటీలలో ఆ ఏరియాలలో వుండే ఎం. ఎల్. ఎ. లను భాగస్వాములుగా చేస్తే బాగా జరుగుతుంది. స్పెషల్ ఆఫీసర్సు యినాక్టివ్ అయిపోయారు. ప్రజల సమస్యలు దుర్భరముగా తయారు అయినవి. ఎం ఎల్ ఎ యించార్జిగా వుంటే బాగుంటుంది దాని విషయములో ఆలోచన చేస్తారా ?

శ్రీ పి. వి. చౌదరి :—ఇదివరకు ఆలోచన చేసి ఆ విధంగా చెప్పడం అయింది. ఇప్పుడు గౌరవ సభ్యుల ఆలోచన పరిశీలన చేస్తాం.

శ్రీ డి. మునుస్వామి :—అధ్యక్షా, మంత్రిగారు సమాధానం యిస్తూ కోఆర్డినేషను కమిటీలా ప్రజా ప్రతినిధులను పెట్టడానికి ప్రభుత్వం వారు యింతకుముందు చర్య తీసుకున్నారు. దానిలో పెట్టడానికి వీలు లేదన్నారు. తొందరగా మునిసిపాలిటీలకు ఎలక్షన్సు అయినా జరిపిస్తారా ?

శ్రీ పి. వి. చౌదరి:— పరిస్థితులు అన్ని వారికి తెలియనివి కావు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా మునిసిపల్ ఎన్నికలు జరిపించడానికి ప్రభుత్వం వెనుకాడడం లేదు. కొన్ని నిమిషాల తరువాత పూర్తిగా ఆ విషయాలు యీ సభలో చర్చించుకుంటాము. అప్పుడు మాట్లాడుకుందాము.

శ్రీ పి. సుబ్బయ్య:— మునిసిపల్ ఎలక్షన్సు తొందరగా లేవు. చైర్మెన్ లేరు. ఎందుకు యీ కమిటీలను వేస్తున్నారో అర్థం కావడం లేదు. ఆఫీసర్లతో హైలెవలు కమిటీ అన్నారు. కమీషనరు వున్నాడు, క్రింద హెల్త్ డిపార్టుమెంటు వుంది కమీషనరు పెత్తనం వుండనే వుందికదా, ఈ కమిటీ ఏమి చేస్తుంది ? నాన్ అఫిషియల్స్ వుంటే అఫిషియల్స్ నాన్ అఫిషియల్స్ కోఆర్డినేషనుతో పారిశుధ్య కార్యక్రమాలు మిగతా ప్రజా అవసరాలు చూడడానికి వీలుంటుంది. సమస్యలు పరిష్కారం చేయడానికి వీలుంటుంది. ఇప్పుడు మీరు వేసే కమిటీ ఏ పని చేయడానికి ? కమీషనరుకు వారు సబార్డినేట్ ఆఫీసర్సు కదా, ఆ కమిటీ ప్రయోజనం ఏమిటి ?

శ్రీ పి. వి. చౌదరి:— ప్రతి డిపార్టుమెంటు వుంటుంది. ఒక హెల్త్ డిపార్టుమెంటే కాదు. ఒకరి నుండి ఒకరికి పేపర్సు పంపించి జాప్యం జరగకుండా ఒకదగ్గర సమావేశమై ఎప్పటికప్పుడు పరిష్కారం చేసుకుంటే బాగుంటుందనే సత్సంకల్పంతో హైలెవలు కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. నాన్ అఫిషియల్స్ వుండడానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదు. ఇవి డిపార్టుమెంట్సులో జరుగుతున్నటువంటి కార్యక్రమాలు. ఒక డిపార్టుమెంటుకువ్రాసి అక్కడి నుండి రిప్లయి వచ్చి యిదంతా జాప్యం జరగకుండా కోఆర్డినేషను కొరకు ఏర్పాటు చేయబడింది. ఇంకొక అభిప్రాయం లేదు. నాన్ అఫిషియల్స్ వుండకూడదనే అభిప్రాయం ప్రభుత్వానికి లేదు.

శ్రీ కె. సత్యనారాయణ (రేపల్లె):—కోఆర్డినేషను కమిటీలో ఎవరు సభ్యులు? సుబ్బయ్యగారు చెప్పినట్లు నిజంగా హెల్తు ఆఫీసరు, యింజనీరు, కమీషనరు అయితే రోజూ కోఆర్డినేషను వుంటుంది. కమీషనరు సుపీరియర్ ఆఫీసరు. వీరందరు ఆయన సబార్డినేట్సు నిత్యం సమయం వుంటుంది.

కోఆర్డినేషను కమిటీలో ఎవరు వుంటారు? ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు వుంది. ఎవరు ఏది కావాలని తీర్మానం చేసినా అమలుపరిచేవారు లేరు. ఇతర పనులు అమలుజరిపేవారు లేరు. సబార్డినేటు ఆఫీసర్సును వేసి కోఆర్డినేషను కమిటీ అంటే ఏమి ప్రయోజనం ?

Sri P.V. Choudary: -The Committee consists of the following:-

1. Secretary to Government of A.P., Municipal Administration & Urban Development Department.

2. Secretary to Government of A.P., Home Department.

3. Chairman, A.P. State Electricity Board.

4. Special Officer, Municipal Corporation, Hyderabad.

5. Commissioner of Police, Hyderabad.

6. Chief Engineer, Public Health, Hyderabad.

7. Chief Engineer, Roads & Buildings, Hyderabad.

8. General Manager, A.P S.R.T.C.

9. Joint Secretary to Government of A.P., Housing Municipal Administration & Urban Development.

శ్రీ కె. సత్యనారాయణ: —ఇక్కడ ప్రశ్న Whether a Committee called Coordination Committee has been constituted for every municipality for tackling the civic problems in the municipalities and for coordination between the various departments and securing maximum amenities for the civic population. But he is giving the State Level Committee.

శ్రీ పి. వి. చౌదరి:—ఏ, గ్రేడు మునిసిపాలిటి అయితే కలక్టరు, సూపరింటెండెంట్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు (ఆర్. అండ్ బి.) హెల్తు ఆఫీసరు, డి.యం ఓ. వీరందరు అక్కడ వుంటారు. సెకండు గ్రేడు థర్డు గ్రేడు అయితే డిప్యూటి కలక్టరు, ఆ స్థాయిలో వున్నటువంటి యింజనీర్లు, హెల్తువారు ఉంటారు

శ్రీ జి. వెంకటనారాయణ రెడ్డి (మదనపల్లి):—మునిసిపాలిటీలో దాదాపు 40 వేల ఓటర్లు వుంటారు. ఎన్నో వేల మందికి ప్రతినిధిగా ఎన్నిక అయిన ఎం.ఎల్.ఎ. కు ఎలాంటి ప్రాతినిధ్యం యివ్వకుండా ఎక్కడో వుండే డిస్ట్రిక్టు కలక్టరుకు యిస్తే ఎట్లా? ప్రజా సమస్యలు వారికి ఏమి అర్థం అవుతాయి? ఈ మునిసిపల్ అడ్వయిజరీ కమిటీస్‌లో ఎం.ఎల్.ఎ. లను చైర్మన్‌గా వేయడానికి లేకపోతే మెంబర్సుగా అయినా వేయాలని సభ తరపున కోరుతున్నాను.

శ్రీ పి.వి. చౌదరి:—గౌరవనీయ సభ్యులు, ప్రజా ప్రతినిధులు చెప్పినటువంటి విషయాలను సత్వరంగా అమలులో పెట్టడానికి వున్నటువంటి ఇబ్బందులను పరిష్కారం చేయడం కొరకే యీ కోఆర్డినేషను కమిటీ. కాని వారు చెప్పినటువంటి విషయాలను మరొక విధంగా అనడానికి లేదు,

మిస్టరు స్పీకరు:— లోకల్ ఎమ్ ఎల్ ఎ ను కమిటీలో ఎందుకు వేసుకో కూడదు అని వారు అడుగుతున్నారు.

శ్రీ పి.వి. చౌదరి:— కమిటీలో వేసుకోడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. చైర్మన్‌గా వుండాలని పరశురామనాయుడుగారు చెప్పినటువంటి దానిని ప్రభుత్వం ఆలోచన చేసి....

Mr. Speaker :—At least as Member of the Committee, you can have.

Sri P.V. Choudary:—Yes, Sir.

Mr. Speaker :-You are having a local M.L.A. has a Member of the Committee.

శ్రీ పి. సుబ్బయ్య :— కలెక్టర్ మల్టీఫేరియస్ యాక్టివిటీస్ వుంటాయి. ఆయనను ఎమినిటీస్ కమిటీకి అధ్యక్షుడిగా నియమిస్తే ప్రజలకు సహాయం చేయ గలుగుతాడా? అందువల్ల కలక్టరు, డిప్యూటీ కలక్టరు అనే ప్రతిపాదనను తీసివేసి ప్రజాప్రతినిధులను పెడితే ప్రజలకు న్యాయం కలుగుతుంది.

మిస్టరు స్పీకరు:— వారు వుంటే తప్పు ఏమి వుంది?

శ్రీ పి. సుబ్బయ్య :— వారు వుండవచ్చు. కాని వారిని చైర్మన్‌గా చేయడం అంటే కలక్టరుకు మల్టిఫేరియస్ యాక్టివిటీస్ వుంటాయి గాబట్టి ఆయన చేయగలడా? ఆయనకు వున్నటువంటి పని భారములో యిది సాధ్యం అవుతుందా?

Mr. Speaker:—We are having a local M.L.A. as a Member of the Committee.

## Short Notice Questions and Answers

### Molesting Woman Employee in Chief Elecetrical Inspector's Office, Mint Compound.

96-A-

S.N.Q.N. 4877(A)-. Sarvasri Sultan Salahuddin Owaisi, and Mohd. Amanullah Khan:—Will the Minister for Finance and Power and Planning be pleased to state:

(a) whether any case of molestation and attempt to molest a lady employee in the Office of the Chief Electrical Inspector to Government, Mint Compound, Hyderabad on 20th October, 1978, has come to the notice of Government:

(b) whether the Chief Electrical Inspector to Governments through Proceedings No. AFT/D No Confdl.. dated 39-11-1978 has appointed Electrical Inspector, A.P. (West), Hyderabad, to conduct the enquiry into the said case;

(c) if so, whether the report has been received from the Electrical Inspector, A.P. (West);

(d) Whether it is also a fact that the Department is trying to cover up this case, as an Officer is involved here, by protracting the case:

(e) Whether Government will order a judicial enquiry into this matter;

(f) if so, when, and if not, the reasons therefor?

Minister for Finance and Power and Planning (Sri G. Rajaram):-

(a) Yes, Sir.

(b) Yes, Sir. The Chief Electrical Inspector to Government appointed an Enquiry Officer to enquire into certain allegations levelled by one of the lady employees against an Officer of the Office of Chief Electrical Inspector to Government.

(c) No, Sir.

(d) No. Sir.

(e) & (f) No judicial enquiry is necessary as a Departmental enquiry is in progress.

شری سلطان صلاح الدین اویسی :— یہ واقعہ ھوکر کافی دن ھوگئے ھیں انکوائری دبادی جارھی ھے۔ اس محکمہ کے آفیسر سے انکوائری کروائی جائے تو ٹھیک نہیں ھوگا ۔ میں اس لیٹر کی فوٹو اسٹاٹ کاپی آپ کی خدمت میں پیش کرتا ھوں جو اس آفیسر نے اس خاتون کو لکھا تھا ۔ جناردھن ریڈی صاحب یہ پڑھ کر سنائینگے . . . .

(Hon. Member handed over the letter to Sri P.Janardhan Reddy and he read out the letter, as under)

(b) The extent of 31.26 acres of registered ayacut is at present being cultivated through the open cut and the extent of 36.23 acres is also cultivated as T.J. Ayacut. The Executive Engineer has prepared an estimated Rs. 17,400 for construction of pucca sluice, to serve the above ayacut, besides certain adjacent additional lands which are commandable. The proposals are being sent to Collector for his concurrence.

The tank is an ex-zamindaree having an ayacut of 1,800 acres. Detailed investigation for fixing standards is programmed to be taken up in the year 1979-80.

(c) The sluice is proposed to be taken up in the next working season, after obtaining the concurrence of Collector, Nellore.

Construction of Two Projects on Kudlair River.

87—

3941-(G)-Q.—Sarvasri R. Muthyam reddy, S. Lakshma Reddy, G. Saidiah and I. Lingayya:— Will the Minister for Transport and Minor Irrigation be pleased to state:

(a) whether it is a fact that survey has been done to construct two projects on Kudlair river one near Krishnapur village in Siddipet taluk and the other near Theegul village in Gajwel taluk of Medak district (by name Rachakatta); and

(b) if so, the estimated expenditure for the same and when the works will be taken up?

A.—

(a) Yes, Sir.

(b) Improvement to Lakmapur anicut across Kudlair Vagu, Ettigadda Kistapur village, Siddipet taluk, Medak district. An estimate for Rs. 2.065 lakhs has been sanctioned by the Superintending Engineer, Irrigation Circle, Nizamabad. Tenders have been called for, constructing anicut across Theegulavagu Rackhatta, Rayavaram village, Gajwel taluk, Medak district.

The scheme estimate has been prepared for Rs. 4.75 lakhs and the same is awaited from the Superinding Engineer, Irrigation Circle, Nizamabad.

Breach of Bayyakapet Project in Tribal area of Parkal Taluk.

88—

3942-(J)-Q.—Sri B. Sammaiah:—Will the Minister for Transport and Minor Irrigation be pleased to state:

(a) whether it is a fact that the Bayyakapt Project in tribal area of Parkal taluk, Warangal district, breached after completion;

(b) if so, whether it is also a fact that repairs to the Bayyakapet Project are under progress;

(c) if so, the estimated cost of the project prior to its breach and after breach; and

(d) the time by which the work will be completed?

A.—

(a) The tank was breached when the work was under execution.

(b) The repairs are not taken up so far (March, 1979). The proposals for breach closing involve change in designs to suit the geological formation at site noticed after breach and the design for the same is finalised. Based on revised designs the estimate is under preparation.

(c) The estimate for the above work was sanctioned for Rs.14.875 lakhs including direct and indirect charges. The tender for the work has been accepted at 74.14% excess over estimate. Based on revised design finalised, the estimate is under preparation and the cost will be known as soon as the estimate is finalised.

(d) The programme for completion of the scheme can be chalked out after the estimate based on revised design is finalised and proposals approved.

Lift Irrigation Schemes in Warangal District.

89—

3954 Q.—Sri M. Jagannadham:—Will the Minister for Transport and Minor Irrigation be pleased to state:

(a) the number of Lift Irrigation Schemes surveyed in Warangal district and pending execution;

(b) the time by which those Lift Irrigation Schemes will be implemented;

(c) whether the Lift Irrigation Scheme taken up on Morancha stream in Mulugu Taluk, Warangal district has been completed;

(d) if not, the time by which same will be completed; and

(e) the extent of ayacut that will be brought under Irrigation under the said scheme, and the amount proposed to be spent thereon by the Government?

A.— (a) Seven.

(b) It may not be possible to stipulate any specific time for implementation at this stage, after the completion of investigation, depending on the avialabiliy of water and willingness of the beneficiaries to pay economic water rates fixed by Irrigation Development Corporation and abide by other regulations of Irrigation Department Corporation, the Schemes will be taken up for execution.

(c) No, Sir.

(d) It is expected to be completed by the end of November, 1979.

(c) The proposed ayacut under the said scheme is 1,260 acres at an estimated cost of Rs. 12.93 lakhs.

## Construction of Four Projects at different Villages in Cuddapah District.

90—

4152 Q.—Sarvasri N. Venkatasubbaiah and Dr. Y. S. Rajasekhar Reddy:—Will the Minister for Transport and Minor Irrigation be pleased to state :

(a) whether it is a fact that investigations have been made for the construction of (i) Bandirevu Project of Gadila village of Rajampet taluk, (ii) Sakirevukona Project of Chiyyavaram of Rajampet taluk, (iii) Musteru Project of K. Buduguntapalli of Rajampet taluk, (iv) Vidapalapai Project of Veeranna Gattupalli village of Lakkireddypalli taluk;

(b) if the answer to clause (a) is in affirmative, the action taken to start the work of construction of these projects; and

(c) the time by which they will be completed?

A.—

(a) Yes, Sir.

(b) and (c) The estimates of the schemes have been prepared and they are under scrutiny with the Superintending Engineer, Irrigation Circle, Chittoor. The Vidapalapai Project of Veeranna Gattupalli village of Lakkireedypalli taluk, is under preliminary investigation with the Executive Engineer, S. I. Division, Cuddapah.

Execution of the sehemes will be taken up soon after the sanction to the schemes is accorded by the competent authority and based on the availability of required funds.

## Calling Attention to Matters of Urgent Public Importance

### re: Nomination of Non-local M.L.A. as the Chairman of Advisory Committee for Puttur Panchayat Samithi, Chittoor District.

శ్రీ ఎం. బాగారెడ్డి:—ప్రతి బ్లాకుకు ఒకసలహా సంఘాన్ని ఏర్పాటు చేస్తూ 6-3-1979 తేదీ ల పంచాయతి రాజ్ (సమితి-II) శాఖ ఎం.ఎస్ నెం. 199 జి.ఓ. లో ఉత్తరువులు జారీచేయబడ్డాయి. బ్లాకు ప్రాంతంలోని శాసన సభ్యులు, సర్పంచులు అందులో సభ్యులుగా ఉంటారు. పూర్వం సర్పంచుల నెలవారీ సమావేశాలకు అధ్యక్షత వహిస్తుండిన ఎం.ఎల్.ఏ లనే సంబంధించిన పంచాయతి సమితుల బ్లాకు సలహా సంఘాలకు అధ్యక్షులుగా నియమిస్తూ ఆ తరువాత ఉత్తరువులు జారీచేయబడ్డాయి.

పుత్తూరు పంచాయతి సమితిని రెండుగా విభజించుటకు ముందు నగరి ఎం ఎల్ ఏ. శ్రీ ఆర్. చంగారెడ్డి పుత్తూరు పంచాయతి సమితి సర్పంచుల నెలవారీ సమావేశాలకు, పుత్తూరు ఎం.ఎల్.ఏ. శ్రీ కె. బి. సిద్దయ్య కార్వేటినగరు పంచాయతీ సమితి సర్పంచుల నెలవారీ సమావేశాలకు అధ్యక్షత వహించేవారు. 1-3-1979 తేదీగల పంచాయతీ రాజ్ శాఖ ఎం. ఎస్. నెం. 184 జి. ఓ. లో పుత్తూరు బ్లాకును పుత్తూరు. నగరి బ్లాకులుగా విభజిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడినాయి. నగరి పంచాయతి సమితిలో సిబ్బందిని పూర్తిగా నియమించక పోవటంచేత పుత్తూరు, పంచాయతీ సమితిబ్లాకు సలహా సంఘానికి అధ్యక్షునిగా శ్రీ ఆర్. చంగారెడ్డిని కార్వేటినగరు సమితి బ్లాకు సలహాసంఘానికి అధ్యక్షునిగా శ్రీ కె బి. సిద్దయ్యను నియమిస్తూ 27-4-1979 తేదీగల పంచాయతి రాజ్ శాఖ ఎం. ఎస్. నెం. 423 జి. ఓ లో ఉత్తరువులు జారీచేయబడినాయి. లోగడ ఉన్న ఏర్పాటు ప్రకారం పుత్తూరు కార్వేటినగరు పంచాయతి సమితుల సర్పంచుల సమావేశాలకు పూర్వం అధ్యక్షత వహిస్తుండిన శ్రీ చెంగారెడ్డి, శ్రీ కె. బి. సిద్దయ్య గార్లను ఆయా సమితులకు నియమించడం జరిగింది.

పుత్తూరు పంచాయతి సమితిలో మూడు పంచాయతీలు మినహా మిగిలిన ప్రాంతమంతా తన శాసన సభా నియోజక వర్గ పరిధిలోనికి వస్తుంది కనుక పుత్తూరు బ్లాకు సలహా సంఘానికి అధ్యక్షుడుగా తనను నియమించవలసిందని కోరుతూ గౌరవ శాసన సభ్యుడు శ్రీ కె. బి సిద్దయ్యగారు ప్రభుత్వానికి విజ్ఞాపన చేశారు. ప్రతిపక్షనాయకుడు శ్రీ గౌతు లచ్చన్నగారు కూడా ఆ శాసన సభ్యుని లేఖను ప్రభుత్వానికి పంపిస్తూ పుత్తూరు బ్లాకు సలహా సంఘానికి అధ్యక్షునిగా శ్రీ కె.బి. సిద్దయ్యను నియమించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అపాయింట్ మెంట్ చేసిన తరువాత యింకా పరిశీలనలో వుండడం ఏమిటి ఇక్కడ ఏమిటంటే పుత్తూరు కానిస్టిట్యుయెన్సీలో వున్న విలేజెస్ అన్నీకూడా పుత్తూరు సమితిలో వున్నమాట నిజమా? ఉన్నట్లయితే పుత్తూరు ఎం. ఎల్. ఏ. ను అధ్యక్షునిగా ఎందుకు నియామకం చేయలేదు? ఇటీవల ఒక జి.ఓ. యిస్యూచేసి నగరి సమితిని సృష్టించారు ఆ జి ఓ.ను కూడా 10 00 p. m

అపాయింట్ చేసారు. అయితే నగరి సమితికి ఒక ప్రిసైడింగ్ ఆఫీసరును ఎందుకు నామినేట్ చేయలేదు?

శ్రీ య. బాగారెడ్డి :—అధ్యక్షా, జైపాల్ రెడ్డి గారికి ఈ విషయం బాగా తెలుసు. ఇందులో ఎవరికీ కూడా ప్రత్యేకమైన ట్రీట్ మెంట్ జరగలేదు. ఈ విషయం అర్థం చేసుకోనందువల్ల అపార్థాలకు దారితీస్తున్నదని మనవిచేస్తున్నాను. మేము నామినేట్ చేసేటప్పుడు, ఏ ఎం.ఎల్.ఎ. అయినాకూడా రెండు పంచాయితీ సమితులు ఆయన జురిస్ డిక్షన్ లో వుంటే, ఏ పంచాయితీ సమితిలోని పంచాయితీ కమిటీ మెంబర్స్, పంచాయితీలు ఎక్కువగా వుంటే దానికి ప్రిసైడ్ చేయమని వారికి చెప్పాను. ఈ ఒక్క కేసులో అని కాకుండా అన్ని కేసులలో కూడా అదే ప్రొసీజర్ ఎడాప్టు చేసాము. సిద్దయ్యగారికి ఇప్పుడు పుత్తూరులో 49 గ్రామ పంచాయితీలు కార్వేటినగర్ లో 52 వున్నాయి. కార్వేటినగర్ లో ఆయనకు ఎక్కువ పంచాయితీలు వున్నాయి కాబట్టి సిద్దయ్యగారిని అక్కడ ప్రిసైడ్ చేయమన్నాము. ఇక చెంగారెడ్డిగారి సమస్య వచ్చినప్పుడు నగరిలో ఫుల్ స్టాఫ్ లేదు. టెంపరెరీగా ఆయనను అక్కడ ప్రిసైడ్ చేయమన్నాము. ఈ ఒక్క పంచాయితీ సమితిలోనే కాదు, ఇదే ప్రొసిజర్ ను గుడివాడతో కూడా ఎడాప్టు చేసాము. అక్కడ సత్యం గారు కాని, కోటేశ్వరరావుగారు కాని ఇదే విధంగా గుడివాడ సమితి విభజింపబడినప్పుడు, విభజనకు ముందు ఎవరైతే గుడివాడలో ప్రిసైడ్ చేస్తూ వచ్చారో వారిని టెంపరెరీగా ఇంకొక కొత్త బ్లాక్ క్రియేట్ అయినచోట ఫుల్-ఫ్లెడ్జ్ డ్ స్టాఫ్ వచ్చేవరకూ ప్రిసైడ్ చేయమన్నాము. కావాలంటే జి.ఓ. చూపించమంటే చూపిస్తాను. ఇందులో పార్షియాలిటీగాని, స్పెషల్ ట్రీట్ మెంట్ గానీ ఏమీలేదు.

శ్రీ కె. బి. సిద్దయ్య :—మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. నాకు కూడా వారిపై విశ్వాసం వుంది. వారు న్యాయం చేస్తారనే నమ్మకం వుంది దీనిపై ఇంతవరకు తీవ్రంగా చర్య తీసుకోలేదు. కాని న్యాయం జరగలేదు. మొట్టమొదట ఒక జి.ఓ. యిష్యూ చేసారు. ఏ పంచాయితీ సమితిలో ఏ నియోజకవర్గం యొక్క ఏరియా వుంటుందో, ఆ నియోజకవర్గ ఏరియా శాసనసభ్యుని ఆ సమితికి అధ్యక్షునిగా వేయమని ప్రప్రథమంగా జి. ఓ. వచ్చింది. ఆ మొట్ట మొదటి జి. ఓ. ప్రకారం పూర్వపు పుత్తూరు సమితిలో పుత్తూరు ఏరియాయే ఎక్కువగా వుండింది. అప్పుడు మా ఆప్షన్ అడిగితే నేను పుత్తూరును ఆప్షన్ చేసాను. ఏ సమితి కావాలని నన్నడిగితే పుత్తూరు కావాలన్నాను. అదే సమయంలో నగరి శాసనసభ్యుడు కూడా తనకు పుత్తూరే కావాలని కోరారు దానిపై ప్రభుత్వం పునరాలోచన చేసి, ఏరియా క్రైటిరియా తీసివేసి, పంచాయితీలు లెక్క వేసుకొని, ఏ సమితిలో ఎవరి పంచాయితీలు ఎక్కువగా వుంటాయో వారికి యివ్వాలని చెప్పారు.

సరే; ఏరియా క్రైటీరియా పోయి, పంచాయితీ లెక్కన వచ్చింది నేను ఏ చర్యా
తీసుకోలేదు. దాని తర్వాత హైకోర్టులో కూడా వేయడం జరిగింది. మంత్రి
గారు చెప్పినట్లు ఆ తర్వాత 1-3-79 నాడు పుత్తూరులో రెండు బ్లాకులు
చేసారు. అవి నగరి మరియు పుత్తూరు. నేను పుత్తూరు శాసనసభ్యుడిని, నేను
వుండేది పుత్తూరులో కాబట్టి పుత్తూరు సమితి కావాలన్నాను. పుత్తూరు సమితిని
వేరు చేసిన తర్వాత మొత్తం సమితిలోని మూడు పంచాయితీలు మినహా మిగతా
వన్నీ పుత్తూరు నియోజకవర్గానికి సంబంధించిన ఏరియాలే పుత్తూరులో వున్నాయి.
నగరి సెపరేట్ చేసిన తర్వాత ఒక్క కొండమంగళం తప్ప మిగతా అన్ని గ్రామాలు
నగరికి సంబంధించినవి నగరి బ్లాకులోనే వున్నాయి. సందిమంగళం మాత్రం
పుత్తూరులోది. 1-3-79 నాడు రెండు పంచాయితీలుగా విడగొట్టారు. ఆ
తరువాత 3-3-79 నాడు చిత్తూరు డిస్ట్రిక్టు గజెట్‌లో కూడా నగరి బ్లాకును
25 వార్డులుగా చేసేందుకు చర్యలు తీసుకోబడ్డాయి, 25 వార్డులుగా చేయడం కూడా
జరిగింది. ఈ బ్లాకును విడగొడుతూ 1-3-79 న ఉత్తరువు చేసారు. తర్వాత
6-3-1979 నాడు 199 నెంబరు జి. ఓ. యిష్యూ చేసారు. అందులో వున్న
విషయం ఏమిటంటే Government, therefore, consider it necessary and
accordingly constitute an advisory committee to each block compri-
sing local representative of the people, i. e. the Legislator of the
local area Sarpanchas of the block. స్థానిక శాసనసభ్యుణ్ణి స్థానికంగా
వుండే సమితికి అధ్యక్షుడునిగా కాకుండా అక్కడ ఎడ్వయిజరి కమిటీ చైర్మన్‌గా
వేస్తామని చెప్పి వాళ్ళతోనే కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఒక జి. ఓ.
యిష్యూ చేసింది. 6-3-79 తేదీగల 199 జి. ఓ. లో ఈ విధంగా చేసారు.
ఇంకొక విషయం అక్కడ ఫుల్‌గా స్టాఫ్ వేయలేదని అంటున్నారు. లెటర్
నెం. 1633/ఎస్. ఎఫ్. డబ్లు. పి./79-1 లో ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం
క్రింద రైస్‌ను ఎలాట్ చేయడం జరిగింది. పుత్తూరుకు 110 టన్నులు,
నగరికి 110 టన్నులు ప్రత్యేకంగా ఎలాట్ చేయడం జరిగింది. తరువాత
5-5-79 తేదీ జి. ఓ. ఎం. ఎస్. నెం. 367/పి. ఆర్. లో శ్రీమతి గౌసియా
బేగం గారిని చిత్తూరు జిల్లాకు ఒక అదనపు బి. డి. ఓ గా యివ్వడం జరిగింది.
తదనంతరం ఒక ప్రకటన కూడా వచ్చింది. "నగరి పంచాయితీ సమితి కార్యా
లయానికి పట్టణ కాంగ్రెస్-ఐ అధ్యక్షుడు భాషాగారు లాంఛనప్రాయంగా ఇటీవల
ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు స్థానిక గ్రామ పంచా
యితీ సర్పంచ్ శ్రీ కె. ఆర్. కుమారస్వామిశెట్టి అధ్యక్షత వహించారు. నగరి 10-10 a. m.
పంచాయితీసమితి మండలి వికాస అధికారిణి శ్రీమతి గౌసియా బేగం గారు
స్వాగతం పలికారు"—ఇప్పుడు నగరి పుత్తూరు రెండూ రెండు ప్రత్యేక సమితులు
అయిపోయినవి—1-3-79 న. తాము యిచ్చిన ఆర్డరు 6-3-79 న తరువాత
చైర్మన్‌ను వేసినది ఏప్రిల్‌లో. ఇప్పుడు కార్వేటి నగరం అంటున్నారు.
కార్వేటినగరం కొంచెందూరంలో వున్నది. కార్వేటినగరం సమితిలో, కార్వేటి

నగరం ఫిర్కా పూర్తిగా నగరి నియోజకవర్గానికి చేరింది. కాని, నగరి ఎం. ఎల్. ఏ. ను కార్వేటి నగరానికి వేసి వుండవచ్చు. లేదా పిచ్చాటూరు అని ఇంకొకటి వున్నది. పిచ్చాటూరు సమితిలో నగరి పంచాయతి సమితి ఏరియా ఎక్కువగా వున్నది. అందులో వేసి వుండవచ్చు. మీరు చెప్పిన జి. ఒ. ప్రకారం, ఎక్కడ అధికంగా వున్నదో అక్కడ వెయ్యాలన్నారు, స్థానికంగా పుత్తూరు సమితి పూర్తిగా వున్నది. అందులో నగరు తప్ప మిగతా అన్ని పంచాయతీలు కూడా పుత్తూరు ఏరియాకు చెందినవి. పుత్తూరుకు నను వెయ్యండి నగరికి మీరు ప్రత్యేకంగా వేసుకోండి లేక నగరికయినా వెయ్యండి, లేక కార్వేటి నగరానికయినా వెయ్యండి, లేక పిచ్చాటూరుకు వెయ్యండి; ఎక్కడయినా వెయ్యండి నాకు అభ్యంతరంలేదు. మీరు చెప్పిన యీ 6-8 79 జి. ఒ. నిష్పక్షపాతంగా, యీ శాసనసభ సమావేశం అయ్యేలోపల, దానిని మార్పుచేసి, తప్పనిసరిగా యీ జీ.ఒ. అక్షర ప్రకారం అమలు చేసి, యీ పుత్తూరుకు పుత్తూరు శాసనసభ్యుని, నగరికి ఆ శాసనసభ్యుని వేస్తామని ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని నేను కోరుతున్నాను. నేను, ప్రతిపక్షనాయకులు ఇదివరకు ఒక మెమోరాండం ఇవ్వడం జరిగింది. అది పరిశీలన చేస్తున్నామన్నారు, ఈ పరిశీలన చేస్తామనడానికి అంతులేదు అలా కాకుండా, ఒక సుస్పష్టమైన ప్రకటన యీ శాసనసభ సమావేశం అయ్యేలోపల, తప్పకుండా ఎలాంటి వివక్షణ లేకుండా, పుత్తూరుకి పుత్తూరు శాసనసభ్యుని వేస్తామని ఒక సుస్పష్టమైన ప్రకటన చేయవలసినదిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. బాగా రెడ్డి — అధ్యక్షా, గౌ. సభ్యులు సిద్దయ్యగారు చెప్పినట్లుగా ఒకప్పుడు ప్రభుత్వం మేజర్ పోర్షన్ ఎవరికి వుంటే వారిని ప్రిసైడ్ చెయ్యమని చెప్పిన మాట వాస్తవమే, అయితే, చాలా సమితులను చి రిప్రజెంటేషన్స్ వచ్చాయి మాకు ఇన్ని కి. మీ ఏరియా వున్నది, మాకు ఇన్ని కి. మీ ఏరియా వున్నది అని. ప్రభుత్వం ఆయా సమితల ఏరియాను కొలిచి, సర్వేచేసి, ఎవరికి ఏరియా ఎక్కువగా వున్నది, ఎవరికి తక్కువగా వున్నది అనేది చూడడం కష్టమనుకుని. దాన్ని రెక్టిఫై చేసి, ఏ ఎం.ఎల్.ఎ కి సంబంధించి గ్రామ పంచాయితీలు సమితులు ఎక్కువగా వున్నాయి అనేది చూసి ఆ సమితిలో ఆయన ప్రిసైడ్ చెయ్యాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది ఇది యీ ఒక్క సమితికి సంబంధించే కాదు, అన్ని సమితుల గురించీ యీ విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. తరువాత, ఒక పేరు ఒకసమితిదిగా వున్నప్పటికి–ఉదాహరణకు గుడివాడ నియోజకవర్గం తీసుకోండి, అక్కడి ఎం.ఎల్ ఎ కి ఇంకొకచోట ఆయన ప్రిసైడ్ చేయవలసివచ్చింది ఇటువంటివి చాలా ఉన్నాయి. అయినప్పటికి, గౌ. ప్రతిపక్ష నాయకులు నాకు చెప్పారు. రిప్రజెంటేషన్ ఇచ్చారు. నేను చెప్పేదేమంటే ఇప్పుడు ఫుల్ ఫ్లెడ్జ్‌డ్ స్టాఫ్ లేదు. త్వరలోనే స్టాఫ్ ను వెయ్యబోతున్నాం. అది రాంగానే పుత్తూరు కూడా ఛేంజ్ చేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఇప్పుడు సిద్ధయ్యగారు సవివరంగా ఒక కేసు ఎస్టాబ్లిష్ చేశారు. నగరి సమితి ఎగ్జిస్టెన్స్‌లోకి వచ్చింది. దానిని ఇనాగ్యురేట్ చెయ్యడం కూడా జరిగింది. అక్కడ బి.డి.ఒ ఐ విట్‌నీస్. గత సెషన్‌లోనే చెప్పారు, కొత్త సమితి నగరి వస్తున్నదని, ఇది జూన్, మూడు నెలలైంది. బి.డి.ఒ వేశారు, ఇప్పుడు ఎక్కడ పంచాయితీలు, మేజర్ పోర్షన్ ఎవరికి వున్నాయి? అనే మీ మాటనం లేకుండా, వారం రోజుల్లోల కావలసిన స్టాఫ్‌ను వేసి, యీ ఫార్మాలిటీస్ అన్ని కంప్లీట్ చేసి, నగరి ఎం.ఎల్.ఎను నగరి సమితికి, పుత్తూరు ఎం.ఎల్.ఎను పుత్తూరు సమితికి నామినేట్ చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. ఆ ప్రకారంగా మంత్రిగారు వాగ్దానం చెయ్యాలి.

మిస్టర్ స్పీకర్ :—నగరి బ్లాకు ఎగ్జిస్టెన్స్‌లోకి వచ్చిందా? అక్కడ బి.డి.ఒ ను వేశారా? ఇప్పుడు ఫంక్షన్ చేస్తున్నదా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :—బి.డి.ఒ ను ఎప్పాయింట్ చేశాము. ఇంకా ఫుల్ ఫ్లెడ్జ్ స్టాఫ్ లేదక్కడ.

శ్రీ గౌతు లచ్చన్న :—నగరి సమితి డిక్లేర్ అయింది, ఇనాగ్యురేట్ అయింది, బి.డి.ఓ.ను ఎప్పాయింట్ చేశారు. దానికి అడ్వయిజరీ కమిటీ విత్ ప్రిసైడింగ్ ఆఫీసర్ నామినేట్ చెయ్యడానికి, ఈ ఫార్మాలిటీస్ అన్నీ కంప్లీట్ అయితే తప్ప వెయ్యడానికి వీల్లేదనే అభ్యంతరం ఏమీ లేదుగదా అటువంటప్పుడు వెయ్యడానికి మీకున్న అభ్యంతరం ఏమిటి? ఈ బైఫర్‌కేషన్ దృష్ట్యా, రెసిడ్యుయరీ, పుత్తూరు సమితి—మేజర్ పంచాయతీలన్నీ కూడా సిద్ధయ్యగారివే గదా. ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ స్టాఫ్ వేసేంతవరకు వెయ్యడానికి వీల్లేదనే రిజిడ్ రూల్సు ఏమైనా వున్నాయా? లేనప్పుడు ఎందుకు వెయ్యరు? యీ విషయం మంత్రిగారు క్లారిఫై చెయ్యాలి.

శ్రీ ఎం. బాగారెడ్డి :—అటువంటి రూలు లేదు. కాని, ప్రొసీజర్ ఉన్నది. ఏ ప్రొసీజర్ అయితే ఇతర సమితులకు ఎడాప్టు చేశానో అదే ప్రొసీజర్ ఇక్కడ కూడా ఎడాప్టు చేస్తానని మనవిజేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :—మంత్రిగారు చెప్పింది కాంట్రడిక్టరీగా వుంది. ఎక్కడ గ్రామాలు ఎక్కువగా వుంటే ఆ సమితిలో, దానికి చెందిన ఎం.ఎల్.ఎ.ని వెయ్యాలని మంత్రిగారు చెప్పారు, అటువంటప్పుడు పుత్తూరు సమితికి సంబంధించి ఎక్కువ గ్రామాలు అక్కడ వున్నప్పుడు ఆ శాసనసభ్యునే వెయ్యాలిగదా. తప్పనిసరిగా అక్కడ సిద్ధయ్యగారిని వెయ్యాలిగదా. ఏరియాను బట్టి నిర్ణయించడం కష్టమని మంత్రిగారు ఎట్లా అన్నారో నాకు అర్థం కావడం లేదు. 71 సెన్సస్ ప్రకారం ఆ పుస్తకంలో, ప్రతి గ్రామం, ఆ గ్రామజనాభా, ఏరియా ఆ వివరాలన్నీ వుంటాయి, ఆ ఏరియా టోటల్ చేస్తే తెలిసిపోతుంది, ఆ విధంగా చెయ్యవచ్చునుగదా.

శ్రీ ఎం. బాగారెడ్డి : రెవిన్యూ విలేజ్‌ను కూడా డివైడ్ చేసాము.

మిష్టర్ స్పీకర్ :— పుత్తూరు, నగరి సమితులు డివైడ్ చేశారు, ఇప్పుడు పుత్తూరు సమితిలో, మీ క్రైటీరియా ప్రకారం అక్కడ ఎక్కువ పంచాయితీలు వున్నాయా, లేవా ? వుంటే, పుత్తూరు శాసన సభ్యుడు అక్కడ ప్రిసైడ్ చెయ్యాలిగదా

శ్రీ ఎం. బాగారెడ్డి :— నేను చెప్పింది, ఒక శాసనసభ్యునికి రెండు సమితులు వుంటే, ఏ సమితులో గ్రామ పంచాయితీలు ఎక్కువగా వుంటే అక్కడ ఆయన ప్రిసైడ్ చెయ్యాలి.

శ్రీ గౌతు లచ్చన్న :— ఆ దృష్ట్యా, ఇప్పుడు సిద్దయ్యగారు ఏ సమితిలో ప్రిసైడ్ చేస్తారు ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— కార్వేటి నగరానికి.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— అది సరికాదు. నంబర్ ఆఫ్ విలేజెస్ కార్వేటి నగరంలో వున్నాయా, లేక పుత్తూరులో వున్నాయా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— నాకు కలెక్టరు నుంచి వచ్చిన రిపోర్టు ప్రకారం 49 పుత్తూరులోను, 52 కార్వేటి నగరంలో వున్నాయి. నేనింకోసారి యిది వెరిఫై చేస్తాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— నగరి పంచాయితీ సమితి సృష్టించబడిన తర్వాత అది ఇనాగ్యురేట్ కూడా అయిన తరువాత, యీ సమస్యను చాలా సులభంగా పరిష్కరించవచ్చును గదా, మంత్రిగారు ఎందుకని మీటింగ్ ఎరౌండ్ బుష్ చేస్తున్నారు ? మీరు అడిగినా చెప్పడం లేదు, మేమడిగినా చెప్పడంలేదు.

మిష్టర్ స్పీకర్ :— పుత్తూరు, నగరి సమితులు డివైడ్ చేసిన తరువాత దేనికి సంబంధించిన పంచాయితీలు దేనిలో ఎక్కువగా వున్నాయి ? మీరు చెప్పిన క్రైటీరియా ప్రకారంగా ఎక్కువ పంచాయితి సమితులు పుత్తూరులో ఉన్నాయి కాబట్టి పుత్తూరు శాసనసభ్యుడినే ప్రిసైడ్ చేయడానికి వేయాలి గదా ; నగరి పంచాయితి సమితులు నగరి నియోజకవర్గంలోకి పోయినాయి. పుత్తూరులో ఎక్స్‌క్లూజివ్‌గా పుత్తూరు పంచాయితి సమితిలో పుత్తూరు నియోజకవర్గంలోనివే వుంటాయి గదా ?

10-20 a. m. శ్రీ ఎమ్. బాగారెడ్డి :— రెండు సమితులు ఉంటే కాంగ్రెస్ ఐ వారు యినాగరేట్ చేస్తే సరిపోతుంది అంటే కష్టం అయిన విషయం. మొత్తం తొందరగానే యిస్తామని ఆశిస్తున్నాము.

(యింటరప్షన్స్)

Sri S. Jaipal Reddy :- Let him do it before the House adjourns.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి):— నగరి పంచాయితి సమితి, పుత్తూరు పంచాయితి సమితి బైఫర్కేట్ అయింది. అంతకుముందు పుత్తూరులో నాకు ఎక్కువ మెజారిటీ వున్నది నగరి పంచాయితీలో ఎక్కువ మెజారిటీ వున్నది నగరి పంచాయితిలో ఎక్కువ వున్నాయి. కాబట్టి నాకు యిచ్చారు. కె. బి. సిద్ధయ్య గారికి తక్కువ ఉన్నాయి కాబట్టి ఇవ్వలేదు. కార్వేటి నగరంలో ఆయనకు ఎక్కువ ఉన్నాయి కాబట్టి ఆయనకు కార్వేటి నగరంలో యిచ్చారు. యిప్పుడు పుత్తూరు సమితి బైఫర్కేట్ అయింది. దానిని ఎవరు యినాగరేట్ చేశారో తెలియదు. బి. డి. ఒ. ను పోస్టు చేసి వారం రోజులు అయింది. ఇంతవరకు సమితికి స్టాఫ్ లేదు. ఎసెట్స్ అండ్ లయబిలిటీస్ పంచుకోలేదు. నామ మాత్రంగా వున్నది. మొన్నటివరకు పుత్తూరు బి. డి. ఒ. నే ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌లో కూడ యాక్టు చేస్తున్నాడు. యింతవరకు ప్రిసైడ్ చేయలేదు. కార్వేటి నగరంలో కూడ మూడు ఫిర్కాలు ఉన్నాయి. పాల సముద్రం ఎస్. ఆర్. పురం. వెదురుకుప్పం ఫిర్కాలు ఉన్నాయి. షుమారు 50, 52 పంచాయితీలు ఆయనకు ఉన్నాయి. నాకు 15, 16 పంచాయితీలు ఉన్నాయి. ఆయనకు ఒక్క నంది మంగళమే వున్నది నాలుగైదు పంచాయితీలు పుత్తూరులో నా కాన్‌స్టిట్యుయన్సీకి సంబంధించి ఉన్నాయి. గవర్నమెంట్. నా మీద ఫేవర్ చూపి చేసే ప్రశ్న లేదు. ఏరియాపైన అంటే-Area means number of Panchayats not mountains.

ఆ విధంగా ఆరోజు తీసుకొని మెజారిటీ పంచాయితీలు ఉన్నాయి కాబట్టి నాకు యిచ్చారు, కార్వేటినగరంలో ఆయనకు మెజారిటీ పంచాయితీలు ఉన్నాయి మూడు ఫిర్కాలు అక్కడ ఉన్నాయి. దాదాపు 52 పంచాయితీలు ఉన్నాయి. నాకు 15, 16 పంచాయితీలే ఉన్నాయి. కార్వేటినగరంలో నేను పుత్తూరులో ఉన్నంత మాత్రాన ఆయనకు వచ్చిన నష్టం ఏమిటి ? దీనిలో పబ్లిక్ యింపార్టెన్స్ ఏమి ? అర్జెంట్ పబ్లిక్ యింపార్టెన్స్ ఏమిటో నాకు తెలియదు. ఎట్లా ఎడ్మిట్ అయినదో నాకు తెలియదు దీనిలో జరిగింది మంత్రి గారు సెలవిచ్చారు.

Mr. Speaker :—You are going too far with which you are not concerned. I know which is important and which is not important. It is none of your business. It is not upto you to tell me.

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— దీనిలో ఒక ప్రొసీజర్ మొదటి నుంచి ఎడాప్టు చేశాము. ఏ తాలూకా గాని, ఏ సమితిగాని, ఏ జిల్లా గాని అదే ప్రొసీజర్. అక్కడ కూడ అదే ఎడాప్టు చేశాము. గుడివాడ పంచాయితీ సమితిలో ఎడాప్టు చేసిన ప్రొసిజరే పుత్తూరులో చేశాము. గుడివాడలో స్టాఫ్‌ను తొందరగా

ఫైల్ చేయాలని చూస్తున్నాము. ఎసెట్స్ అండ్ లయబిలిటీస్ పంచాలని చూస్తున్నాము. పుత్తూరులో కూడ ఒక నెల రోజుల లోపల స్టాఫ్ వేసి అదంతా డిస్ట్రిబ్యూట్ చేస్తాము.

శ్రీ పి. జనార్దన రెడ్డి:- స్టేట్‌లో ఏ ఒక్క పంచాయితీ సమితి కూడ క్రియేట్ చేయకుండా ఇక్కడ ఒక్కటే నగరి పంచాయితీ సమితి క్రియేట్ చేయడం అంటే కొంచెం డిఫెక్ట్ వున్నది. దానిని కూడా చూడాలి.

శ్రీ ఎం. బాగా రెడ్డి:— గుడివాడ కూడ చేశాము.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి — మేడిపల్ కాన్‌స్టిట్యుయన్సి తీసుకుంటే There are only two MLAs one of course, is the Chief Minister and the other is Mr. . Machinder Rao. The Chief Minister, for obvious reasons, cannot preside over it but the other MLA, can preside over it.

ఇప్పుడు ప్రిసైడ్ చేస్తున్నది ఎవరు? సర్‌పంచ్ కూడ కాదు. A non-samithi person has been nominated for presiding over the Samithi. Will the Minister explain?

Mr. Speaker :—It is not a relevent question.

శ్రీ ఎమ్. బాగా రెడ్డి:—ఆయన అడిగినది హైకోర్టు నుంచి స్టే వున్నది ఇప్పుడు చెప్పడం కష్టం.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట):—హైకోర్టులో కేసు పెండింగ్‌లో వున్నది అని శాసనసభలో యింతకుముందు ఏ సమస్యమీద చెప్పకుండా ఉండడం జరిగిందా? ఇప్పుడు జరగవలసిన అవసరం ఎందుకు వచ్చింది?

Mr. Speaker:—That depends upon so many matters. It is a sub-judice matter, We should not go far.

శ్రీ గౌతు లచ్చన్న:- కేసు యొక్క మంచి చెడ్డలు చర్చించే ప్రిసిడెంట్స్ వున్నాయి.

Mr. Speaker :—More over it is not relevent to the present question.

Sri S. Jaipal Reddy:—When the Hon'ble Minister himself can bring in the example of Gudivada, we can also refer other Institutions We hope. we enjoy the same liberty as the Minister. What is the point at issue to the High Court which debars us from discussing the issue? Is it not true that in spite of the Writ in the High Court, as non-Samithi man has been nominated and he is presiding over the Samithi?

Sri M. Baga Reddy :—That is not correct. నేను బాధ్యతాయుతముగా చెబుతున్నాను.

శ్రీ ఎమ్ ఓంకార్ :— కార్వేటి నగరం పంచాయితి సమితి, పుత్తూరు పంచాయితి సమితి గురించి చెపుతున్నారు. మీరు ఒక రిలవెంట్ ప్రశ్న వేశారు. పుత్తూరు పంచాయితీ సమితిని, నగరి పంచాయితి సమితిని పుత్తూరు సమితిగా బైఫర్‌కేట్ చేసినా తరువాత ఏ నియోజకవర్గము యొక్క గ్రామాలు పుత్తూరు సమితిలో ఉన్నాయి ? నగరి నియోజకవర్గానివా, పుత్తూరు నియోజకవర్గానివా ? దానికి సూటిగా సమాధానం చెప్పి అదే న్యాయం అయితే పుత్తూరు నియోజకవర్గం గ్రామ పంచాయితిలే ఎక్కువభాగం పుత్తూరు సమితిలో ఉన్నట్లయితే పుత్తూరు శాసనసభ్యుడిని పెడతామని కాటగారికల్ ఎస్యూరెన్స్ సరిపోతుందిగదా?

మిస్టర్ స్పీకర్ :— బైఫర్‌కేషన్ నెల రోజులలోపల కంప్లీట్ అవుతుంది. అప్పుడు రికాన్‌స్టిట్యూట్ చేస్తామని చెపుతున్నారు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— నేను క్లియర్‌గా చెప్పినాను. రాష్ట్రంలో వేరే సమితులలో ఏ ప్రొసీజర్ ఎడాప్టుచేశామో ఆ ప్రొసీజర్ ఇక్కడ కూడ ఎడాప్టు చేస్తాము.

శ్రీ గౌతు లచ్చన్న :— నగరి బైఫర్‌కేషన్ అయిన తరువాత పాత పుత్తూరు సమితి సమావేశాలు జరిపించారా ? లేకపోతే జరిపించే ఆలోచన వున్నదా ? జరిపించదలచుకొన్నారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి : ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర లేదు.

Mr, Speaker,– Clarifications were already given for all the points, The Hon'ble Minister says that within a short period ratification will come,

శ్రీ కె. బి, సిద్దయ్య:— విచిత్రంగా చూపబడింది. నాకు అన్యాయం జరిగింది. ఈ శాసనసభ సమావేశం ముగిసే లోపల ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు పుత్తూరు సమితికి పుత్తూరు శాసనసభ్యుడిని వేస్తామని ఒకసుస్పష్టమైన ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి:— నేను యింతవరకు చెప్పాను. రూల్స్ ప్రకారంగా చేస్తాము. పుత్తూరులో చెంగారెడ్డిగారిని చేంజ్ చేసే ప్రశ్న ఏదైతే వున్నదో అది నెల రోజులలో చూస్తాము.

## PAPERS LAID ON THE TABLE

### (1) G.O.Ms. No. 290 HMA and UD (M.A.) dt. 3–3-1979

Sri P.V. Chowdary :—Sir, I beg to lay on the Table:

A copy of the amendments to the A.P. Municipalities (Conduct of Chairman and Vice-Chairman) Rules, 1965 issued in G.O.Ms. No. 290, HMA & UD (MA) dated the 3rd March 1979 and published in the Rules Supplement to Part-I (Issue No. 8) of the A.P. Gazette dated he 15th March, 1979 as required under sub-section (2) of Section 327 of the A.P. Municipalities Act, 1965.

(2) G.O.Ms. No. 151, M.A., dated 2-2.1979

*A copy of the Rules governing the method of recruitment and conditions of services to the posts of Librarians in the Municipal Corporation of Hyderabad issued in G.O.Ms. No. 151 (M.A.) dated 2-2-1979 and published at pages 113-114 of Part-I of the A.P. Gazette issue No. 10 dated 8-9-1979 as required under sub-section 585 of the Hyderabad Municipal Corporations Act, 1955.

(3) Amendments to the Andhra Pradesh Excise (Arrack and Toddy Licences General Conditions) Rules, 1969.

Sri P. Ganga Reddy (Minister for Excise) :—I beg to lay on the Table a copy of the amendments to the Andhra Pradesh Excise (Arrack and Toddy Licences General Conditions) Rules, 1969 issued with the Government Memo No. 3182-T1/74, Revenue (T) Department dated 12-2-1979 and published at pages 80-81 in Rules supplement to Part II in Andhra Pradesh Gazette (issue No 8) dated 22-2-1979 as required under sub-section (4) of 72 of the Andhra Pradesh Excise Act, 1968.

Mr. Speaker : —Papers laid on the Table.

## GOVERNMENT BILLS

### The Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1979.

(Minister for Endowments and Municipal Administration) Sri P.V. Chowdary :—Sir, I beg to move :

That the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1979 taken into consideration.

Mr. Speaker : —Motion moved.

(Mr. Deputy Speaker in the Chair)

10.30 a.m. శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:-- అధ్యక్షా, తమకు తెలుసు మార్చి 27 వ తారీఖు వరకు మనము ఇక్కడ సమావేశంలో ఉన్నాము. మార్చి 30 వ తారీఖుతో స్పెషల్ ఆఫీసరు టరం ఐపోతుందని కూడా తెలుసును. ఐనప్పటికి మార్చి 27 వరకు చీమ కుట్టినట్లు కూర్చుని మూడు రోజుల తరువాత, 30 వ తారీకున ఆర్డినెన్సు పాస్ చేయడం ఏ విధంగా న్యాయం?

We sat in the Assembly until 27th March. You have not initiated any action. On 30th, you passed an Ordinance. Are we here to pass such obnoxious Enactments?

Mr. Speaker —The Ordinance is not obnoxious. But as you say the time factor is there and you may object for the time.

Sri S. Jaipal Reddy: I am also objecting to the contents of the Bill and in the manner in which it was brought in here. పైగా ఇక్కడ ఏమి చెబుతున్నారంటే—18 సంవత్సరాల వయస్సు వచ్చిన వారికి వోటింగు హక్కు ఇచ్చినందువల్ల ఎలక్టోరల్ రోల్సు రివిజను చేయవలసి వచ్చింది. ఆ పని పూర్తి కానందున ఇది తీసుకువస్తున్నాం అన్నారు. అంతకు పూర్వం ఎలక్టోరల్ రోల్సు పని పూర్తి అయినది, ఏప్రిలు, మే నెలల్లో ఎన్నికలు జరుపుతామని చెప్పారు. ఇక్కడ ఆబ్జెక్ట్స్—రీజన్స్‌లో ఏమి చెప్పారో చూడండి-

"Pursuant to this, enumeration of persons of and above 18 years of age has been completed and the preparation of electoral rolls has been taken up and the work is in progress". As it was not possible to complete the work the Special Officer team was extended. ఇది ఇదివరకు చెప్పిన మాట. మానిప్యులేటెడ్ ప్రిటెక్స్ట్ తప్ప మరేమీ కాదు. ఈ స్పెషల్ ఆఫీసరుపై ప్రభుత్వానికి ఇంత స్పెషల్ లవ్ ఎందుకో తెలియదు.

(డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

1969 లో తెలంగాణా ఉద్యమం జరిగినప్పుడు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను ఎన్నికలు జరపకుండా స్పెషల్ ఆఫీసరును అప్పాయింట్ చేస్తే there was much uproar. ఆయన ముఖ్యమంత్రి ఐన తరువాత ఒకటిన్నర సంవత్సరాలైనప్పటికి ఇంతవరకు ఎన్నికలు జరుపలేదు. ఒక సంవత్సరం పోస్టుపోన్ చేస్తున్నారు. అప్పుడు కూడా అవుతాయని నమ్మకం లేదు. ఈ విధంగా ఎందుకు చేయవలసి వచ్చిందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.వి. చౌదరి:—అధ్యక్షా, ఎన్నికలు వాయిదా వేయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదు. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా చేయాలనే అభిప్రాయంతో ఉన్నాము. ఇదివరకు లేనివి మనం కొన్ని ఏర్పాటు చేసుకోవలసి వచ్చింది, వోటింగు వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం వల్ల ఎలక్టోరల్ రోల్సు తిరిగి తయారు చేయించవలసి వచ్చింది. అందుకు కొంత ఆలస్యం జరుగుతున్నది.

Sri S Jaipal Reddy:—I am challenging, Sir. He is deliberately misleading the House. నేను ఛాలెంజి చేస్తున్నాను. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు సంబంధించి ఎలక్టోరల్ రోల్సు మొత్తం కంప్లీటైనవి. ఏప్రిలు, మే నెలల్లో ఎన్నికలు జరుపుతామని వారే చెప్పారు. ఇప్పుడు మంత్రిగారు చెప్పేది కంప్లీట్ అన్‌ట్రూత్—

శ్రీ పి.వి. చౌదరి:—ఈ విధంగా ఇంటర్‌ఫియర్ కావడం మంచిది కాదు.

Mr. Deputy Speaker: You cannot expect the reply from the Minister as you please over ach and every thing. Let him complete.

(శ్రీ) పి.వి. చౌదరి:— అన్ని విషయాలు విపులంగా చెప్పి తలచినప్పుడు. మధ్య మధ్యలో అభ్యంతరాలు చెప్పడం సబబు కాదు ఎన్నికలు జరిపే అవకాశం లేనప్పుడు స్పెషల్ ఆఫీసరు టరం పెంచుతూ ఆర్డినెన్సు జారీ చేయవలసి వచ్చింది. దాని ఫలితంగా ఈ బిల్లు వచ్చింది.

(శ్రీ) యస్. జయపాల్ రెడ్డి :— 15 మార్చి వరకు సమావేశంలో ఉన్నారు కదా, 30వ తారీఖున స్పెషల్ ఆఫీసరు టరం అయిపోతున్నదని తెలుసు సమావేశంలో తీసుకురాకుండా పూర్తి అయ్యేవరకు ఊరుకుని మూడు రోజుల తరువాత ఆర్డినెన్సు ఎందుకు తెచ్చారు?

(శ్రీ) పి.వి. చౌదరి:—అదనంగా నేను చెప్పేది ఏమి లేదు.

(శ్రీ) ఎస్. జయపాల్ రెడ్డి :—ఇది చాలా అన్యాయం.

We have raised certain points. He is not replying to our points. We seek your protection, Sir.

Mr. deputy Speaker:--He gave his reply.

(శ్రీ) ఎస్. జయపాల్ రెడ్డి. 27 వరకు శాసన సభ సమావేశం ఉండగా బిల్లు తీసుకు రాకుండా ఊరుకుని 30వ తారీఖుతో స్పెషల్ ఆఫీసరు టరం అయిపోతున్నదని తెలిసి కూడా ఊరుకుని, సమావేశం అయిపోయిన తరువాత 30వ తారీఖున ఆర్డినెన్సు తెచ్చారు ఎలక్టోరల్ రోల్సు కంప్లీట్ కాకపోతే ఫ్రెష్ ఎలక్షన్లు జరుపలేమని ఏ విధంగా చెప్పారు?

I am prepared to prove that the Electoral Rolls were completed by January, 1979. You my kindly appreciate my point, Sir.

Mr. Deputy Speaker:—Expecting that the Electoral Rolls would be completed they might have announced.

(శ్రీ) యస్. జైపాల్ రెడ్డి:—అప్పటికి ఎలక్టోరల్ రోల్స్ డివిజన్ కి యిచ్చిన డేట్స్ అయిపోయినాయి. అప్పీల్ డేట్స్ అయిపోయినాయి. టైమ్ అయిన తరువాత ఆర్డినెన్స్ చేశారు ఆయనహౌస్ ని మిస్ లీడ్ చేస్తున్నారు.

Mr. Deputy Speaker:--Let me also make it clear. one point, I also fully share your views What was the necessity for them to keep quiet all these days upto 30th March, 1979? They might have come before the House well in advance for the extension of the term of the Special Officer. The House sat upto 27th March, 1979. Why the Government machinary failed to bring this before the House, I do not know. The term of the Special Officer was expiring by 30th March, 1979. The concerned could have brought this matter before the House instead of going for an Ordinance within 3 days time. I do not under stand what was the Office doing all these days.

Sri S. Jaipal Reddy:-We are happy that the Chair has apprecia-ted our point, Let the Minister reply, Sir.

Mr. Deputy Speaker:-What is that he can say? He has taken up the portfolio very recently. What is that he can do?

Now the question is .

శ్రీ పి.వి. చౌదరి:—ప్రభుత్వం సమాగ్రతం లెస్సం చేయలేదని మనవి చేశాను. ఎలక్టోరల్ రోల్స్ ప్రింటింగ్ ప్రోగ్రెస్‌లో వుండడంవల్ల టైమ్స్ ఎక్స్‌టెండ్ చేయకుండా చేయాలనేది ప్రభుత్వం అభిప్రాయం. అది స్వీకృతం కాని సందర్భంలో ఆర్డినెన్స్ ఇవ్వవలసి వచ్చింది. అంతకంటె యింకొక అభిప్రాయం ప్రభుత్వానికి లేదు.

(Interruptions)

Mr. Deputy Speaker: - I am not going to allow anybody to speak.

Sri S. Jaipal Reddy :—We are going to table a privilege motion.

Mr, Deputy Speaker : You are entitled to do so.

శ్రీ యన్. నరసింహారెడ్డి (ముషీరాబాద్) : —మంత్రిగారు హౌస్‌ని మిస్‌లీడ్ చేస్తున్నారు. ఓటర్లలో లిస్టులు ప్రింట్ అయినాయి ఎన్నికలు పెట్టండి.

శ్రీ పి.వి చౌదరి :— మిస్ లీడ్ చేయవలసిన అవసరం లేదు. అనవసరంగా ఆ విధంగా మాట్లాడకూడదు.

శ్రీ యస్. అమరనాథ రెడ్డి :—ఎందుకు ఎలక్షన్స్ పోస్టుపోన్ చేయవలసి వచ్చింది రీజన్స్ మెన్షన్ చేశారు. It is already mentioned in the stat ment of objects and reasons. It is very clear

Sri S. Jaipal Reddy :—It is very clear and categorical in its false-hood. ఎలక్టోరల్ రోల్స్ రివిజన్ పూర్తి కానందుకు అన్నారు. నరసింహారెడ్డిగారు సిటీ సభ్యులు. మీరు కూడ సిటీనుంచి వచ్చారు. రివిజన్ పూర్తి అయింది. ఓటర్స్ లిస్టు ప్రింట్ అయినాయి

శ్రీ పి. శ్రీరామమూర్తి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. బిల్లు చర్చకు వచ్చింది: బిల్లును మంత్రిగారు ప్రెజంట్ చేశారు. 27 మార్చినాడు అసెంబ్లీ వుండగా మార్చి 30 నాడు ఆర్డినెన్స్ ఎందుకు యిష్యూ చేశారని అడుగుతున్నారు. బిల్లును ప్రెజంట్ చేసినతరువాత బిల్‌పైన చర్చ జరగాలి కాని బిల్ చర్చకు రాకుండా మంత్రిగారు ఆ పాయింట్లకు సమాధానం చెప్పడం న్యాయం కాదు

Mr. Deputy Speaker :—It is already introduced in this House. It is at the stage of consideration. Certainly a Member can raise any objection and the Minister is entitled to reply There is no point of order.

شری سلطان صلاح الدین اویسی (چار مینار) :- جناب اسپیکر صاحب منسٹر صاحب جو کچھ کہہ رہے ہیں وہ صحیح نہیں ہے میں سمجھتا ہوں کہ اپوزیشن کے ممبروں نے جو پائنٹ اٹھایا ہے اوسکو قبول کرلینا چاہئے - ورنہ آپ خود غلط حالات میں پھنس جائینگے - آپ کو معلوم ہونا چاہئے کہ ووٹرس لسٹ مکمل ہوچکی ہے اور اگر آپ چاہیں تو میں وہ ووٹرس لسٹ کے آپ سامنے رکھ سکتا ہوں - اگر آپ عوام

کو خواہ مخواہ غلط فہمی میں رکھینگے تو آپ خود پھنس جائنگے - پھر اوس وقت آپ کے بازو جو منسٹر صاحب صاحب بیٹھے ہوئے ہیں وہ بھی آپ کی کوئی مدد نہیں کرسکینگے - آپ غور کریں کہ پچھلے دس برس سے انتخابات نہ کروانے کے لئے کوئی نہ کوئی بہانہ بنایا جاتا رہا - اور الکشن ملتوی کئے جاتے رہے ہیں اس اسمبلی میں جو ممبرس بیٹھے ہیں ان سے پوچھنا چاہتا ہوں کہ اگر آندھرا پردیش میں دس برس تک صدر راج نافذ ہو تو کیا آپ اس بات کو برداشت کرسکینگے - کیا صدر راج کے نفاذ کے خلاف ایم ایل ایز آواز بلند نہیں کرینگے - جب حیدرآباد میں گزشتہ دس برس سے اسپیشل آفیسر کا راج ہے تو وہاں آپ جمہوریت کی بات کیوں نہیں کرتے - اب حالات یہ ہیں اولڈ سٹی کے ایم ایل ایز بھی اس بات سے واقف ہیں کہ وہاں کوئی اسپیشل آفیسر کام کرنے کےلئے تیار نہیں ہے - جو اسپیشل آفیسر ہوئے وہ رخصت لے لئے ہیں جب انکو دوبارہ طلب کیا گیا تو وہ رخصت بڑھالئے - اسپیشل آفیسر وہاں کام کرنا نہیں چاہتے - آپ اسکے اڈمنسٹریشن کو اپنے اختیار میں رکھنا چاہتے ہیں - اور الکشن کروانا نہیں چاہتے - اس لئے میں یہ کہونگا کہ وہاں فوری الکشن کروائے جائیں - سٹی کی جو حالت ہے وہ آپ کے سامنے ہے - پرانے شہر کے عوام تکالیف اور مشکلات کا سامنا کررہے ہیں وہ بیان سے باہر ہے - وہاں نہ نل ہیں نہ روشنی ہے نہ سمنٹ روڈز ہیں اور آپ یہاں بیٹھے ہوئے عوام کو تکالیف میں مبتلا کررہے ہیں - خصوصا وہاں کے چیف انجنیر کی کارکردگی قابل اعتراض ہے - جسکے تعلق سے ادوائزری بورڈ میں بھی کہا گیا تھا کہ جب تک چیف انجنیر کو وہاں سے نہیں ہٹایا جائیگا کام نہیں ہوگا - لاکھوں روپیہ رشوت کھارہے ہیں - جناب ڈپٹی اسپیکر صاحب آپ بھی سٹی کے ہیں اور آپ بھی دیکھ رہے ہیں اور یہاں کے ایم ایل ایز بھی دیکھ رہے ہیں کہ ہمارے حلقوں کی کیا حالت ہے - گزشتہ سال دو کروڑ روپیہ اس علاقے کی ترقی کےلئے رکھے گئے تھے لیکن صرف ۱۰ فیصد کام ہوا - اور باقی رقم واپس کردیگئی - محض اس چیف انجنیر کی نااہلی کی وجہ سے اتنی رقم لیاپس ہوگئی ہے - معلوم نہیں کیا ہونے والا ہے وہاں کے اڈمنسٹریشن کی ایک مثال دیتا ہوں کہ دو برس پہلے چیف منسٹر نے اس حلقہ کا دورہ کیا تھا - وہاں ایک موری بہت خراب حالت میں تھی چیف منسٹر نے اوس وقت حکم دیا تھا کہ اس موری کو جلدھی بنادیا جائے - لیکن آج تک موری بند نہیں کیگئی - آپ اندازہ کیجئے کہ اس کارپوریشن کے اڈمنسٹریشن کا کیا حال ہے - اسکے باوجود اڈمنسٹریشن سدھارتے ہیں نہ وہاں الکشن کرواتے ہیں - وہاں لوگ اپنے ساری عمر گزار دیتے ہیں لیکن ان کا تبادلہ نہیں کیا جاتا - وہ لوگ تو صاف طور پر یہی کہتے ہیں کہ ہم یہاں سے وظیفہ لیکر ہٹینگے - رشوت خوری عام ہے سڑکوں کی تنگی کی وجہ سے جگہ جگہ ٹریفک جام ہوجاتی ہے - اس لئے میں چاہونگا کہ فوری ہی الکشن کروائے جائیں - بہانہ بازی نہ کیجئے -

శ్రీ సి. జంగారెడ్డి :- అధ్యక్షా, మనము గత బడ్జెటు సమావేశములోని చర్చల గురించి ఆలోచించుకుంటే మంత్రిగారు ఏ విధంగా x x x x అనిచెప్పారో తెలుస్తుంది

శ్రీ పి.వి. చౌదరి :—అధ్యక్షా, x x x x అనే దానిని వారు విత్‌డ్రా చేసుకోవాలి.

Mr. Deputy Speaker :—No question of withdrawing, it will be expunged,

శ్రీ ఎస్. నరసింహారెడ్డి :—ఓటర్ల లిస్టు ప్రింటు అయిపోలేదని కాలేదని చెబితే తప్పుడు సమాధానం కాదా ? 10-50 a.m.

మిస్టరు డిప్యూటీ స్పీకరు : —తప్పుడు సమాధానం చెబితే దానికి ఎన్నో దార్లు వున్నవి.

శ్రీ సి. జంగారెడ్డి :—క్రితంసారి బడ్జెటు సమావేశం జరిగినప్పుడు పంచాయతీ ఎన్నికలు వుండవు, మార్చి గాని మే లో గాని వుంటాయి అనుకున్నాము. బడ్జెటు సమావేశం జరిగినప్పుడు ఉగాది పండుగ వచ్చింది 27 నాడు సమావేశము ముగించుకొని మనమంతా ఇండ్లకు పోయాము. ఏప్రిల్ లో గాని మే లో గాని ఎన్నికలు జరుగుతాయని మనము ప్రోగ్రాం వేసుకున్నాం. బడ్జెటు సమావేశాల చర్చల సారాంశం ప్రకారముగా తప్పకుండా మునిసిపల్, పంచాయతీల ఎన్నికలు జరుగుతాయని మనమంతా పాల్గొంటామనే వుద్దేశంలో పోయాము. అప్పటికి ఓటర్ల లిస్టు సిద్ధం అయింది. బ్యాలెటు పేపర్లు సిద్ధం అయినవి. బ్యాలెట్ పేపర్సులో కొన్ని అవకతవకలు జరిగాయని కాల్ ఎటెన్షన్ వచ్చినప్పుడు పంచాయతీరాజ్ మినిష్టరుగారు నేము కోఆపరేటివ్ ఎన్నికలకు వుపయోగించుకుంటాము, దుర్వినియోగం జరుగలేదన్నారు. ఓటర్ల లిస్టు తయారు అయి ఎన్నికలు జరుగుతాయని పోయినప్పుడు హైకోర్టులో ఎవరో కేసు వేశారనే నెపముతో గ్రామ పంచాయతీల ఎన్నికలను మునిసిపల్ ఎన్నికలను వాయిదా వేయడం జరిగింది. కేవలం రాజకీయ కారణాలవల్ల ఎన్నికలను వాయిదా వేశారు తప్ప వేరే ఓటర్ల లిస్టు తయారు కాలేదని కాబట్టి వాయిదా వేశామని చెప్పడం సత్యదూరమైనటువంటి విషయం. అది ప్రివిలేజ్ మోషను తెచ్చినప్పుడు స్పష్టంగా కనబడుతుంది. 27 వ తేదీ వరకు ఎన్నికలు జరుగుతాయని తెలుసు. ఈ ఆర్డినెన్సు ఎందుకు? బిల్లు ఎందుకు? స్పెషల్ ఆఫీసర్సు టర్మ్ మార్చాలనే వుద్దేశముతో వారు ఆ సమావేశములో బిల్లు తీసుకురాలేదు ఎప్పుడైతే వారి అభిప్రాయం మారి కేబినెట్ డిసిషను మరునాడు వచ్చేసరికి 30 వ తేదీన యీ ఆర్డినెన్సును తెచ్చారు. మూడు రోజుల తరువాత ఒకరకాల ఆర్డినెన్సును తీసుకువచ్చి అసెంబ్లీని రొటిన్‌డ్ సభగా మంత్రిమండలి తయారు చేయడం పట్ల చాలా విచారాన్ని ప్రకటిస్తున్నాను. మునిసిపాలిటీలకు సంబంధించి 18 సంవత్సరాలని వారి ఆబ్జక్ట్ అండ్ రీజన్స్‌లో చెప్పారు. పోయిన సెషన్‌లోనే డిసైడ్ చేశాము. అవి అన్నీ కంప్లీటు అయిన తరువాత ఆర్డినెన్సుమ మూడు రోజుల

x x x x Expunged as ordered by the Chair.

తరువాత తీసుకురావడం అన్యాయం. ఈ అక్రమ విధానాలకు స్వస్తి చెప్పాలి. కేవలం మూడు రోజుల తరువాత ఆర్డినెన్సు తీసుకు రావడం సమంజసమైన విషయం కాదు. ఉపాసీగారు చెప్పారు, ఓటర్ల లిస్టు తెస్తే అసలు పస ప్రభుత్వానిది బయటపడుతుందని. కేవలం రాజకీయ దురుద్దేశముతో ఎన్నికలను వాయిదా వేసి యీ బిల్లును తెస్తున్నారు గాబట్టి యీ బిల్లులో వున్న అంశాలను వ్యతిరేకిస్తున్నాను.

*శ్రీ బి. మచ్చేందర్ రావు : -- అధ్యక్షా, స్టేటుమెంటు ఆఫ్ ఆబ్జక్ట్స్ అండ్ రీజన్సులో స్పెషల్ ఆఫీసర్సు టర్మ్‌ను ఎక్స్‌టెండు చేయాలంటున్నారు. ఇప్పటికి దాదాపు 10 సంవత్సరాలు అయింది. ఎక్స్‌టెన్షన్ వల్ల కార్పొరేషనుకు లాభాలు జరగడం లేదనేది అందరికి తెలుసు. సిటీ ఎం.ఎల్.ఎ.గా మీకు తెలుసు. సక్రమమైన పద్ధతులలో పనులు జరగడం లేదు. రోడ్సు రిపేరు చేయడం లేదు, కనస్ట్రక్షను చేయడములో సరైన చర్యలు తీసుకోవడం లేదు. సూపర్విజన్ లేదు. ఒకండరి రోడ్సు వేస్తే సిటీలో రెండు రోజులు వర్షం పడితే రాళ్ళు పైకి తేలాయి. ఎందుకంటే హాట్ ప్యాచ్ మిక్సర్ కార్పొరేషను కొనుమని పెద్ద ఆఫీసరు నిర్ణయం చేసిన తరువాత కొటేషన్సు కాల్ ఫర్ చేసిన తరువాత కూడ కంట్రాక్టర్సుకు యీ పనులు యివ్వడం జరుగుతున్నది; హైర్ చేయడములో వారికి స్వలాభం వుంది. ఆ లాభాన్ని ఉద్యోగులు యింజనీర్లు వుపయోగించుకుంటున్నారు వారు కొనడం లేదు. సిమెంటు రోడ్సు మీద మరమ్మత్తులు సక్రమంగా జరగడం లేదు. అండర్ గ్రౌండు డ్రేనేజ్ ఎలావుందో తమకు తెలుసు. ఏ బస్తీలో చూసినా అడ్మినిస్ట్రేటివ్ డిఫెక్టు వుంది. డ్రైనేజీ సక్రమమైన పద్ధతిలో లేదు. దానికి సూపర్విజన్ లేదు. ఇక వ్యాల్యుయేషను గాని ఎసెస్‌మెంటు గాని సక్రమంగా చేయక వారి యిష్టం వచ్చినట్లుగా ప్రాపర్టీ టాక్స్‌ను వేస్తున్నారు. ఇన్‌ఫ్లుయెన్స్ చేస్తే తక్కువ వేస్తున్నారు. మునిసిపల్ కార్పొరేషనుకు ఎన్నికలు లేవు. ఇష్టంవచ్చినట్లు టాక్స్ వేయడంవల్ల బీదవర్గాల వారు నిమ్మజాతుల వారు బాధపడుతున్నారు, మొదట రెంటల్ వ్యాల్యూనుబట్టి ఫిక్సప్ చేస్తామన్నారు, ఇప్పుడు అట్లా చేయడం లేదు ఓటర్ల లిస్టు తయారు కాలేదని చెబుతున్నారు. కేంద్రప్రభుత్వము పార్లమెంటు ఎన్నికలు నిర్ణయం చేసినప్పుడు ఒక మాసములో ఓటర్ల లిస్టును సక్రమంగా తయారుచేసి యావత్తు భారతదేశములో చేశారు. ఎన్నికలు జరిపారు. కనుక హైదరాబాద్ పట్టణంలో ఓటర్ల లిస్టులో 18 ఏండ్ల వయస్సు గలవారిని నమోదు చేయడములో పెద్దకష్టం కాదు, అది చేశారు కూడ, దానికి అమెండుమెంట్సు తెచ్చారు, కొన్ని యాడ్ చేశారు కొన్ని డిలీట్ చేశారు, ఓటర్ల లిస్టు వుంది, దాని ప్రకారము ఎన్నికలు జరుపుమని మనవి చేస్తున్నాను, ఎన్నికలు లేకపోవడం వల్ల యీ అవకతవకలు జరుగుతున్నాయి. ప్రజలు ఎన్నో యిబ్బందులు పడుతున్నారు, మంచినీటి కొరత తమకు తెలుసు, వాడ వాడలో మంచినీటి కొరత వుంది, సికింద్రాబాదు, హైదరాబాదులలో మంచినీటి కొరత పోవాలంటే మంజీరానుండి వస్తుంది అన్నారు, అది సరిగా జరగడం లేదు, వర్క్‌చార్జ్‌డ్ ఎంప్లాయిస్‌కు డి.ఎ., ఓవర్ టైం సరిగా

యివ్వడం లేదు. అక్టోబరులోనో నవంబరులోనో తప్పకుండా ఎలక్షన్స్ జరిపి ప్రజలకు పౌర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری باقر آغا (یاقوت پورہ) :— جناب اسپیکر صاحب - اسپیشل آفیسر کے عہدہ کی میعاد میں توسیع دینے کے تعلق سے جو بل پیش ہوا ہے اس تعلق سے میں یہ عرض کروں گا کہ اسپیشل آفیسر آئی - اے - ایس آفیسر ہیں لیکن وہ الکشن کا بدل نہیں ہوسکتے - وہ نان ٹکنیکل آدمی ہوتے ہیں اور چیف انجینیر کے مشورے کے محتاج ہوتے ہیں - اور موجودہ چیف انجینیر کرپٹ اور نااہل ہیں - وہ صرف اپنے ہی کام میں مصروف رہتے ہیں اور اڈوائزری بورڈ کے فیصلوں کو روبعمل نہیں لاتے - اڈوائزری بورڈ میں طے کیا گیا کہ سمنٹ روڈز پر ڈامبر نہ ڈالا جائے لیکن اس پر ڈامبر ڈالا جارہا ہے - اڈوائزری بورڈ نے یہ بھی طے کیا تھا کہ گتہ داروں کو اوں اسفالٹ لانے کی اجازت دی جائے لیکن ان کو اجازت نہیں دی جارہی ہے - کارپوریشن کا بجٹ ہے لیکن موجودہ چیف انجینیر اس بجٹ کو خرچ کرنا نہیں چاہتے - سنہ ۷۷ - ۷۸ء کے لئے پرانے شہر کے لئے ایک کروڑ روپیہ کی رقم مختص کی گئی تھی لیکن انہوں نے کافی رقم کو خرچ نہ کرکے اسکو لیاپس کرنے کی کوشش کی -

چیف منسٹر صاحب نے ایک میٹنگ اس سلسلہ میں بلائی تھی اور اس میں اعلان کیا تھا کہ جو رقم بچ گئی ہے اسکو آنے والے سال میں خرچ کیا جائیگا - لیکن اس کے باوجود ۵۰ فیصد کام بھی نہ ہوسکا - اس رقم کو خرچ کرنے کی سارے سٹی کے ایم ایل ایز نے مانگ کی تھی لیکن چیف انجینیر کا منشا اس رقم کو خرچ کرنے کا نہیں تھا - وہ رقم خرچ نہیں کی گئی - میں یہ چاہوں گا کہ ان کا تبادلہ کیا جانا چاہئے - یہ جو میونسپالٹی کے چیف انجینیر رامانند صاحب ہیں انکو کارپوریشن سے کافی فائدہ پہنچ رہا ہے - دوسری طرف شہر کی حالت یہ ہے کہ نہ صرف موریوں سے پانی بہ رہا ہے بلکہ دو تین دن کی بارش میں یہ خدشہ ہوگیا ہے کہ کہیں موریوں کا پانی گھروں میں داخل نہ ہوجائے - چونکہ اسپیشل آفیسر لمبی رخصت پر ہیں اس لئے چیف انجینیر اس مسئلہ کو حل کرنا نہیں چاہتے - چونکہ چیف انجینیر غلط کام کررہے ہیں اس لئے اسپیشل آفیسر تبادلہ چاہتے ہیں -

శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా, ఏదైనా ఒక విషయం మళ్ళీ మేము 11-00 a.m.
స్పష్టం చేయకతప్పదు. భారత రాజ్యాంగ చట్టంలో ఒక డెమోక్రటిక్ సెటప్‌లో జుడీషియర్, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్-ఈ మూడు సమానమైనటువంటివి. ఈ మూడింటిలో ఒకదానికొకటి అతిక్రమించి చేయడం మంచిదికాదు. మేము ఇది వరకు చాలాసార్లు మనవిచేసాము. శాసనసభకు నేరుగా బిల్లును తీసుకొని రాకుండా ఆర్డినెన్సుల ద్వారా కార్యక్రమాలు అమలు చేయడం అనేది లెజిస్లేచరును ఎగ్జిక్యూటివ్ నెగ్లెక్టు చేస్తున్నది. లెజిస్లేచరుయొక్క పవర్సును హరిస్తున్నది.

దాదాపు ఎక్జిక్యూటివ్‌లో నిరంకుశ ధోరణులు చాలా బలంగా బలపడుతున్నాయి. దీనిని నిరశిస్తున్నాము. ఇదివరకు అనేకమంది గౌరవ స్పీకర్లు ఇచ్చిన ఆజ్ఞలను అనుసరించి అకముగు ఆర్డినెన్సులు ప్రవేశపెట్టకూడదా ఉండాలని మళ్ళీ ఒకసారి కోరుతున్నాను. ఎన్నికల గురించి చెప్పే సాకులన్నీ తాడిచెట్టు ఎందుకు ఎక్కావంటే దూడ కోసం అన్నట్టు ఉన్నాయి. వారిలో వారికి ఉన్నటువంటి రాజకీయ గ్రూపుల కారణంగా వల్ల ఒకరికొకరు వెన్నుపోట్లు పొడుచుకునే ప్రమాదాలు ఉన్నాయనో లేక ఇతరకేమి దృష్టితో చేసుకున్నారో కాని రాజకీయ కారణాలే కాని ఇతర కొంత కారణం కానేకాదు వర్షాలు ఉన్నప్పుడు గ్రామాలలో పంచాయతీ ఎన్నికలు జరపడం ఇబ్బంది అవుతుందే కాని హైదరాబాద్ లాంటి పట్టణాలలో కాని ఇతర మునిసిపాలిటీ లో కాని జరపడానికి ఏమి ఇబ్బంది ఉంటుంది కాబట్టి జూలై లో కాని ఆగస్టులో కాని జరుపుతామనే మంత్రిగారు హామీ ఇవ్వాలని మనవిచేస్తున్నాను హైదరాబాద్ పట్టణానికి సంబంధించి పేద ప్రజల సమస్యలు అనేక ఉన్నాయి ఇదివరకు అనేకమంది గౌరవ సభ్యులు చెప్పారు. నేను ముఖ్యంగా కొన్ని విషయాలు చెబుతాను. అనేకమంది పేద ప్రజలు ఇళ్ళు లేకుండా మునిసిపల్ స్థలాలలో ఇతర భూస్వాముల స్థలాలలో ఖాళీగా ఉన్నటువంటి ఇతర స్థలాలలో ఇళ్ళు వేసుకొని ఉన్నారు. మా పట్టణ అభివృద్ధి నిమిత్తం అవసరమైన ప్రదేశాలు ఉంటే లేక చట్టరీత్యా వారు అక్కడ ఉండడం వల్ల ఇతర ఇబ్బందులు ఉంటే వారికి ఎక్కడైనా వసతి కల్పించాలని మనవిచేస్తున్నాను. వారిని వేధింపు చేయవద్దు మాకున్నటువంటి సమాచారాన్ని బట్టి 1 1/2 లక్షల కుటుంబాలు ఆ విధంగా జంటనగరాలలో నివశిస్తున్నారు. వారి ఎడల ప్రత్యేకమైన సానుభూతి చూపాలని మనవిచేస్తున్నాను కొంత మంది ధనికులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొంటున్నారు. ఆక్రమించుకొని ఈ రోజున అమ్ముకొంటున్నారు. చదరపు గజం 100, 150 రూపాయల చొప్పున బహిరంగంగా అమ్ముకొంటున్నారు. దానిని గురించి పట్టించుకునే దిక్కులేదు. పేదవాళ్ళు వేసుకున్న ఇళ్ళను తొలగించడం మంచిది కాదని మనవి చేస్తున్నాను ఎక్కడ చూసినా సందులలో, గొందులలో రోడ్లు బాగుండలేదు. పెద్ద పెద్ద త్రోవలు బాగానే ఉంటున్నాయి సందులు, గొందులు చాలా మురికి కూపాలు అయిపోతున్నాయి. హైదరాబాద్ నగరానికి ఇదివరకు ఉన్న పేరు, ప్రతిష్ట పోతున్నాయి. పట్టి మురికికూపంగా తయారౌతున్నది దాని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటిని అభివృద్ధి పరచడానికి పూనుకోవాలి. పేద ప్రజలకు కావలసింది మంచినీటి వసతి, రోడ్ల వసతి, లైట్ల వసతి. మెయిన్ బజారులో రాత్రిపూట లైట్లు ఉండడంలేదు. సందు గొందులలో వాటిని గురించి అడిగే దిక్కు లేదు. కాబట్టి వీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈనాడు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో బిచ్చగాళ్ళు విపరీతంగా పెరిగిపోతున్నారు. ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగు యాక్టు ఉంది అయినా బాగా పెరిగిపోతున్నారు. రైలు దిగినా, హోటల్‌కు వెళ్ళినా—ఎక్కడకు వెళ్ళినా ఈ బిచ్చగాళ్ల బెడద చాలా ఉంది. వారికి ప్రత్యా

మ్నాయంగా ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఉంది. కుష్టురోగుల విషయం మరీ ప్రమాదంగా తయారౌతున్నది. వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది. దానిలో అంటువ్యాధి పెరిగే అవకాశం ఉంది. ఏ కుష్టురోగి వీధులలో కనుపించ కుండా వారిని ఏ శానిటోరియంలోనైనా, ఎక్కడైనా వేసి అంటువ్యాధులు ప్రబలకుండా చేయడం మంచిది. మునిసిపల్ వ్యవహారాలలో అనేక విషయాలు నా దృష్టికి వస్తున్నాయి. అచ్చట తీవ్రమైన లంచగొండితనం విస్తరించిపోతున్నది. ఏ చిన్న పనికి పోయినా అన్ని సెక్షనులలో ఈ లంచగొండితనం పెరిగిపోయింది. ఇది చాలా ప్రమాదం. దీనిని అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా మునిసిపల్ వర్కర్సుయొక్క డిమాండ్సు ఉన్నాయి. వాటికోసం వారు చాలా కాలంనుంచి ఆందోళన చేస్తున్నారు. కొన్నింటిమీద ఒప్పందాలు జరిగాయి. జరిగిన ఒప్పందాలుకూడా అమలు జరగడంలేదు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—ఆర్డినెన్సు అనేది ఒక ఎమర్జెంటు పీస్ ఆఫ్ లెజిస్లేషను. ప్రజానీకానికి ఒక అత్యవసర పని చేయవలసి వచ్చినప్పుడు లేక దేశానికి ఏమైనా ప్రమాదం ఏర్పడినప్పుడు ఎమర్జెన్సీ అనే పేరుతో ముందు ఆర్డినెన్సు తీసుకొని రావడం కద్దు. ఇక్కడ ఈ ఆర్డినెన్సు ఎందుకు తీసుకొనివచ్చారు ? మేము ముందుగా ఎలక్షనులు జరిపి ప్రజలయొక్క ప్రయోజనాలు కాపాడతామని తీసుకొనివస్తే అందరం సంతోషించేవారం. కాని అలాగ చేయలేదు. మేము వీటిని 1980 వ సంవత్సరానికి వాయిదా వేస్తున్నామని ఆర్డినెన్సు తీసుకొని రావడ మనేది అసలు ఆర్డినెన్సుయొక్క స్పిరిట్‌కి విరుద్ధమని మనవి చేస్తున్నాను. దీనిని దేనికయినా ఉపయోగించుకునే పద్ధతికి ఈ రూలింగు పార్టీ తయారయిందా అనే అనుమానం ప్రజానీకానికి వస్తుంది. ఆర్డినెన్సు అనేదానిని ఎప్పుడు, ఎట్లాగ తీసుకొని రావాలనే విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలి. కాన్‌స్టిట్యూషన్ 213 చూడండి. అందులో ప్రజా ప్రయోజనానికి—రాష్ట్రానికి, దేశానికి ఏమైనా ప్రమాదం వస్తే తీసుకొని రావాలని వుంది. కాని ఇక్కడ ఏమి వచ్చింది ? ఏమీ లేదు. కాని రాజ్యాంగం 213 లో పేర్కొనబడినదానికి విరుద్ధంగా ఈ ఆర్డినెన్సును తీసుకొనిరాబడింది మనవారికి డెమోక్రసీలో నమ్మకం వుంది డెమోక్రసీ అంటె ఏమిటి ? డెమోక్రసీకి 3 అంగాలు వున్నాయి. లెజిస్లేచరు, ఎగ్జిక్యూటివ్, జుడిషియరీ. ఇక్కడ అంతవరకు లెజిస్లేచరు వుంటే దానిని వాయిదా వేసి ఆ తరువాత వెంటనే వారం రోజులలో ఆర్డినెన్సు తీసుకొని రావడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ పవరును లెజిస్లేచర్ పైన ప్రయోగించడం కాదా ? ఎప్పటికయినా పరిపాలనలో డెమోక్రసీ మనాలి అంటే ఈ అంగాలను అతిక్రమించ కూడదు లెజిస్లేచరు పయిన ఎగ్జిక్యూటివ్ పవరును ఎక్సరసైజు చేయడమనేది ఏ పరిస్థితిలోను డెమోక్రసీకి క్షేమం కాదని మనవి చేస్తున్నాను. ఎన్‌క్రోచ్ కావడమే అని మరొక సారి ప్రభుత్వానికి తెలియజేయవలసిన సమస్య ఇప్పుడు ఉన్నదని ఆ విధంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇకపోతే అసలు ప్రజాస్వామ్యం మనాలి. నీకు స్థానిక సంస్థలు ఎన్నికలు లేకుండా మున్సిపాలిటీ ఎన్నికలు లేకుండా నీవు ఈ ప్రజా స్వామ్యాన్ని ఏ విధంగా బలపరచగలవు? మనం

10-10 a.m. అంటున్నాము డిమోక్రసీ డీప్ సీటెడ్ అని. అది డీప్ సీటెడ్ అండ్ డీప్ రూటెడ్ కూడా కావాలి. అయితే ఎలా? నీకు గ్రాస్ లెవెలులో ఉన్నటువంటి, గ్రామ సీమలలో అట్లనే పట్టణాలలో ఉన్నటువంటి ఈ ప్రజా సంస్థలకు మీరు ఎలక్షన్స్ జరపకుండా వీటిని మీరు పటుతరముగా చేయకుండా ఎలా ఈ డిమోక్రసీని డీప్ సీటెడ్ గాను, డీప్ రూటెడ్ గాను చేయగలరు? అంతేకాదు పది సంవత్సరాలుగా మీరు ఎలక్షన్స్ జరపకపోతే, ప్రజలలో ఉన్న అభిప్రాయాన్ని మీరు ఒకసారి చూడండి. ఎలక్షన్సు జరుగుతారా అన్న మీమాంస జరుపుతారా అన్న అవిశ్వాసం వచ్చింది. ఈ ప్రజల యొక్క విశ్వాసం మనం చూరగొనాలి. ప్రజలు, ఈ రోజున ఎలక్షన్సు జరుపుతారా జరుపరా అన్న సందేహంలో ఉన్నారు అంటే ఇది డిమోక్రసీకి చాలా ప్రమాదం అని మనవి చేస్తున్నాను. అట్లనే దీర్ఘ కాలంగా మీరు ఎలక్షను జరపకపోతే ప్రజలకు ఎలక్షన్లమీద ఉన్న విశ్వాసం పోయే పరిస్థితి ఉన్నదని మనవి చేస్తున్నాను. అందువల్ల తప్పనిసరిగా ఈ ప్రజాస్వామ్యాన్ని కాపాడే దృష్టితో మున్సిపాలిటీ ఎలక్షన్సు పోస్టుపోను చేయకుండా వెనువెంటనే వాటిని జరుపుతామని చెప్పాలి. అధ్యక్షా, ఎలక్షన్సు జరిపేదానికి మీకు ఏదైనా అభ్యంతరం ఉందా? లేదు. మనకు కావలసిన ఓటర్లు లిస్టు ఉన్నది. మీరు చెప్పినది ఏదో 10 సంవత్సరాల ఓటర్లను కూడా రిబ్బాయి అంతా ఎన్యూమరేటు చేశారు. అన్ని కార్యక్రమాలు జరిగిపోయిన తరువాత దీనిని వాయిదా వేయడం అంటే ఏదో రాజకీయ దురుద్దేశము ఉన్నది అని ప్రజలు భావిస్తే తప్పా? దీనిని ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అంతే కాదు స్లం డ్వెలర్సు ఉన్నారు. పట్టణాలలో వారి పరిస్థితి చెప్పడానికి వీలు లేదు. వారు పోయి ఆఫీసరుకి చెప్పితే చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లు అవుతుంది తప్ప ఆ సమస్యలు ఏమైనా పరిష్కారం అవుతాయా? అదే ఎన్నుకోబడ్డ మున్సిపల్ కౌన్సిలర్ ఉంటే వెంటనే అతని దగ్గరకు పోతారు, పోయి చెపుతారు. అయ్యా, నాకు కుళాయి సరిగా రాలేదు, మరుగు దొడ్డి సరిగా లేదు, అక్కడ ఉన్నటువంటి డ్రయినేజి సరిగా లేదు అని అది వాసన కొడుతున్నది, కూరగాయలమార్కెట్ సరిగా లేదు అని అన్ని విషయాలు చెప్పుకునేదానికి వారికి వీలుగా ఉంటుంది తరువాత నెలసరి జరిగేటటువంటి మీటింగులలో ఇది పరిష్కారం చేసేదానికి వీలుగా ఉండేది. అట్లాంటిది జరగడానికి వీలు లేకుండా పోయింది. మొన్ననే పేదవారు వేసిన గుడిశలు పీకివేశారు అదే మున్సిపల్ కార్పొరేషను ఉంటే వీలు గలదా? పేదవారికి అన్యాయం జరిగేదా? జరగదు. ఆల్టర్నేటివ్ స్థలాలు ఇచ్చిన తరువాతనే తీసివేసి ఉండే వారు అట్లానే ఒకచోట దాదాపు 60 గుడిశలు పీకివేశారు. ఇంకొక చోట 150 మందిని తీసివేశారు. ఇప్పుడు 61, 511 మంది ప్రయివేటు స్థలాలు ఆక్రమించుకొని ఉన్నారు. వారికి హోంస్టెడ్ ఏక్టును అప్లయి చేసి వారికి పట్టాలు ఇస్తే ఈ ఆక్రమణ అనే దృష్టి ఉండదు కదా. అని వారి దృష్టికి తీసుకువచ్చాము ఇట్లనే అయా ప్రాంతాలలో ఉన్నటువంటి వ్యవహారాలు అన్ని తుణ్ణంగా పరిష్కారం అయ్యేదానికి తప్పనిసరిగా ఎన్నికలు అవసరం. ప్రజాస్వామ్యం మీరు దృష్టిలో పెట్టుకోండి. మాటలు చెబితే ప్రజాస్వామ్యానికి న్యాయం చేకుర్చినవారు కాదు. మీరు రాబోయే కార్యక్రమాన్ని

జరిపి ఎలక్షన్సు వెంటనే జరిపి ప్రజాస్వామ్యంలో ఆసక్తిని వెల్లడించండి అని మరొకసారి ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను.

شری امان اللہ خاں (چندرائن گٹہ) :- جناب اسپیکر صاحب - اسپیشل آفیسر صاحب کی میعاد بڑھانے کے لئے جو بل پیش کیا جارہا ہے میں اسکی سخت مخالفت کرتا ہوں - اسلئے کہ ہندوستان کی جمہوری تاریخ میں کہیں بھی کوئی ایسی مثال نہیں ملتی جہاں سنہ ١٩٦٤ع سے اب تک بلدی انتخابات نہ ہوئے ہوں - سنہ ١٩٦٨ع کے بعد کارپوریشن تحلیل کردی گئی اور اسکے بعد مسلسل وعدے کئے جاتے رہے - سابقہ حکومت ہی نہیں بلکہ نئی حکومت نے بھی پچھلے سال اس اسمبلی کے فلور پر اعلان کیا تھا کہ بلدی انتخابات بہت جلد کروائے جائینگے - لیکن معلوم ہوتا ہے یہ معشوق کا وعدہ ہے جو پورا نہیں ہوتا - اسپیشل آفیسر کے اپائنٹمنٹ کے بعد سے کارپوریشن کی حالت بد تر ہوتی جارہی ہے - بالخصوص شہر حیدرآباد میں ایسا معلوم ہوتا ہے کہ لاقانونیت پھیلی ہوئی ہے - قانون کا وجود ہی نہیں رہا - خصوصاً پرانے شہر کے سلم ایریا میں رہنے والے سخت تکلیف کا سامنا کررہے ہیں اور کارپوریشن سے بدظن ہیں - اگر بلدی انتخابات نہ ہوں تو عنقریب ہی ایک بہت بڑا ایجی ٹیشن شروع ہوجائیگا - اس لئے میں چاہوں گا کہ پرانے شہر میں جو بلدی کام معطل ہوگئے ہیں ان کو پورا کیا جائے - وہاں کے غریب عوام کس حال میں زندگی گذار رہے ہیں اس کا اندازہ اس بات سے کیا جاسکتا ہے کہ سارا گرما گذر گیا لیکن وہاں نل نہیں لگائے گئے - مانسون شروع ہوجانے کے بعد بھی وہاں لوگ پانی کے ایک ایک قطرہ کو ترس رہے ہیں - عوام کی صحت متاثر ہورہی ہے - لیکن کارپوریشن کا پی - ایچ ڈپارٹمنٹ کوئی توجہ نہیں دے رہا ہے - اگر بلدیہ کے کونسلرس رہتے تو نمائندگی ہوسکتی تھی اگر ہم اسمبلی ممبر رات دن اسی کام میں جٹ جائیں تو پھر اسمبلی کی ضرورت کیا ہے - عوام کے لئے نہ تو پانی ہے نہ وہاں ڈرینیج کا کوئی انتظام ہے - جب نمائندگی کی جاتی ہے تو کوئی توجہ نہیں دیتا - وہاں ایک ہی راج ہے اور وہ راج چیف انجینیر کا راج کہا جاسکتا ہے - اسپیشل آفیسر ٹیکنیکل نہیں انکا قانون نہیں چل سکتا - انکی تحریک ٹیکنیکل حیثیت سے رجکٹ ہوجاتی ہے - اس چیف انجینیر سے حیدرآباد کے عوام نالاں ہیں - حیدرآباد سٹی کے سارے ایم ایل ایز اس پر احتجاج کررہے ہیں کہ ان کو ہٹایا جائے - گذشتہ اڈوائزری بورڈ میں یہ تحریک پیش کی گئی تھی کہ کاموں کی انجام دھی کے لئے ایگزیکیٹیو انجینیر کو ١٠ سال تک نامینیشن کا پاور دیا گیا لیکن اس فیصلہ کے خلاف چیف انجینیر نے ایک سرکیولر نکالا کہ وہ کام میری منظوری سے ہونا چاہئے بلدیہ کے بجٹ میں ایک کروڑ ٢٤ لاکھ روپیہ رکھے گئے تھے - لیکن صرف ٤٠ لاکھ روپیا خرچ کئے گئے - اور ایک کروڑ روپیہ ویسے ہی رکھے گئے - اسکے بعد اس حکومت

نے یہ وعدہ کیا سابقہ بجٹ کو اس سال کے بجٹ میں شامل کرکے سارے کام کروائے جائینگے - لیکن سال ختم ہو رہا ہے لیکن چیف انجینیر ہٹ دھرمی پر اڑے ہوئے ہیں - انکے پاس کسی کی شنوائی نہیں ہورہی - سٹی ایم ایل ایز بھی اپنا کام کرنے کے لئے تیار نہیں ہیں - رشوت کا بازار گرم ہے - ایسا معلوم ہوتا ہیکہ سی - ای کا گھر جلد ہی ڈیوڑھی بن جائیگا - برابر بیہودہ کیاں کی جارہی ہیں - اسلئے حکومت کو چاہئے کہ فوری انتخابات کروائے - تاکہ وہاں کا نظم و نسق درست ہوسکے اور عوام کو نمائندگی مل سکے - اور بلدیہ کے ذالے قانون کو اور سی - ای - جو من مانی چلا رہے ہیں اسکو دور کیا جاسکے - پرانے شہر میں ہر طرف گندی نالیاں ہیں لوگ اندھیرے میں گر رہے ہیں ایسے حادثات کی خبریں اخباروں میں آرہی ہیں - لیکن اسکے باوجود چیف انجینیر نہیں سنتے - اس لئے فوری اس سی - ای کا تبادلہ کردیا جائے - اور بلدیہ کے انتخابات کروائے جائیں اور عوام کو نمائندگی کا موقعہ دیا جائے -

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్ నగర్):—అధ్యక్షా, ఈ ఆర్డినెన్సు
11.20 a.m. తేవడానికి ఏ కారణాలు చెప్పారో, అవి మాత్రం సబబుగా కనిపించడం లేదు. నాకు తెలిసినంతవరకు ఓటర్ల లిస్టు నాలుగు మాసాల క్రితమే తయారైంది. చాలామంది ఓటర్ లిస్టులను కొనుక్కున్నారుకూడా. ఇప్పుడు మార్పాలంటే పార్లమెంట్ ఎలక్షన్లో మార్చిన ప్రకారం చేయాలనే ఆలోచన చేస్తున్నారేమో అని నాకు అనుమానంగా వుంది. పార్లమెంటు ఎలక్షన్స్ అప్పుడు అంతకుముందు అసెంబ్లీ ఎన్నికలప్పుడు వుండినటువంటి ఓటర్ల లిస్టులోనుంచి 1,05,000 పేర్లను తీసివేయడం జరిగింది. తర్వాత గందరగోళం జరిగి రిపోర్ట్సు రావడం, పేపర్లలో ఎడిటోరియల్స్ రావడం జరిగింది. తరువాత మునిసిపల్ లిస్టులో ఈ పేర్లు ఇంక్లూడ్ అయ్యాయి. మరి మధ్యనమాత్రం ఎట్లా వున్నాయి? మళ్ళీ మునిసిపల్ ఓటర్ల లిస్టులో ఎట్లావున్నాయి? మధ్యన మాత్రం ఒక లక్షా ఆరువేల ఓట్లు ఎట్లా పోయాయి. సికిందరాబాదు, హైదరాబాదు కలిపితే ఇంకా ఎక్కువే వుండవచ్చు ఆ పరిస్థితి అట్లావుంటే ఇప్పుడు మళ్ళీ ఓటర్ లిస్టు తయారు చేస్తున్నామంటే నాకు అనుమానంగా వుంది. వారికి కావలసిన వారిని మునిసిపల్ ఆఫీసుల్లో వేసుకోవడం జరిగింది. దీనిలో ఏదో పెద్ద కుట్రవుంది. ఈ ఓటర్ లిస్టును తారుమారుచేయాలనే దురుద్దేశం వుందనే నేను అభిప్రాయపడుతున్నాను. అందుకని ప్రజలు చాలా ఎలర్ట్‌గా వుండాలి, అసలు ఎలక్షన్స్ జరుపుతారా లేదా అనే సందేహం కూడా కలుగుతుంది. నిన్న మొన్న కర్ణాటకలో ఏర్పడిన పరిస్థితులలో మన కాంగ్రెస్-(ఐ) నాయకుడు వహించిన పాత్ర ప్రజాస్వామ్యాన్ని మట్టుబెట్టేదిగా వుంది దానిని సగర్వంగా చెప్పుకోవడం, ఇవన్నీ చూస్తే ప్రజాస్వామ్యంలో ఎంత విశ్వాసం వుందో బాగానే బోధపడుతుంది. ఇక కార్పొరేషన్‌లో ఎప్పుడో ఎన్నికలు జరగవలసింది. మన సభ్యులు చెప్పినట్లు ప్రతి చిన్న పనికి, మంచినీళ్లు కావాలన్నా, ఒక ఎలక్ట్రిక్ బల్బు పోయిందన్నాకూడా ఎం.ఎల్.ఏ. వద్దకు పోవలసివస్తుంది కార్పొరేషను ఎన్నికలు జరిగినట్లయితే ప్రజలు వాళ్ళయొక్క రిప్రజెంటేటివ్స్

ద్వారా చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుకోవడానికి అవకాశం వుంటుంది. ఈ విధంగా ప్రతి చిన్న సమస్యకైనా, రోడ్ల సమస్యకైనా, త్రాగే నీటి సమస్యకైనా ఇబ్బందిగా వుంటుంది కాబట్టి ఇప్పుడు చెబుతున్నట్లు 1980 లో కాకుండా ఇంకా ముందుగానే ఎలక్షన్స్ జరిపించవలసిందిగా నేను కోరుతున్నాను. ఇక స్త్రీలకు 12 శాతం సీట్లు యివ్వడానికి నిర్ణయించామని చెప్పారు. సంతోషం. దీనిని పరిశీలించి ఎలక్షన్స్ వెంటనే జరిపించాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఈ విషయంపై తర్వాత మాటాడవచ్చు.

మునిసిపల్ పరిపాలన, ఎండోమెంట్స్ శాఖా మంత్రి (శ్రీ) పి.వి. చౌదరి:— అధ్యక్షా! ఇంతవరకు మాట్లాడిన గౌరవ సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలను చూస్తే ఈ ఆర్డినెన్స్ ఎందుకు పెట్టారు? ఎలక్షన్స్ ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? వెంటనే ఎన్నికలు జరిపించాలని కోరారు. మరి ఇప్పుడు జరుగుతున్న కార్యక్రమాలన్ని వేగిరంగా జరిపించి ప్రజల అవసరాలను తీర్చాలనే అభిప్రాయం వారు వ్యక్తపరిచారు. ఈ ఆర్డినెన్స్ తీసుకురావడానికి రాజకీయ కారణాలు లేవనీ, రాజకీయ దురుద్దేశాలు ఈ ఆర్డినెన్స్ తీసుకురావడానికి కారణం కాదనే నేను మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్య సిద్ధాంతంపైన మాకు పూర్తి విశ్వాసం వుంది. ఇక మునిసిపల్ కార్పొరేషన్స్‌లో ఇంతవరకు షెడ్యూల్డు క్యాస్టు వారికి మాత్రమే రిప్రజెంటేషన్ వుండింది. షెడ్యూల్డు ట్రైబ్స్‌కు, మహిళలకు కూడా రిప్రజెంటేషన్ కల్పించాలనే ఉద్దేశంతో కూడా ఈ స్పెషల్ ఆఫీసర్స్ యొక్క గడువును మరో సంవత్సరంపాటు పొడిగించాలని కోరడం జరిగింది. ఆర్డినెన్స్ తేవడానికి గల కారణాలలో ఇది కూడా ఒక కారణం. ఒక సంవత్సరం వరకూ కూడా మేము ఎన్నికలు జరిపించమని గౌరవ సభ్యులు అనుకోవలసిన అవసరం లేదు. గౌరవ సభ్యులు మచ్చేందర్ రావుగారు మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్‌లో జరిపిస్తే బాగుంటుందని అన్నారు. మరి కొంతమంది సభ్యులు జూలైలో జరిపితే బాగుంటుందన్నారు. అయితే నవంబర్, డిసెంబర్ వరకు కూడా పోవలసిన అగత్యం లేదు. ఎంత త్వరలో వీలైతే అంత త్వరలో జరవాలనే సత్సంకల్పంతో మేం వున్నాం. ఒక సంవత్సరం టైము తీసుకున్నాం కాని అంతవరకు ఎన్నికలు జరపకుండా వుంటామని అనుకోవలసిన అవసరం లేదు.

(శ్రీ) ఎస్. జైపాల్ రెడ్డి:- మన కో-ఆపరేషన్ మినిస్టర్‌గారు, పంచాయితీ రాజ్ మినిస్టర్‌గారు, మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మినిస్టరుగారు ఇంతకు ముందు 1 సంవత్సరం ఎక్స్‌టెంట్ చేస్తున్నాం, కాని 1 సంవత్సరం కాదని అన్నారు. ఇది ఎట్లా ?

(శ్రీ) పి. వి. చౌదరి:— గౌరవ సభ్యుల దృష్టికి ఒక విషయం తీసుకువస్తున్నారు. నేను టెక్స్‌టైల్ మినిష్టరుగా వున్నప్పుడు ఆప్కోకు వెంటనే ఎన్నికలు జరిపించిన విషయం ఈ సందర్భంలో మీకు గుర్తు చేస్తున్నాను. మీరు నవంబర్, డిసెంబర్‌లో ఎన్నికలు జరిపించాలన్నారు. మేము కూడా ప్రజాస్వామ్యంపై

విశ్వాసం కలవాళ్ళుగానే విగ్రహం గుర్తుంచుకోవాలని నేను వినయంగా మనవి చేస్తున్నాను. శ్రీ [illegible] గారు మాట్లాడిన ముగ్గురు ముస్లిం సోదరులూ స్పెషల్ ఆఫీసరువల్ల ప్రజల అవసరాలను తీర్చడానికి కొంత జాప్యం జరుగుతున్నది కాబట్టి వెంటనే ఎన్నికలు జరిపించాలనే అభిప్రాయం వెల్లడించారు. ప్రతి పని కూడా త్వరగా కావడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇక జనార్ధనరెడ్డిగారు రిజర్వేషన్స్ గురించి మాట్లాడారు. మహిళలకు, షెడ్యూల్డు కులాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలనే ఉద్దేశంతో కూడా దీనిని పొడిగించ జరిగిందని కూడా ఇక్కడే మనవి చేశాను. ఓట్లు వేయడానికి ఆస్కారాలు తక్కువగా వున్న వారికి కూడా కంటెస్టెంట్స్ అవకాశం కల్పించి వున్నారు. అది [illegible] జరిగింది. ఆర్. అండ్ బి వారి వద్దనో, ఇంకొక విధంగానో దానిని కాంట్రాక్టర్ తెప్పించుకోవడంలో కొన్ని అక్రమాలు జరిగాయని మచ్చేందర్ రావుగారు చెప్పారు. ఇప్పుడు అలా జరగడం లేదు. వారికి కావలసిన సామగ్రి అంతా కార్పొరేషన్ వారే సప్లయి చేస్తున్నారు. అలాంటి అక్రమాలు ఏవైనా జరిగితే మచ్చేందర్ రావుగారు స్పెసిఫిక్‌గా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిపైన చర్య తీసుకోవడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. ఇక మంచినీటి సప్లయి ఇలాంటి సమస్యలు కూడా ప్రజలచేత ఎన్నికైన వారు వున్నప్పుడే వారి యొక్క దృష్టికి తీసుకురావడానికి వీలవ్వండి, లేక కార్యదక్షతవల్ల కానివ్వండి తగిన పరిష్కారమయ్యే అవకాశం వుంటుంది. ఇప్పుడు పూర్తిగా అధికారులే వున్నారు కాబట్టి, ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను వారి దృష్టికి తెచ్చినా కొంత జాప్యం జరుగుతున్నదనే విషయము వెల్లడించారు. అలాంటి విషయం కూడా అనతి కాలంలోనే ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఎన్నికలు జరిపించడానికి ప్రభుత్వం వెనుకాడడం లేదు. మధ్యలో ఈ అవాంతరాలు రాకుండా వుండి ఎన్నికలు త్వరగా జరిపించినట్లయితే అది మా పార్టీకి చాలా లాభంగా వుండేదని నా స్వంత అభిప్రాయం. లక్ష్మీకాంతమ్మగారు మాట్లాడుతూ వోటర్స్ లిస్టులో కొన్ని పేర్లు మిస్ అయినాయని చెప్పారు. అలాంటివి జరగకుండా ప్రయత్నం చేస్తున్నాం. ఇక గౌరవ సభ్యుల దరికీకూడా ఈ స్పెషల్ ఆఫీసర్ల గడువును ఎందుకు పొడగించవలసి వచ్చిందో మరలా చెప్పవలసిన అగత్యంలేదు. దయచేసి అందరూ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker —Now the question is:

"That the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1979 be taken into consideration.

Sri S. Jaipal Reddy:-Pressed for division.

The House divided thus.

Ayes; 70. Noes; 27 Neutrals; Nil.

The motion was adopted.

Mr. Deputy Speaker:—There are no amendments to Clauses 2,3 and Clause 1, Enacting Formula and Long Title.

The question is:

The question is :

"That Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Long title do stand part of the Bill."

The motion was adopted and Clauses 2, 3 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. V. Choudary:—Sir, I move:

"That the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1979 be passed."

Mr. Deputy Speaker:—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker:—The question is .

"That the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1979 be passed."

The motion was adopted and the Bill was passed

The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1979.

Sri P. V. Choudary: —Sir, I move:

"That the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1979 be taken into consideration."

Mr. Deputy Speaker:—Motion moved.

Sri S. Jaipal Reddy:—Sir, I do not like to speak further on the misuse of Ordinance powers of the Government. In the case of earlier Bill, we opposed both to the contents of the Bill as well as the manner in which the Ordinance was promulgated. In the case of this Bill we are for the contents of the Bill. But the Government do not want to hold elections in April, May or June. పి. వి. చౌదరిగారు పెద్దమనిషి. ఆయనకు ఆర్డినెన్స్‌కు సంబంధం లేదు. 11-30 a. m.
We are compelled, duty bound to attack him. దీనిలో అర్జెన్సీ ఏమిటి ? ఆ బిల్లు విషయములో 27 మార్చి వరకు హౌస ఉండగా 30వ తేదీ మార్చిన ఆర్డినెన్స్ యిష్యూ చేయడం జరిగింది. హౌస్‌ను యిగ్నోర్ చేసినారు. There was administrative urgency in view of your mala fide intentions దీనిలో బోనఫైడ్ యింటెన్షన్ లేదు. అవసరం కూడలేదు. అర్జెన్సీ లేదు దేనికోసం తెచ్చారు ? ఆర్డినెన్స్ ఏమిటి ? మే జూన్ లోపల ఎలక్షన్స్ జరుపదలుచుకొన్నట్లయితే స్త్రీలకు, షెడ్యూల్డ్ ట్రైబల్స్‌కు రిప్రజంటేషన్ యివ్వదలుచుకన్నప్పుడు గదా ఆర్డినెన్స్ తేవలసింది ? స్త్రీలకు, ట్రైబల్స్‌కు రిప్రజంటేషన్ యివ్వమని కోరినాము. తెచ్చినందుకు సంతోషిస్తున్నాము స్వాగతం పలికినాము. మేము అడిగేది-ఎలక్షన్స్‌లేవుగదా, ఈ ఆర్డినెన్స్ ఎందుకు తేవలసివచ్చింది ? ఇదంతా కోర్టులో వున్నది గదా ? ఈ రిజర్వేషన్స్ విషయం తేలాలిగదా ? ఇవన్నీ ఉండగా ఎలక్షన్స్‌లేని సందర్భములో ఆర్డినెన్స్ ఎందుకు తెచ్చారు ?

ఏ పరిస్థితులలో ఈ ఆర్డినెన్స్ తేబడ్డది ? ఈ రిజర్వేషన్స్ బిల్లు రూపంలో తేవచ్చునా ? ఆర్డినెన్స్ రూపంలో ఎందుకు తెచ్చినారు ? దానికి కారణం ఏమిటి ? మాకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం వున్నది అని వారు చెప్పినారు. ఇటీవల వారి నాయకుడు స్టీఫెన్ స్టేట్ మెంట్ యిస్తూ "The concept of collective leadership is alien to the ethos of our party." సమిష్టి నాయకత్వం మాకు ఒంటపట్టదు అని చెప్పారు వారికి ప్రజాస్వామ్యం నమ్మకం ఏమిటి ? Atleast he was frank; The Minister is not frank.

There are no illusions about the democratic character of the party which is ruling the State. We want them to conform to certain norms and conditions that are obtaining in the country. అందుకని మంత్రిగారు వారిని పోరు చేయమనే ముందు ఏ సందర్భంలో ఆర్డినెన్స్ ఇవ్వవలసి వచ్చినది. Why the same could not be brought in the form of a Bill. ఆ విషయాన్ని చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి: జైపాల్ రెడ్డిగారు కలెక్టివ్ లీడర్ షిప్ విషయంలో చాలా బాగా చెప్పారు. వ్వుడు జనతాపార్టీలో కలెక్టివ్ లీడర్‌షిప్ చూస్తూ ఉంటే....

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—జనతా పార్టీలో. We are suffering from excess of democracy. They are suffering from a dearth of it.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:—అధ్యక్షా, ఇంతకు మొదలు మంత్రిగారు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు వాయిదా వేయడంగురించి ఏదైతే సమాచారం యిచ్చినారో అది సత్యదూరం అని చెవుతున్నాను. వోటర్స్ లిస్టు కంప్లీట్ కాలేదు, అందువల్ల ఎలక్షన్స్ వాయిదా వేశాము అన్నారు. ఎంక్వయిరి ఆఫీసర్‌ను వేయించి మునిసిపల్ కార్పొరేషన్‌కు పోతే వోటర్స్ లిస్టు అన్ని ప్రింట్ అయి ఉన్నాయి. కంప్లీట్ అయినాయి పోలింగ్ బూత్స్ ఫిక్స్ అప్ అయిన తరువాత పోస్టుపోన్ చేయడం జరిగింది. మేము ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్న వాళ్ళమని మంత్రిగారు చెప్పినారు. ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే 10 సంవత్సరాల నుంచి మునిసిపల్ ఎలక్షన్స్ లేవు. ఈ నమ్మకం ఎంత ప్రజాస్వామ్యమో నాకు అర్థం కావడం లేదు 10 సంవత్సరాల నుంచి ఎలక్షన్స్ లేకపోతే ఇప్పుడైనా ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్న వాళ్ళమని చెప్పిన కాంగ్రెస్-(ఐ) నాయకులు ఎలక్షన్స్ పెడతారని ఆశించాము కాని ఏదో పొలిటికల్ గ్రూప్ తగాదాలవల్ల కాంగ్రెస్-(ఐ) ఓడిపోతారని మునిసిపల్ ఎలక్షన్స్ హైదరాబాద్‌లో పెట్టకుండా లాస్ట్ మూవ్ మెంట్‌లో దానిని వాయిదా వేశారు స్పెషల్ ఆఫీసర్స్ ఉన్నారు. ప్రతి ఆరు మాసాలకు ఒక స్పెషల్ ఆఫీసర్ వస్తున్నారు. ఎవరూ కూడ అక్కడ పని చేయలేకపోతున్నారు అక్కడ పనిని తట్టుకోలేకపోతున్నారు. హైదరాబాద్ సిటీలో 10 సంవత్సరాల నుంచి ఎన్నికలు లేకపోవడం వల్ల హైదరాబాద్ మొత్తం మురికి కూపంగా తయారైపోయింది.

ఏ ఆఫీసర్ వచ్చినా చక్కగా చేసే పరిస్థితిలో లేదు. ప్రతి 6 మాసాలకు ఒకరు పోతున్నారు రీసెంట్‌గా అడ్వయిజరీ కమిటీ వేశారు. అడ్వయిజరీ కమిటీ నిర్ణయాలను కూడ లెక్క చేయకుండా ఉన్నారు. సిమెంట్ రోడ్స్ పైన తారు రోడ్డు వేయకూడదని మేము అడ్వయిజరీ కమిటీలో నిర్ణయం చేసినప్పటికి మెయిన్ రోడ్స్ పైన అన్నిటిపైన తారు రోడ్డు వేస్తున్నారు ఈ విధంగా ప్రజలు డబ్బును ఎంత వేస్టు చేస్తున్నారు. సందులలో పోయినట్లయితే ఒక దగ్గర కూడ రోడ్ చక్కగా లేదు. ఆ సందులు, గొందులు ఎందుకు పట్టించుకోవడంలేదో అర్థం కావడం లేదు మెయిన్ రోడ్స్, మంత్రులు తిరిగే రోడ్స్ పైన చాలా మంచిగా సాఫీగా వేస్తున్నారు. అదే ప్రజలు నివసించే మురికి ప్రాంతాలలో, బీద ప్రజలు ఉండే బస్తీలలో రోడ్స్ విషయం పట్టించుకోవడం లేదు. నా కాన్‌స్టిట్యుయన్సిలో బడ్జెట్ శాంక్షన్ అయినప్పటికి రోడ్స్, డ్రెయినేజ్ ఇప్పటికి కూడ పనులు అవడం లేదు. దానికి కారణం కాంట్రాక్టర్స్ పని చేయడం లేదు అంటున్నారు. ఎందుకు కాంట్రాక్టర్స్ పని చేయడం లేదో స్పెషల్ ఆఫీసర్‌ను అడిగితే సమాధానం లేదు. అధ్యక్షా హైద్రాబాదు సిటీ నట్టనడుమ నా కాన్‌స్టిట్యుయెన్సీ ముషీరాబాద్ వున్నది. 11·40 a.m.
చాలా ప్రాంతంలో డ్రెయినేజ్ లేదు. తెల్లవారితే మన అక్కచెల్లెళ్ళు మరుగుదొడ్లకు పోయే పరిస్థితి లేదు. రాత్రిపూటే స్త్రీలు తమ నిత్యకృత్యాలు తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇది ఆంధ్రప్రదేశ్ రాజధాని. ఇక్కడ స్త్రీలకు మరుగుదొడ్లు లేవు, డ్రెయినేజ్ లేదు. కార్పొరేషన్ యీవిధంగా వున్నది. ఎన్ని సార్లు చెప్పినప్పటికి యీ విషయాలు పట్టించుకోవడం లేదు. మెయిన్ రోడ్లపై లైట్లు మాత్రం పెద్ద పెద్ద బల్బులలో జమజమాయిస్తూ పట్టపగలు అనిపిస్తూ వుంటాయి, గల్లీలలో సందులలో మాత్రం లైట్లు లేవు. లైట్లు లేకపోవడంవలన, రాత్రిపూట 10,11గం. ల సమయంలో ఎవరయినా వస్తే వారిని నిలిపి దొంగతనాలుచేస్తున్నారు రౌడీ మూకలు దోచుకుంటున్నారు. దెబ్బలు కొడుతున్నారు, రౌడీజం చాలా పెరిగిపోయింది. ఈ విషయాలు మునిసిపల్ సూపరింటెండెంట్ ఇంజనీరుకు ఎన్నిసార్లు కంప్లెయింట్ చేసినా పట్టించుకోవడం లేదు, ఎలక్ట్రిసిటి వారు బల్బులు యివ్వాలి, మేము వెయ్యాలి అంటారు. మునిసిపాలిటీ వారు, మేము ట్యూబ్స్ యిచ్చాము వారే వెయ్యడం లేదు అంటారు వీరు, ఈ ఇద్దరి మధ్య తగాదాలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ వద్ద స్టాఫ్ లేదు అంటారు, ఎలక్ట్రిసిటి వారు కూడ మా వద్ద స్టాఫ్ లేరు అంటారు, ఎన్నికలు లేకపోవడంవలన, కౌన్సిలర్స్ లేకపోవడం వల్ల ట్యూబు లైటు దగ్గర నుంచి ప్రతిచిన్న పనికి ప్రజలు ఎం.ఎల్.ఎ. వద్దకు వస్తున్నారు, ఇప్పుడు ఎం. ఎల్. ఎ. మునిసిపల్ కౌన్సిలర్ పని చేస్తున్నాడు. ప్రజలు యీవిధంగా హీనాతిహీనంగా యిబ్బంది పడుతున్నారు, వాటర్ వర్క్స్ విషయం కూడా అదేవిధంగా ఉన్నది, ముఖ్యమంత్రిగారి సమక్షంలో సిటీ ఎం.ఎల్.ఏస్ మీటింగు జరిగిన తరువాత, బోరింగు పైప్స్ రిపేర్ చెయ్యమని ముఖ్యమంత్రిగారు అర్డరు వేశారు. కాని, దీనికి డబ్బు ఎవరు ఇవ్వాలి? అనే విషయం వచ్చి

ఎండాకాలం అంతా కూడా యీ పైప్స్‌ను ఎవరూ రిపేరు చెయ్యలేదు. వాటర్ వర్క్సు వారు మా వద్ద డబ్బు లేదు అంటారు, మునిసిపాలిటీ వారు మా వద్ద డబ్బు లేదు అంటున్నారు. వీరిద్దరి తగాదా వలన, ముఖ్యమంత్రిగారు దాదాపు మూడుమాసాల క్రిందట ఆర్డరు వేసినప్పటికి, అది ఇప్పటివరకూ ఇంప్లిమెంట్ కాలేదు, ప్రతి కాన్‌స్టిట్యూయెన్సీకి 25 పైప్స్ శాంక్షన్ చేశారు, గుడిశెల్లో నివసిస్తున్న వారికి స్వంతంగా ట్యాప్స్ పెట్టుకునే స్థోమతు లేదు. ఎం. ఎల్. ఎ. వ్రాసి పంపినా, ఫీజిబిలిటీ లేదని, మెయిన్ లైన్‌లో లేదని వాటర్ వర్క్స్ వారు వెయ్యడం లేదు. ముఖ్యమంత్రిగారు శాంక్షన్ చేశారు, మేము కొట్లాడాము కాని వాటర్ వర్క్సు వారు మాత్రం ఇంప్లిమెంట్ చెయ్యడం లేదు. ప్రజలు సఫర్ అవుతున్నారు. అట్టడుగు వర్గంనుంచి మేము వచ్చామని, హరిజనులు, గిరిజనులు వెనుకబడిన వర్గాలకు సహాయం చేయడం కొరకే మేము వున్నామని యీ (ఐ) కాంగ్రెసు వారు చెప్పుకుంటూ వుంటారు. వారిగురించి యీ విధంగా కన్నీరు కారుస్తున్నారు, కాని, ఆచరణలో వారి గురించి ఎందుకు పట్టించుకోవడం లేదు? ఈ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తున్నది, గుడిశెల్లో నివశించే వారికి మురుగు దొడ్లు లేవు, లైట్లు లేవు, నల్లాలు లేవు. మైలు దూరం పోయి వారు నీళ్లు తెచ్చుకునే పరిస్థితి వుంది, వీరు మాది పేదల ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు, ఎన్నికలు వాయిదా వెయ్యడానికి వీరు చెబుతున్న కారణాలన్ని కుంటిసాకులని నేను మనవిజేస్తున్నాను. అదంతా శుద్ధ అబద్ధం, వోటర్సు లిస్టులు తయారుగావున్నాయి నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఇప్పుడు ఒక ఆఫీసర్‌ను వేసి ఎంక్వయిరీ చేయించండి. ఓటర్సు లిస్టు తయారుగా వుండడమేగాక, పోలింగు బూత్సు, ఆఫీసర్సును వెయ్యడం అంతా కూడా జరిగిపోయింది, అంతా సిద్ధం అయిన తరువాత, ఓడిపోతామేమోననే భయంతో ఎన్నికలు వాయిదా వెయ్యడం జరిగింది మునిసిపల్ అధికారులుగాని ఎలక్ట్రిసిటీ అధికారులు గాని ఎవరూ సక్రమంగా పని చెయ్యడం లేదు. ఇప్పటికయినా మంత్రిగారు కన్‌సర్న్‌డ్ ఆఫీసర్సును పిలిపించి వారు సక్రమంగా పని చెయ్యడానికి తగు చర్యలు తీసుకోకపోతే నగరంలో మునిసిపల్ కార్పొరేషన్‌కు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం రాబోతున్నదని, కనుక వెంటనే ప్రజలకు అవసరమైన యీ చర్యలు తీసుకోవాలని నేను మనవిజేస్తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :— అధ్యక్షా, మునిసిపల్ కార్పొరేషన్ సవరణ బిల్లు పేరుతో రెండు బిల్లులు నేడు ప్రవేశపెట్టబడుతున్నవి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో, రాజ్యాంగ చట్ట నిబంధనలను ఉల్లంఘించి, దుష్ట సాంప్రదాయలను పోషిస్తూ. ప్రజాస్వామ్యం పేరుతో చెలామణి కాదలచుకున్న ఏ రాజకీయ పార్టీ అయినప్పటికి, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థపైన తమకు ప్రగాఢమైన విశ్వాసం వున్నదని ప్రకటిస్తే అది యింతకుముందు మిత్రులు చెప్పినట్లుగా మొసలి కన్నీరే అవుతుందితప్ప మరొకటి కాదని మనవిజేస్తున్నాము. ఆచరణలో ప్రజాస్వామ్య సాంప్రదాయాలను ఉల్లంఘించినప్పుడు అది ప్రజాస్వామ్యానికి గోరీ కట్టడమే అవుతుందని మనవిజేస్తున్నాను. రాజ్యాంగ చట్టములో ఎగ్జిక్యూటివ్,

లెజిస్లేచర్, జ్యూడిషియరీ యీ మూడు విభాగాల జూరిస్‌డిక్షన్ సుస్పష్టంగా నిర్ణయించిన తరువాత, ఆర్డినెన్స్ పేరుతో తీసుకువచ్చి, పవర్స్ ఆఫ్ లెజిస్లేచర్‌ను వమ్ముచేయడానికి ప్రయత్నిస్తే అది సాహసమే అవుతుందని మనవిజేస్తున్నాను. ఆర్డినేన్స్ ప్రవేశపెట్టే సంప్రదాయం ప్రజాస్వామ్యంలో వుండవచ్చు అక్కడక్కడ. కాని, దానికి కొన్ని ప్రత్యేకమైన కారణాలు వుండాలి. బలవత్తరమైన స్పష్టమైన కారణాలు వుండాలి కాని, యీ నాడు యీ ఆర్డినెన్స్‌లు గవర్నరుగారి పేరుతో ఏ పరిస్థితులలో, ఎటువంటి బలవత్తరమైన కారణాలతో యివి ప్రకటించబడ్డాయని నేను అడుగుతున్నాను. శాసనసభ సమావేశం జరుగుతూ వున్న మాసమిది. నగర పురపాలక సంస్థల అధికారుల కాలపరిమితి పూర్తికావడానికి మూడు మాసాలే వున్నది. మీకు పరిస్థితి, దాని అర్జెన్సీ పూర్తిగా తెలుసు. తెలిసి కూడా, ఉద్దేశపూర్వకంగా ఎందుకు యిట్లా చేశారు? శాసనసభ ముందుకు ఎందుకు తీసుకురాలేదు? అట్లానే, యీ రిజర్వేషన్స్, షెడ్యూల్డు ట్రైబ్స్, మహిళలకు సంబంధించి పొందుపరచదలచుకన్నప్పుడు యీ మార్పులు మీరు తీసుకురాదలచుకున్నప్పుడు, ఆర్డినెన్స్ పేరుతో తీసుకు రావడానికి ప్రయత్నించడం మాత్రం మంచి సాంప్రదాయం కాదు. ఇది కన్‌టెంప్ట్ ఆఫ్ ప్రివిలేజస్ ఆఫ్ దిస్ హౌస్ క్రింకు వస్తుంది. ఈ పరిస్థితులలో దీనిని మనం మౌలికమైన సమస్యగా గుర్తించి హౌస్ ప్రివిలేజిని ఎంగపరచిన దోషం మీకు ఆపాదిస్తూ ఒక ప్రివిలేజి మోషను ద్వారా దీనిని చర్చకు పెడితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. ఈ సవరణల పేరుతో మీరు నూతనమైన అభ్యుదయకరమైన మార్పులు ప్రవేశపెట్టడం బాగున్నది కాని ఆర్డినెన్సు రూపంతో తీసుకురావడం మంచిది కాదు. 18 సంవత్సరాల వయస్సు 11-50 a.m.
వచ్చిన వారికి ఫ్రాంచైజ్ సక్రమింప చేస్తారు, వారికి ఓటింగు హక్కు కలిగిస్తున్నారు. ఓటింగు హక్కు కల్పించిన తరువాత ఓటు వేసే అర్హత కలవాడు రేపు ఎన్నికలలో కూడా పాల్గొనే అర్హత ఉందని హైకోర్టుకు వెళ్ళి వవాలు చేస్తే అప్పుడు హైకోర్టు నుంచి మరొక స్టే వస్తే పీటి కాల పరిమితి నిరవధికంగా పెరిగిపోతుంది. ఎన్నికలు జరిపించే సత్సంకల్పం మీకు ఉండవచ్చును. చట్టరీత్యా మీరు ప్రవేశపెట్టిన మార్పులు ఉద్దేశపూర్వకంగా చెప్పిస్తే హైకోర్టుకు వెళ్ళే ఆస్కారం ఉంటుంది. దానివల్ల ఇన్‌డైరక్టుగా ప్రచ్ఛన్నంగా ఎన్నికలు జరపకుండా విలుపదల చేసిన వారవుతారు అని నేను భావిస్తున్నాను. ఇంతవరకు హైకోర్టులో ఈ చట్టం గురించి గ్రామ పంచాయతీ చట్టం గురించి మీరు ప్రవేశపెట్టిన చట్టంలో పొందుపరచిన అంశాల గురించి ఛాలెంజి చేయడం జరిగింది. హైకోర్టు తీర్పు మీకు అనుకూలంగా వచ్చినప్పటికి మరల 18 సంవత్సరాల వయస్సు వచ్చిన వారు మేము ఎన్నికలలో ఎందుకు పాల్గొనకూడదని ఛాలెంజి చేయవచ్చును. దీనిని అర్థం చేసుకుంటే అజాగ్రత్తతో కూడిన నిర్ణయాలు తీసుకుని ఎన్నికలు నిరవధికంగా పొడిగించే పరిస్థితిని సృష్టిస్తే ఆ అప్రతిష్ట మీకే ఉంటుంది. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో మీ మాటలలో నిజం అంతే ఉంటుందని అనుకుంటారు. మునిసిపాలిటీలకు

సంబంధించిన బిల్లు ద్వారా తెచ్చిన మార్పులను సమర్థిస్తున్నాం కాని రాజ్యాంగ చట్ట విరుద్ధంగా ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రవర్తిస్తున్నందుకు నా ఆక్షేపణను తెలియచేస్తున్నాను.

శ్రీ బి. మచ్చేందర్ రావు :— అధ్యక్షా, ఆర్డినెన్సు ద్వారా ఈ బిల్లు తెచ్చినందుకు వ్యతిరేకిస్తూ ఇందులోని మార్పులను బిల్లు రూపంగా తెస్తే లాభంగా ఉండేదని అనుకుంటున్నాను. ఉభయ నగరాలలోను జనాభా సంఖ్య పెరుగుతోంది. ఇందులో స్త్రీలకు ఎస్‌టి లకు కేటాయించిన స్థానాలు చాలా తక్కువగా ఉన్నాయి. జనాభాను బట్టి ఎన్యూమరేషను చేయడంలో ఎక్కడ ఎంతమంది స్త్రీలుంటారో దానిని బట్టి వారికి సీట్లు కేటాయిస్తే మంచిగా ఉండేది. ఎస్.సి., ఎస్‌టి లకు కేటాయించిన స్థానాలు చాలా తక్కువగా ఉన్నాయి. జనాభాలో స్త్రీలు అధికంగా ఉన్నారు, ఎక్కడైతే వారు అధికంగా ఉన్నారో ఆ వార్డులను వారికి కేటాయించాలని కోరుతున్నాను. అదే విధంగా ఎస్.సి,ఎస్.టి లకు కూడా చేయాలి. లేటెస్టు ఎన్యూమరేషను ప్రకారం చేస్తే ఎస్.సి.లు అధికంగా ఉన్నారు. వారు ఎక్కువగా ఉన్నారు కనుక ఇంకా ఎక్కువ సీట్లు వారికి రిజర్వ్ చేయాలి. ఈ విధంగానే ఉంటే తప్పకుండా వ్యతిరేకించవలసి ఉంటుంది. ప్రజలు కూడా యాజిటేషన్ నడిపించడానికి తయారుగా ఉన్నారని చెబుతున్నాను. స్త్రీలకు దాదాపు 30-40 స్థానాలైనా కేటాయించవలసి ఉంది. ఎస్.సి.లకు 25 స్థానాల వరకు వస్తాయి. ఎస్.టి.లకు కూడా తక్కువ సంఖ్యలో ఇచ్చారు. దీనిని మార్పు చేయాలని కోరుతున్నాను

శ్రీమతి ఎం. స్వరాజ్యం :— అధ్యక్షా, ఎన్నికలు తొందరగా జరిపించాలని సోదరులందరూ చెప్పినదానితో నేనూ ఏకీభవిస్తున్నాను. అధికారులు నియంతలుగా తయారైపోతున్నారు. మునిసిపల్ కార్పొరేషన్‌కు తొందరగా ఎన్నికలు జరిపిస్తే ప్రజల రిప్రజెంటేటివ్స్ వస్తారు. స్త్రీలకు నామకహా కొన్ని స్థానాలు ఇచ్చారు. అవి వారికి సరిపోవు. వాటిని పెంచాలని నా మనవి.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— అధ్యక్షా, స్త్రీలకు 12 సీట్లు హైదరాబాదులోను 3 సీట్లు సికిందరాబాదులోను కేటాయించాం అన్నారు. ఇంత తేడా ఎందుకు పెట్టారో తెలియదు. సికిందరాబాదుకు కేటాయించిన సీట్లు పెంచవలసినదిగా కోరుతున్నాను. ఇది ఫస్టు స్టెప్ అని నేను భావిస్తున్నాను. మచ్చేందర్ రావు గారు ఎక్కడెక్కడ వోటర్ల లిస్టులో స్త్రీల పేర్లు ఎక్కువగా ఉంటాయో అక్కడ స్త్రీలకు కేటాయించాలని చెప్పారు ఇదివరకు పంచాయితీలలోను జిల్లా పరిషత్తులలోను ఎన్నికలు జరిగేటప్పుడు అదే విధంగా ఉండేది. ఎక్కువ మంది స్త్రీలు వోటర్లుగా ఉన్న వార్డులలో స్త్రీలే మెంబర్లుగా ఉండాలి. తరువాత పెద్ద కుట్ర జరిగింది. ఎట్లాగైనా స్త్రీలకు ఎక్కువ మెజార్టీ లేకుండా చేయాలని చూశారు. తరువాత తగ్గుతూ వచ్చింది. నిజానికి నూటికి 50 సీట్లు స్త్రీలకు ఉండాలి. ప్రస్తుతానికి ఈ సంఖ్య స్త్రీలకు కేటాయించడం సరైనదే. సికిందరాబాదులో స్త్రీల సీట్లు పెంచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. వి. చౌదరి :— అధ్యక్షా, ఆర్డినెన్సు ఇష్యూ చేయడం గురించి ఇదివరకే మనవి చేశాను. అంబాడీ ఎసోసియేషను వారు ప్రాతినిధ్యం కావాలని రిప్రెజెంటేషను ఇచ్చిన దృష్ట్యా ప్రభుత్వం పరిశీలన చేసి నిర్ణయం తీసుకోవడం జరిగింది. జనాభా ప్రాతిపదికమీద వారిని గురించి పరిశీలన చేస్తే 12 వేల చిల్లర ఉన్నారు. ఆ ప్రకారం 2 94 వచ్చింది. అయినప్పటికి ప్రభుత్వం ఆలోచించి 8 సీట్లు ఎస్.టి.లకు ఇచ్చారు. మహిళలకు సికిందరాబాదులో తక్కువగా ఇచ్చారు, వాటిని ఎక్కువ చేయాలని అన్నారు. మహిళలు ఎక్కడైనా కంటెస్టు చేసే అవకాశం ఉంది. ఇందుకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించవలసిన అవసరం లేదని ప్రభుత్వం గుర్తించింది. పనులు సక్రమంగా జరగడం లేదని అన్నారు. కార్పొరేషనుకు నిధులు కేటాయించాలి అన్నారు. ఎన్నికలు జరిగే లోపల అవసరాలకు తగిన చర్య తీసుకుంటామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:—The question is:

"That the Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1979 be taken into consideration."

The motion was adopted.

Mr. Deputy Speaker:—The question is ·

"That Clauses 2, 3 to 8, 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and clauses 2, 3 to 8, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Mr. Deputy Speaker:—Now I request the Minister to move for passing the Bill.

Sri P. V. Chowdary:—Sir, I beg to move :

"That the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1979 be passed."

Mr. Deputy Speaker:—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker:—The question is :

"That The Hyderabad Municipal Corporations (Amendment) Bill 1979 be passed."

The motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Municipalties and Gram Panchayats (Amendment) Bill, 1979.

Mr. Deputy Speaker:—Now I request the Minister to move the A. P. Municipalities and Gram Panchayats(Amendment) Bill, 1979.

Sri P. V Chowdary:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities and Gram Panchayats (Amendment) Bill, 1979 be taken into consideration."

12-00Noon Mr. Deputy Speaker .—Motion moved.

శ్రీ వి. రంగారావు (బందరు) :— అధ్యక్షా, మునిసిపాలిటీల చట్టములో, గ్రామ పంచాయతీల చట్టములో వచ్చే మార్పులు కాని, చేర్పులు కాని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నారా అనే దానికి ప్రాధాన్యత యివ్వాలి ఆర్డినెన్సు ద్వారా తీసుకువచ్చే హక్కు ప్రభుత్వానికి వుంది. కాదనడానికి వీలులేదు. తీసుకువచ్చేది ప్రజల క్షేమంకొరకు వుండాలి కాని మార్చి 27 వరకు యిక్కడ సమావేశము అవుతూ వుండగా, సభ్యులందరు వుండగా ఇక్కడ బిల్లును తీసుకురాకుండా ప్రభుత్వానికి వున్న అధికారాన్ని ఉపయోగించుకుని ఆర్డినెన్స్ ద్వారా బిల్లును తీసుకువచ్చారు. దీనిని ఇష్యూ చేయడానికి, సమావేశాన్ని వాయిదా వేసేదానికి కాల వ్యవధి చాల తక్కువగా వుండనే కారణమువల్ల విమర్శకు గురి అయ్యారు. శాసనసభకు ఎన్నికకాబడి ప్రజాస్వామిక పద్ధతిలో పరిపాలన చేస్తున్నప్పుడు క్రింద వున్న మునిసిపాలిటీలలో గాని, గ్రామ పంచాయతీలలో గాని ప్రజాస్వామిక పద్ధతిలో పరిపాలన జరగవలసివుంది. చేస్తామని వాగ్దానం చేస్తున్నారు. ఇప్పుడు కూడ మంత్రిగారు చెప్పారు. అయితే దానికి ముందు జరిగిన కార్యక్రమం, ముందు జరగబోయే విధానం గురించి పెద్దలు చాలమంది ఇంతకుముందు బిల్లుపైన చెప్పారు. మంత్రిగారు ఒక అస్యూరెన్స్ యివ్వాలి అది ఏమంటే 18 సంవత్సరాల వయస్సు వున్నవారికి ఓటింగ్ హక్కు యిచ్చాం. వారు కౌన్సిలర్స్‌గా పోటీ చేయడానికి అవకాశం లేదు. దానిని ప్రభుత్వం ఆపగలదా ? వారు కోర్టుకు పోవడానికి వీలులేదా? దానితో ప్రభుత్వం అనుకున్న ప్రకారం ఎన్నికలను జరుపగలరా అని అడుగుతున్నాను. 18 సంవత్సరాల వయస్సుగలవారికి ఓటింగ్ హక్కు యిచ్చినప్పుడు అదే నమ్మకాన్ని వారిపైన వుంచి పాల్గొనే అవకాశాన్ని ఎందుకు యివ్వకూడదు ? కార్పొరేషన్‌లో జరుగుతున్న అన్యాయాలను గూర్చి చెప్పారు. నేను మునిసిపాలిటీలలో జరుగుతున్న అన్యాయాలను గూర్చి చెబుతాను. మునిసిపాలిటీలు స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలో వున్నాయి ఇప్పుడు అక్కడ వేస్తున్న రోడ్స్ ఒక నెల, రెండు నెలలకు మించకుండా కొట్టుకు పోతున్నాయి. దీనిపైన ఏమైనా పర్యవేక్షణ వుందా అంటే ఏ మంత్రి గాని, ఏ అధికారి పర్యవేక్షణ లేదు. ప్రజల సొమ్ము అంతా దుర్వినియోగమవుతున్నది మూల వున్న వార్డులో ఈరోజుకు మంచినీటి సప్లయి లేదు. మంచినీరు లేక ప్రజలు బాధపడుతున్నారంటే అంతకంటే చేయగలిగింది ఏమీ లేదంటున్నారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ వుంటే ప్రజల సౌకర్యము కోసం పనిచేయడానికి వీలుండేది. ఆ దృష్టితో మంత్రిగారు చూడాలని కోరుతున్నాను. నా దగ్గర ఎన్నో పిటిషన్స్ వున్నాయి. లేబర్ కాలనీస్‌లో ఎన్ని చోట్ల లైట్లు వెలుగుతున్నాయని చెప్పగలరు ? టౌన్‌లోని మెయిన్ స్ట్రీట్స్‌లో తప్ప ఏ కాలనీలోను లైట్లు వెలుగవు. వెలగడం లేదని చెబితే రెండు కారణాలు చెబుతారు. ఇద్దరి పెత్తనం లేకుండా ఒకరి పెత్తనమే వుండాలి. చాలా అసౌకర్యంగా వుంది. ఎలక్ట్రిసిటీ మంత్రిగారు, మునిసిపల్ శాఖామంత్రిగారు యిద్దరు కూడా యిక్కడ

వున్నారు. దీనిని ఒక కొలిక్కి తీసుకురావాలని మనవి చేస్తున్నాను. అట్లా కాకపోతే చర్విత చరణముగా వుంటుంది. ఏ విధమైన సౌకర్యాలను ఇవ్వలేరు. లైట్లు లేకపోవడంవల్ల టౌన్స్‌లో దొంగతనాలు ఎక్కువయినాయి. ఆడవారు ప్రయాణం చేయాలంటే భయంగా వుంటుంది. మునిసిపల్ కౌన్సిల్స్‌ని అధికారములోకి తెచ్చి ప్రజలకు ఏ విధముగా సౌకర్యములు చేయాలనే ఆలోచన చేయాలి తప్ప ఇంకొక విధంగా ఆలోచన చేయడానికి వీలులేదు విమర్శ అనే రకంగా తీసుకొనడానికి వీలులేదు. ప్రజారోగ్యశాఖ అందరిని పీడించుకుతింటున్నది. ఎంత మొత్తమును ఈ శాఖకు అలాట్ చేసినా రోడ్స్ ప్రక్కన వున్న చెత్తను ఊడ్చేవారులేరు. అడిగే దిక్కులేదు. లక్ష జనాభా వున్న మా పట్టణములో లక్ష మంది నా దగ్గరకు వచ్చి వారి కష్టాలు చెప్పుకొనలేరు కదా. అట్లాగే వారి సమస్యల్ని నేను వెళ్ళి కంప్లెయింట్ చేయలేనుకదా, ఏ వార్డుకు ఆ వార్డు కౌన్సిలర్స్ వుంటే ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడానికి అందుబాటులో వుంటారు. వారు ప్రజల సౌకర్యాలను చూడడానికి వీలుంటుంది. ప్రజలకు ఏ విధమైన సౌకర్యం లేకుండా అధోగతిపాలు చేస్తున్నాం. ఎన్నికలు మా కోసము కాదు మా పదవుల కోసంకాదు. వారి పార్టీవారే ఎక్కువమంది వస్తారు. వారికి బలముగా వుంటుంది. లోకల్ బాడీస్ గురించి పట్టించుకొనపోవడంవల్లనే వెంగళరావుగారు దెబ్బతిన్నారు. ఈ సత్యాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. లక్ష లోపల జనాభా వున్నవాటికి డైరక్ట్ ఎలక్షన్ జరుపుతాం, మిగతా మునిసిపాలిటీలకు ఇండైరెక్ట్ ఎలక్షన్ జరుపుతాం, అన్నారు. మొత్తం మునిసిపాలిటీలు అన్నింటిలో డైరక్టు ఎలక్షన్ జరపాలి. ఒకే ప్రాతిపదిక తీసుకోవాలని మనవిచేశాము. ఆదేనిర్వచనం తీసుకొంటారని ఆశిస్తున్నాను. నాకు అపనమ్మకం వుంది. 25000 జనాభాకు మించని మునిసిపాలిటీలను పంచాయితులుగా డిక్లేర్ చేస్తామని చెప్పారు. కోర్టుకు వెళ్ళారు అనుకోండి. ఏమైనా మొత్తము మీద ప్రజా సౌకర్యం, ప్రజల రక్షణ కోసం, ప్రజల కష్టసుఖాలు తీర్చడానికి సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరపడానికి నిర్ణయం తీసుకొని, డేట్ డిక్లేర్ చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి.హెచ్. లక్ష్మయ్య (లక్సెట్టిపేట):—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు, రాష్ట్రములో గ్రామీణ తాలూకా జిల్లా ప్రాంతాలలో వున్నటువంటి మునిసిపాలిటీలను తక్కువ చేయడానికి ప్రవేశపెట్టినట్లు తెలిపోయింది. ఇదివరకున్నటువంటి మున్సిపాలిటీలు యిప్పుడు కన్పించడం లేదు. 1971 సెన్సస్ ప్రకారముగా తీసుకొని 25 వేలకు తక్కువ వుండకూడదు అని నిర్ణయం తీసుకున్నారు. కాని 25 వేలకు తక్కువ వున్న వాటిని మునిసిపాలిటీలు చేస్తే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి అవుతాయనే విషయం మరిచిపోయినారు. దేశములో పట్టణాలు ముఖ్యంకాదు. గ్రామీణ ప్రాంతాలు చాలా ముఖ్యం. దేశానికి వెన్నెముక పల్లెలు. ఇంతవరకు జరిగినటువంటి మున్సిపాలిటీ బిల్లు సిటీకి సంబంధించినవరావి గురించి ఒక నిమిషం ఆలోచించండి. సర్వసుఖాలు అనుభవించ

డానికి పట్టణాలలో వున్నవి. విద్య, వైద్య సౌకర్యాలు, రోడ్ల వ్యవస్థ, మంచి నీటి వ్యవస్థ సర్వం అన్నీ పట్టణవాసులకు అంకితం అయినవి కాని గ్రామీణ ప్రాంతాలకు న్యాయమైన చెందడం లేదు. ఇక్కడ విద్యావంతులైన శాసనసభ్యులు కూర్చున్నారు. తాలూకా గ్రామ లెవలునుండి వచ్చినవారు. అయినా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవడం లేదు పార్టీ క్రమశిక్షణకు లోబడి
12-10 p. m. మాట్లాడకుండా నోరు మూసుకొని ఎందుకు వుండాలో అర్థం కావడం లేదు ముఖ్యంగా గ్రామాల్లో మరుగుదొడ్లు లేవు వంద సంవత్సరాలు అయినా వైద్య, విద్యా, సురుకు రోడ్ల సౌకర్యం, ట్రాన్స్‌పోర్టేషను వస్తుందనే నమ్మకం లేదు. ఎంతకాలం యీ గ్రామీణ ప్రాంతాలు యిలా వుండాలి? గ్రామాలనుండి వచ్చి పట్టణాలలో యిండ్లు కట్టుకొని యిక్కడే వుండాలనే ఆలోచన ఎంతవరకు అయితే పోదో అంతవరకు గ్రామాలు అభివృద్ధి కావని నా నమ్మకం. దేశంలో కష్టపడేది ఒకరు అనుభవించేది మరొకరుగా జరుగుతున్నది. ఆహార ధాన్యాలను పండించడానికి అక్కడ సుఖంలేకుండా వారు కష్టపడుతూ వుంటే యిక్కడ విలాసాలు, విందులు, వినోదాలు అనుభవిస్తున్నారు. వారికి అవకాశం కల్పించాలి. మనం అనుభవించే దానిలో వారికి ఒక న్యాయమైన అందజేయడానికి కృషిచేయడం లేదు. ప్రభుత్వం ముందుకు వచ్చి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధిలోకి తీసుకు రావాలనే జిజ్ఞాస ప్రభుత్వానికి వుండితీరాలి. గ్రామీణ ప్రాంతాల గురించి యిప్పుడు ఆలోచన లేకపోయినా వచ్చే సంవత్సరం అయినా క్రొత్త పథకం తెచ్చి చేయవచ్చు. కాని ఆలోచన లేదు. పట్టణాలు చూడండి ఎక్కడ చూచినా మెర్క్యురీ లైట్సు రాత్రి పగలా అనిపించే విధంగా వున్నాయి. రైతులకు కరంటు సప్లయిలేదు. రైతులు నానా అవస్థలు పడుతూవుంటే లైటు వుండదు. ఎందుకు ప్రాధాన్యత యివ్వరు? అది అసమంజసం, అన్యాయం. మెజారిటీగా వుండి విద్యావంతులు అయి వుండి నెగ్లెక్టు చేయడం పాపం అంటాను. మనకన్నా చిన్నవాడిని అభివృద్ధిలోకి తీసుకురావాలనే లక్ష్యం వుండాలి. దానిని తోసివేసి వారి శ్రమను అనుభవించి ఏమాత్రం వారికి భాగస్వామ్యం యివ్వకుండా వుండడమనేది పాపం. పురుషార్థం కాదు. అందుకని యీ బిల్లు నిష్ప్రయోజనమని మంత్రిగారికి విన్నవించుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ కె.వి. వెంకటసుబ్బారెడ్డి (నెల్లూరు):— అధ్యక్షా, ఈనాడు మంత్రిగారు ప్రవేశపెట్టిన మున్సిపాలిటీ బిల్లుతో ఏకీభవిస్తున్నాను. 65లో మున్సిపాలిటీ యాక్టును సవరించడం జరిగింది. కాని ప్రజల భావాలకు పరిస్థితులకను కూలంగా సవరించడం జరగలేదు. 65 యాక్టులో వున్న లోపాలను యీనాడు ప్రజలు ఎదుర్కొంటున్నారు. అది ఎక్కువ మదరాసు యాక్టునుబట్టి పాత పద్ధతిలో పెట్టారు. ఈ రోజు వున్న సమస్యలను పరిష్కారం చేయాలంటే సవరించాలన్నప్పుడు ఆ యాక్టుకు సమగ్రమైనటువంటి స్వరూపం యిస్తే తప్ప అర్బన్ ఏరియాలో వున్న పేద ప్రజానీకానికి సేవ చేసినవారం కాము. ముఖ్యంగా టౌను ప్లానింగు యాక్టు వుంది. రెవిన్యూ లే అవుట్స్ అంటున్నాం. ఇప్పుడు 10, 15 అంకణాలకు పెచ్చు యివ్వడం లేదు. ప్లాను వేసుకుంటే రూల్సుకు

అనుకూలంగా లేదని పర్మిషను యివ్వడం లేదు. ఒక వైపు తుఫాను భీభత్సం వల్ల పూరిండ్లు కొట్టుకొని పోయి ప్రజలు బాధపడుతున్నారు. గట్టిగా కట్టుకుందా మంటే [illegible] అడ్డు వస్తున్నాయి. [illegible]లో రెండు అంకణాలు యిచ్చినప్పుడు పొరుగు [illegible] ముందు పదిఅడుగులు, వెనక ప్రక్కల అయిదు అడుగులు వదిలి వేసే [illegible] వుండినది. [illegible] యిచ్చేది 15 అంకణాలు [illegible] రూల్సును సవరించకపోతే యిండ్లు కట్టుకోలేకుండా తుఫాను భీభత్సానికి గురి అవుతున్నారు. మనం [illegible] సవరించి యీనాటి పరిస్థితులకు అనుకూలంగా చేయాలి.

ఈ ఎలక్షన్సు మనం అనుకున్నంత త్వరితంగా జరుగలేదు. పది ఏండ్లు ఎలక్షన్సు జరగనందున ఎన్నో అపవాదులకు దారి తీస్తున్నది. కమీషనరు ఒకరే పరిపాలన చేసేటప్పుడు విశేష అధికారాలు వుండడంవల్ల ఏ విధంగా అన్యాయాలు జరుగుతున్నాయో పరిస్థితులు [illegible] చూస్తే తెలుస్తుంది, లక్షల రూపాయలు దోపిడి జరుగుతున్నది, రోడ్సు విషయం మిత్రులు చెప్పారు, కడుపు తరుక్కుపోయే విధంగా లక్షల రూపాయలు వ్యయం చేస్తూ వుంటే ప్రాక్టికల్‌గా రోడ్ వుంటున్నదా అనేది ఆలోచన. వేసిన నెలకే పోతున్నది, [illegible] మీద మెటల్ కలక్టు చేసి రోడ్సు వేస్తున్నారా అంటే ఏవో లారీలు ఎప్పుడో తెచ్చి పైన యిసుక పోసి చేస్తున్నారు. మనం ప్రజల నుంచి వసూలు చేసి వెచ్చించే డబ్బు అంతా కూడ వెనుకాల వున్న [illegible] అధికారులకో కంట్రాక్టర్సుకో పోతున్నది. నెల్లూరు గురించి ముఖ్యంగా మనవి చేస్తాను. గత రెండు సంవత్సరాలలో కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం [illegible] యడంవల ఒక సంవత్సరములోపలనే అన్నీ పోయాయి. ఒక ప్రిస్క్రిప్షన్ వుండాలి. రూల్సుకు అనుకూలంగా జరుగాలంటే కౌన్సిల్స్ ముఖ్యం, విశేష అధికారాలు ఒకరికే వుండడంవల్ల ఆయన, కంట్రాక్టర్సు పంచుకునే పరిస్థితి వుంటున్నది. కౌన్సిల్స్ వుంటే అదుపు వుంటుంది రెప్రసెంటేటివ్స్ లేక పోవట్స్‌వల్ల ప్రజలు యిబ్బంది పడుతున్నారు. ఈనాడు తుఫాను భీభత్సంవల్ల నెల్లూరు ఒంగోలులో గుడిసెలు నేలమట్టం అయ్యాయి. ముఖ్యమంత్రిగారు నెల్లూరు వచ్చినప్పుడు ఒక కన్సెషను అడిగాను. సైక్లోనులో పడిపోయిన ఇండ్లను గట్టిగా కట్టుకోడానికి జనరల్‌గా అడిగినా పర్మిషను యివ్వాలి. ప్లాను ప్రకారముగా కట్టుకోవాలంటే వారికి యిచ్చిన డబ్బు దుర్వినియోగం అవుతుంది, అది తొందరగా అయ్యే పని కాదు. తుఫాను భీభత్సములో పూరిగుడిసెలు పోయినవారు ఇటు రాయితో కట్టుకోడానికి ఉదారముగా పర్మిషను యివ్వాలని, కాగితం రూపేణ తెలిపినా కూడ వారికి ఆర్డరు యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు: — అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీసు 2.20 p.m.
మరియు గ్రామ పంచాయతీలకు పెట్టినటువంటి సవరణ 1979 బిల్లును నేను సమర్థించలేక పోతున్నాను. [illegible]ందటిసారి కేవలం జనాభా ప్రాతిపదికపైన చేయడం న్యాయం కాదు. పురపాలక సంఘం యొక్క రాబడి, పురపాలక సంఘాల

యొక్క వాణిజ్య వ్యవహారాలను దృష్టిలో పెట్టుకొని చేస్తే బాగుంటుందని చాల స్పష్టంగా చెప్తే తాను పట్టిన కుందేలుకు మూడు కాళ్ళు అన్నట్లు 25 వేల జనాభా లోపలవన్నీ పంచాయతీలని, 25 వేలకు పైన ఉన్నటువంటి మునిసిపాలిటీలని మరల సవరణ ప్రతిపాదించడం చాలా శోచనీయం. ఇప్పుడు మరల 25 వేల జనాభావరకు ఒక మునిసిపాలిటీ, దానిక్రింద స్పెషల్ గ్రేడ్ పంచాయతీ అట. నీ ఎడమ చేయి తీసి నా పురచేయి పెడతానన్నట్లు ఉంది. లోగడ 2 సంవత్సరాల ఇంటర్మీడియట్ ఉండేది 2 సంవత్సరాల డిగ్రీ కోర్సు ఉండేది. అది తీసి ఒక సంవత్సరం పి.యు.సి. పెట్టి 3 సంవత్సరాల డిగ్రీ కోర్సు పెట్టారు. మళ్ళీ అది తీసి 10వ తరగతి అన్నారు ఒక్కొక్కరు వచ్చినప్పుడు ఏదో మార్పు చేయాలని చేయడం తప్ప మరొకటి కాదు. ఈవేళ మునిసిపాలిటీ అయినా దానికి వచ్చే రాబడి విషయం చాలా ప్రధానమైన విషయం. ఈనాడు ఎక్కువ పంచాయతీలలో కాని మునిసిపాలిటీలలో కాని దానికి వస్తున్నటువంటి ఆదాయంలో నూటికి 80 రూపాయల వరకు ఎస్టాబ్లిష్‌మెంటుమీద, ఎలక్ట్రిసిటీ ఖర్చుల మీద ఖర్చు అవుతున్నది. కొత్తగా రోడ్లు వేయాలని అన్నా, డ్రెయినేజి ఫెసిలిటీసు కలుగజేయాలని అన్నా అసలు స్కోపు లేకుండా పోతున్నది. మాకు ప్రక్కన కృష్ణానది ఉంది. విజయవాడలో ఆ కృష్ణను ఆనుకొని ఉన్న కృష్ణ లంకలో మంచినీటికి ప్రాబ్లం ఉంది. ఆ ప్రక్కనే నది ఉన్నా అక్కడ డ్రెయినేజి ప్రోబ్లం అధికంగా ఉంది. మా జిల్లాలో గుడివాడ కాని బందరు మునిసిపాలిటీ కాని చాలా అధ్వాన్నమైన స్థితిలో ఉన్నాయి. వాటిని ఏ విధంగా మెరుగు పరచాలనే ఆలోచన చేయవలసిన అవసరం ఎంతో ఉంది. కో ఆపరేటివ్స్‌లో ఎలక్షన్లు పెట్టాము, మునిసిపాలిటీలకు ఎలక్షన్లు పెడతామని మంత్రి గారు చెబుతున్నారు. పెడతే సంతోషమే కాని మీరు ఈ యాక్టును ఏ విధంగా చేస్తారో తెలియదు. రేపు దీనిని కోర్టుకు తీసుకొని వెళితే కాన్సిల్ కావడం, 8 మాసాలు పోస్టుపోన్ కావడం జరుగుతుంది. ఇట్లాగ జరుగుతూ వస్తున్నది. మీరు భవిష్యత్తులో ఇట్లాగే చేస్తూ వస్తారు కూడా. మీకు ఒక వెస్టెడ్ ఇంట్రెస్టు ఏర్పడింది. మీరు ఈనాడు మంత్రులుగా కుర్చీలలో కూర్చున్నారు. మొన్నటివరకు పంచాయతీ సమితులకు ఎలక్షన్లు జరుగుతాయంటే ఒక్కొక్క సమితి ఏరియానుంచి 5, 6 మంది చొప్పున టికెట్ కోసం హైదరాబాద్ చుట్టూ తిరిగిన విషయం అందరికి తెలుసు మీ దగ్గరకు 5, 6 మంది వస్తే మీరు ఎంతమందికి టికెట్ ఇస్తారు, ఒక్కరికి ఇస్తారు. మిగిలిన ఐదుగురు మీకు వ్యతిరేకం అవుతారు. పూర్వం శ్రీమతి ఇందిరా గాంధీ బ్రహ్మాండంగా వెలిగిన రోజులలో కొన్ని రాష్ట్రాలలో పంచాయతీలకు కాని మునిసిపాలిటీలకు కాని 15 సంవత్సరాలు ఎలక్షన్లు పెట్టలేదు ఈవేళ అదే పరిస్థితి ఉంది. మీరు ప్రజలను చీట్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యంమీద మీకు విశ్వాసం లేదు. ఇది చాలా శోచనీయమైన విషయం. మీరు పంచాయతీల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈవేళ మునిసిపల్ ఏరియాలలో, టౌన్సులో సిటీ బస్‌లు ఉన్నాయి. పది మంది పిల్లలు బయలుదేరి రాళ్లు వేస్తే లేక నాలుగు

జెండాలు పట్టుకొని హడావిడ చేస్తే ఉన్న బస్‌లు తీసివేసి ఆర్.టి.సి. బస్‌లు వేస్తున్నారు. గ్రామాలలో బస్‌లు చాలడం లేదు. గ్రామంలో బస్‌లకోసం 4, 5 గంటలు వేచి ఉండవలసిన పరిస్థితి ఉంది. వారికి రాళ్లు వేయడం చేత కాదనా? పదిమంది ఊరేగింపుగా కలెక్టరు దగ్గరకు వెళ్లి ఆందోళన చేసేస్థితి లేదనా? మీరు ఆ గ్రామాలలోని ప్రజల అవసరాలను విస్మరించి ఎంతసేపు మీరు పట్టణాలను చూస్తే చాలా తీవ్రమైన పరిస్థితులు వస్తాయి. గ్రామాలలోని ప్రజలు సంఘటితమై వారికి సంబంధించిన విషయాలమీద బజారులో పడే పరిస్థితి ఇదివరకు లేదు కనుక ఇప్పుడూ లేదని అనుకుంటే చాలా పొరపాటు. మీరు గ్రామ పంచాయతీ విషయములో తగు శ్రద్ధ తీసుకొని పంచాయతీ మునిసిపల్ ఎలక్షన్సు సత్వరంగా జరిపించి వాటి అభివృద్ధి సాధించడానికి తగిన అవకాశాలు కలుగజేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యావతి (నిడుమోలు):—గ్రామ పంచాయతీలలో కాని పంచాయతీ ఏరియాలలో కాని సందులలో, గొందులలో లైట్సు లేవు. మా ప్రాంతంలో ఒక స్త్రీ ట్యూబెక్టమీ ఆపరేషను చేయించుకొని సందులలోనుంచి తన ఇంటికి భర్తతో వెళుతూ ఉంటే రౌడీ మూక భర్తను కొట్టి ఆ స్త్రీని బలాత్కరించిన సంఘటన ఉన్నది. కాబట్టి అటువంటి సంఘటనలు జరుగకుండా వీధులలో లైట్సు ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. వీధులు పరిశుభ్రంగా ఉండేటట్లు కూడా చూడాలని మనవి చేస్తున్నాను. పంచాయతీలకు, మునిసిపాలిటీలకు త్వరలో ఎలక్షన్సు జరిపితే ప్రజలకు మేలు చేసినవారం అవుతామని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, దీనిని పంచాయతీరాజ్ మినిస్టరుగారు గత శాసనసభలో తీసుకొని వచ్చారు. అప్పుడే నేను చెప్పాను. వారు 22 వేల జనాభా ప్రాతిపదికపైన విభజించడం అనేది కోర్టులో నిలబడదని చెప్పాము. ఆ రోజున చెబితే జనాభా ప్రాతిపదికపైన మేము చేస్తున్నాము, స్పెషల్ గ్రేడ్ పంచాయతీగా దీనిని కేటగిరైజు చేస్తున్నాము అనిచెప్పి నేను చెప్పినదానిని అంగీకరించలేదు. నేను హైకోర్టు చెప్పినదానిని చదువుతాను.

"The A, P. High Court has in its judgment dated 5th Feb. 1979 in Writ Petion No. 4627 of 1978 held that this power of the Municipalies having a population of less than 25000 is discrimintory and not automatic and should take into consideration the other factors like the income of the concernd Municipaliy, its commercial importance, etc,"

ఆవిధంగా ఇన్‌కం, కమర్షియల్ ఇంపార్టెన్సు వీటిని తీసుకొని నిర్ణయం చేయాలే 12.30 p.m.
గాని ఎక్కువ పాపులేషనుపైన చేస్తే అది న్యాయం కాదు, అది నిలబడదు అని చెప్పాము. అయినప్పటికి అది పాస్ అయింది.

Mr. Deputy Speaker:—That was according to the previous Act.

శ్రీ పూల సుబ్బయ్య :—ఎగ్జాంప్ట్. అయితే అప్పుడు కూడా మరల అక్కడ తీసుకురాలేదు. అక్కడనుంచి తీసివేసి ఇక్కడ మునిసిపాలిటీలలో తీసుకువచ్చారు. దీనిని అక్కడ హైకోర్టు అట్లా చేశారు కాబట్టి దానిని ఓవర్‌కం చేసేదానికి గవర్నమెంటు చేసి ఇక్కడ మరల మున్సిపాలిటీలో తీసుకువచ్చారు. ఇక్కడకూడ అది నిలబడదు. ఎందుకంటే 1971 సెన్సస్ ప్రకారంగా వారు దానిని కేటగరైజు చేస్తున్నారు. మనం ఇప్పుడు వున్నది 1979 లో. ఇప్పుడు వున్న పాపులేషన్ ఏమిటి? ఆరోజున 25 వేలకు తక్కువగా వున్న పాపులేషను ఈరోజు 35 వేలు అయింది. నేను స్పష్టంగా చెబుతున్నది ఏమిటి? ఇప్పుడు మార్కాపురం వున్నది. మార్కాపురం ఆరోజున 350 జనాభా తక్కువ 1971 కి. ఈ రోజున 82 వేలు అయింది. రేపు 81 న ఆటోమేటిక్‌గా వారియొక్క క్రిటీరియా ప్రకారంగా అది మున్సిపాలిటీ కావాలి. అందువల్ల ఈరోజు డిగ్రేడు చేయడం మరల వచ్చే సంవత్సరమే దీనిని మున్సిపాలిటీగా అప్‌గ్రేడు చేయడం ఇది న్యాయం కాదు. ఇది కోర్టుకు పోయినాగాని నిలబడదు. అందువల్ల మీరు దీనిని ఉపసంహరించుకోండి. ఇక్కడ ఇంకొకటి ఇచ్చారు. It was also decided to make consequential amendment to Section 4A and 71 of A.P. Gram Panchayats Act, 974. అందువల్ల నేను చెప్పినాను. ఇది ఏదో ఒక రాజకీయ ఉద్దేశ్యము తప్ప లేకపోతే న్యాయరీత్యా ఆలోచనచేస్తే ఇదికాదు. 17 మున్సిపాలిటీలను వారు స్పెషల్ గ్రేడు మున్సిపాలిటీలుగా చేయడంలో అసలు వారికి వచ్చినటువంటి ప్రయోజనం ఏమిటి? అందువల్ల ఏవో కొన్ని మోటివేషన్స్‌తోటి, కొన్ని ఉద్దేశాలతోటి ఈ పరిపాలనను దెబ్బకొట్టబోకండి. ఇది న్యాయం కాదు. హైకోర్టు ఇచ్చినటువంటి ఆ తీర్మానాన్ని ఆ జడ్జిమెంటుని గౌరవించండి. గౌరవించి దీనిని ఉపసంహరించుకోండి. మీరు ఉపసంహరించుకోకుండా పాస్ చేశారా ఆ చట్టానికి ఏ గతి అయితే పట్టిందో అదే దీనికికూడా పడుతుంది. ఒకసారి ఆలోచన చేయండి. పాస్ చేస్తే మాకు ఏమీ అభ్యంతరము లేదు. అయితే అది బాడ్ లా లాగ హైకోర్టులో కొట్టివేస్తే, it reflects on the whole House- అందువల్ల మీరు దీనిని దృష్టిలో పెట్టుకొని మరొకసారి ఆలోచన చేసి ఈ బిల్లుని ఉపసంహరించుకోండి అని నేను కోరుతున్నాను.

శ్రీ పి. వి. చౌదరి :—అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్నటువంటి 82 మున్సిపాలిటీలలో 16 మాత్రం 25 వేల జనాభాకి తక్కువగా ఉన్నటువంటి వాటిని స్పెషల్ గ్రేడు పంచాయతీలుగా చేయడం జరిగింది. కొంతమంది మిత్రులు కోర్టుకు పోయినటువంటి విషయం ఇప్పుడే పూల సుబ్బయ్యగారు చెప్పిన విషయం వాస్తవం. హైకోర్టువారు వీటిని స్పెషల్ గ్రేడు పంచాయతీగా చేసే సందర్భంలో జనాభా ఒకటే కాకుండా మరి దానియొక్క ఆదాయాన్ని కమర్షియల్ ఇంపార్టెన్సుని కూడా దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒకటి చేయమన్నారు. ప్రభుత్వం ఇప్పుడు అనుకున్నది పాపులేషన్ మాత్రం దృష్టిలో పెట్టుకొని చేసే ఉద్దేశం చేతనే యిది చేయబడిందికాబట్టి మరి ఇప్పుడు ఈ బిల్లు రూపముగా మరల తీసుకొని రావడం

జరిగింది మరి ఇప్పుడు ఏమి లాభం ఉంటుంది అని పూల సుబ్బయ్యగారు అన్నారు.

శ్రీ పూల సుబ్బయ్య :—అక్కడ అదే పద్ధతిలో క్రింద పెట్టారు. 25 వేల జనాభా ప్రాతిపదికపైన కొట్టేశారు. మరల మీరు ప్రవేశ పెడుతున్నారు. కొట్టి వేయమని మంత్రిగారు ఎలా భావిస్తున్నారు.

శ్రీ పి. వి. చౌదరి :—లేదండి. వారు ఆదేశం ఇచ్చారు. మరల దానిని పండా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ చేయమని. మరి ఏమి లాభం వుంటుంది ఈ స్పెషల్ గ్రేడు పంచాయతీగా చేస్తే అంటే ఇప్పుడు మున్సిపాలిటీకి ప్రభుత్వం టాక్సునుంచి సెస్ రూపముగా కొంత పంచాయతీలకు వస్తుంది. ఇది అందరికీ తెలిసినటువంటిది. వారికి తెలియనటువంటిది కాదు. ప్రస్తుతం ప్రభుత్వం ఫుడ్ ఫర్ వర్కు క్రింద ఎన్నో పంచాయతీలలో ఎన్నో పనులు పెరుగుతున్నటువంటి విషయం కూడా గౌరవ సభ్యులకు తెలిసినటువంటిదే. అలాంటి సదుపాయాలు అన్నికూడా వీటికి ఉంటుంది అనే ఉద్దేశముతోనే దీనిని తీసుకొనిరావడం జరిగింది అని వారికి మనవి చేస్తున్నాను. హైకోర్టుకూడా మీరు 71 సెన్సస్‌ను తీసుకోమని చెప్పి, ఇప్పుడు వెంటనే ఎక్కువ వుంది అన్నారు. ఆటోమేటిక్‌గా జనాభా 25 వేలకి ఎక్కువ అయితే అది మున్సిపాలిటీగా మారేదానికి కూడా అవకాశం వుంది అనేది గౌరవ సభ్యులకు తెలియనటువంటిది కాదు. ఈ పరిస్థితులలో ఈ బిల్లుని తేవడం జరిగింది. ఆమోదించవలసిందిగా నేను కోరుతున్నాను.

Mr. Deputy Speaker.—The question:

"That the Andhra Pradesh Municipalities and Gram Panchayats (Amendment) Bill, 1979 be taken into consideration."

The Motion was adopted.

Clauses 2, 3, 4 and 1 Enacting Formula & Long Title.

Mr. Deputy Speaker: The question is:

"That Clauses 2, 3, 4 and 1 Enacting Formula and Long Title do tand part of the Bill."

The Motion was adopted and Clauses 2, 3, 4 and 1 Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. V. Chowdary:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities and Gram Panchayats (Amendment) Bill, 1979 be passed."

Mr. Deputy Speaker;—Motion moved.

The question is:

"That the Andhra Pradesh Municipalities and Gram Panchayats Amendment) Bill, 1979 be passed."

The Motion was adopted and the Bill was passed.

The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979.

Sri P. V. Chowdary:— Sir I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979 be taken into consideration."

Mr. Deputy Speaker:—Motion moved.

(Mr. Speaker in the Chair)

శ్రీ కొరటాల సత్యనారాయణ :— అధ్యక్షా, ఈ 79 మార్చినుంచి 80 మార్చివరకు ఈ స్పెషల్ ఆఫీసర్ల యొక్క ఆఫీసస్‌ను కొనసాగించడానికి ఉద్దేశించబడింది ఈ సవరణ. దీనిలో చెప్పిన కారణాలు, ఇంతకుముందు ప్రవేశపెట్టిన సవరణలు ఏదైతే ఉన్నాయో, 18 సంవత్సరాలు ఉన్నటువంటి వారికి ఓటు హక్కు ఇచ్చాము రిజర్వేషన్లు ఇచ్చాము. ఇవి అన్ని ఆచరణలో పెట్టడానికి ఎలక్టరల్ రోల్సు తయారు కావడానికి టైము కావాలి కాబట్టి మేము ఈ ఎక్స్‌టెన్షన్ కోరుతున్నాము అని. అది సరి అయినది కాదు. ఎలక్టరల్ రోల్సు అన్ని ప్రిపేరు అయ్యాయి. రిజర్వేషన్ల విషయం కూడా పూర్తి అయింది. కమీషనర్లు ప్రభుత్వానికి పంపారు. అవి ప్రభుత్వం ముందు ఉన్నాయి. అందుచేత అవి ప్రిపేరు కావాలి అన్నది వాస్తవమైన విషయం కాదు. ప్రభుత్వము ఈవేళ ఎన్నికలు జరపడానికి తాము సిద్ధముగా లేకపోవడంవల్లనే ఇట్లా అంటున్నారు. 1969లో మనకు ఈ ఎన్నికలు జరిగాయి. ఇప్పటికే పది సంవత్సరాలు అయింది. దానిని మరొక సంవత్సరంపాటు పొడిగించాలి అంటే బాగాలేదు. మినిష్టరుగారు మాత్రం తప్పకుండా ఎన్నికలు జరుపుతాము, నేను ఆపోం ఎన్నికలు జరపలేదా అని అంటున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా వెంటనే మేము జరుపుతాము అని చెప్పారు. ఈమార్చి కాకపోతే ఏప్రిల్‌లో జరుపుకోవచ్చు, లేదా మే లో జరుపుకోవచ్చు. రెండు మాసాలు ఎక్స్‌టెన్షన్ అడిగితే అర్థముండేది. కాని 80 మార్చివరకు పొడిగింపు అడుగుతున్నారు అంటే— ఇంతకుముందు మిత్రులు చాల మంది చెప్పారు. నేను చెప్పవలసిన అవసరం లేదు. 5 సంవత్సరాల నుంచి మున్సిపాలిటీలు స్పెషల్ ఆఫీసరు పాలనలో ఉన్నాయి. అది చాల పెద్ద టైము. పంచాయతీలలో మాత్రం ఎన్నుకోబడిన సర్‌పంచ్‌లు, ఉన్నారుగానీ మున్సిపాలిటీలకు వచ్చేప్పటికి స్పెషల్ ఆఫీసర్స్ ఉన్నారు. 1974 లో ఈ స్పెషల్ ఆఫీసర్స్ పరిపాలన వచ్చింది. చాలకాలం అయింది. మొత్తం మున్సిపల్ పరిపాలన ఒక్క అధికారి కొనసాగించడం నిరంకుశత్వంగా ఉంటుంది, ప్రజల అవసరాల పట్ల వారికి శ్రద్ధ లేదు. పన్నులు వసూలు రివిజన్ ఆఫ్ టాక్సెస్ మాత్రమే వారికి ప్రధానంగా కనుబడుతోంది. అంతే తప్ప ప్రజల కనీస అవసరాలను చూడడం లేదు. ఇప్పుడు పేద ప్రజలు నివశించే ప్రాంతాలలో పెద్దపెద్ద పట్టణాలలో దాదాపు లివ వంతు ఉంటున్నాయి. మనం ఈ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆర్థిక వనరులు ఏ మేరకు ఖర్చుపెడుతున్నాము ? ఈనాడు మనం చూస్తే ఆ

ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం మురుగు పారుదల సౌకర్యం లైటు సౌకర్యం లేదు. అన్ని మున్సిపాలిటీలలోనూ కూడా ఇదే పరిస్థితి. ఈ రకమైన అధికారుల జులుం సాగుతోంది, అధికారుల ఇష్టాయిష్టాల మీద సాగుతోంది. ప్రజావసరాలు నిర్లక్షం చేయబడ్డాయి. ఇంకొక విషయం ఏమిటంటే ఖర్చు పెడుతున్న డబ్బు కూడా చాలా దుర్వినియోగం అవుతున్నదని మనవి చేస్తున్నాను. ఈ మునిసిపాలిటీలలో ప్రతి చిన్న పని కావాలన్నా అవినీతికి పాల్పడుతున్న తీవ్రమైన పరిస్థితి ఈనాడు వుంది. అధికారులు, కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడి వాళ్లకొక పండుగలా గడచిపోతున్న పరిస్థితి వుంది. అవినీతి ఏ స్థాయిలో వుందంటే మునిసిపాలిటీలలో ఎక్కడ వెళ్ళినా కూడా ఇది ఒక సామాన్య విషయంగా కనిపిస్తుంది. ఇంకా ఈ అవినీతిని పొడగించాలి అంటే సామాన్య ప్రజానీకం అవసరాలను నిర్లక్ష్యం చేయడం తప్ప మరొకటి కాదు కాబట్టి ఈ కాలాన్ని పొడగించడం ఏ విధంగానూ సబబైంది కాదని చెబుతున్నాను. 12 40 p.m.

శ్రీ పి జనార్ధన్ రెడ్డి :— అధ్యక్షా మహాశయా ! ఈ మునిసిపాలిటీస్ ఎమెండ్‌మెంట్ బిల్లును ఎందుకు తెచ్చారో అర్థం కాకుండా వుంది. ప్రజాస్వామ్యానికి మూలం అయినటువంటి గ్రామ పంచాయితీలలోనూ, పంచాయితి సమితులలోనూ, మునిసిపాలిటీలలోనూ ప్రజాస్వామ్యం అనేది లేనప్పుడు ఇక్కడ లెజిస్లేచర్‌లలోనూ, పార్లమెంట్‌లోనూ ప్రజాస్వామ్యం వుందంటే అది నమ్మశక్యం కాకుండావుంది సైద్ధాంతికంగా కూడా ఆ విషయాన్ని బలపరచడానికి ఆధారాలు లేవు. ఈ మున్సిపాలిటీలలోనూ, జిల్లా పరిషత్‌లోనూ, పంచాయితి సమితిలలోనూ స్పెషల్ ఆఫీసర్లను వేసి 10, 12 సంవత్సరాలనుండి రాజ్యం చేస్తున్నారు కాంగ్రెస్-(ఐ) వారు. డెమాక్రసికి బేసిక్ యూనిట్ అయినటువంటి గ్రామ పంచాయిలోనూ, పంచాయితి సమితులలోనూ, మునిసిపాలిటీలలోనూ వీళ్ళకు నమ్మకం పోయింది. తహసిల్దార్లను, కలెక్టర్లను, ఆఫీసర్లను వేసుకొని ఏదో స్లోగన్స్‌ద్వారా వోట్లు సంపాదించుకున్నాం కాని ప్రజాసేవ చేసి ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వాన్ని తేవాలనే ఆకాంక్ష వారికి లేదు. ఉపాధ్యక్షా! మీరు హైదరాబాదు వాస్తవ్యులు. మీకు ఇక్కడి సంగతులు తెలుసు. ఇక్కడి స్పెషల్ ఆఫీసర్ ఫోర్స్‌బుల్‌గా సెలవు పెట్టారు ఈ స్పెషల్ ఆఫీసర్స్‌ను పెట్టింది ఫండ్స్ కలెక్షన్స్ కోసం అని ప్రతీతి. అది నిజమో, అబద్ధమో కాని ఎవరైనా స్ట్రిక్ట్ స్పెషల్ ఆఫీసరు వుంటే వాళ్ళను బదిలీ చేయండి, వాళ్ళచే ఫోర్స్‌బుల్‌గా లీవ్ పెట్టించడం జరుగుతోంది. వీరికి ప్రజాసామ్యంలో విశ్వాసం వుంటే గత పది సంవత్సరాలుగా ఎన్నికలంటే ఎందుకు భయపడుతున్నారో తెలియదు. దీనికి ముఖ్య కారణం అధికార దాహమే అని నేను మనవి చేస్తున్నాను. అధికారాన్ని నిలబెట్టుకోవాలంటే సంఖ్యాబలమే కాదు, డబ్బు బలం కూడా అవసరమని గుర్తించారు మన నాయకులు. ఆ డబ్బు బలంకావాలంటే జిల్లా పరిషత్తులకు ఎన్నికలు వద్దు పంచాయితీ సమితులకూ, మునిసిపాలిటీలకూ, కార్పొరేషన్స్‌కూ ఎన్నికలు వద్దు, ఇవన్నీ ఆఫీసర్లుద్వారా నడుపుతాం అంటున్నారు. ఒక పౌన్ కోసం పర్మిషన్ పెట్టు

కోవాలన్నా. చివరకు స్లమ్ ఏరియాలో వుండే కూలివాడికి కూడ ఏదైనా పని కావాలన్నా వాడు మంత్రిగారి సిఫార్సు తేవాలి. ఒక ఏజెంటును వెంటపెట్టు కొని పోవాలి. ఈ తతంగానికంతా సోపానం స్పెషల్ ఆఫీసరు వాళ్ళు చెప్పి నట్టు వినకపోతె ట్రాన్స్ ఫర్ చేయిస్తాం. ఫోర్స్ డుల్‌గా రిటైర్ చేయిస్తాం, లేక పోతె చార్జిషీట్ పెడతాం అని ఈ విధంగా స్పెషల్ ఆఫీసర్స్‌ను చేతిలో వుంచు కొంటున్నారు. కాబట్టి ఈ విధంగా ప్రజాసామ్యాన్ని నడపడం సబబు కాదు. దానికి ఏదో ఒక మార్గాన్ని మనం కనిపెట్టాలి. గిరిజన్నుకు ఇస్తున్నామన్నారు. ఇంతకుముందు ఒకసారి 18 సంవత్సరాల వారికి మేము ఓటుహక్కు కల్పి స్తున్నాం కాబట్టి వారిని ఎన్యూమరేట్ చేయడానికి ఒక సంవత్సరం కావాలి అన్నారు. ఇప్పుడు గిరిజనులను ఎన్యూమరేట్ చేయడానికి రెండు సంవత్సరాలు కావాలంటారు, చెన్నారెడ్డిగారు. గిరిజనుల మీద స్త్రీలమీద చాలా ఆప్యాయత ప్రేమ వుంది. అది చాలా విచిత్రమైంది ఏదైనా ఎమెండ్‌మెంట్ తేవాలంటే అన్ని కుణ్ణంగా ఆలోచించి తెస్తారు కాని ఇట్లా రోజుకొకటి ఇష్టంవచ్చినట్టు చేయడం బాగాలేదు. కొంతమంది ఆఫీసర్లు మీకు వ్రాసి యివ్వడం, దానిని మీరు అమలు పరచడంవల్ల ప్రజల ఘోష ఇట్లావుంది. పోనీ ఆ ఎమెండ్‌మెంట్ అయినా అసెంబ్లీలో వస్తుందా అంటే అట్లా రావడంలేదు. గవర్నరుగారి ద్వారా ఒక ఆర్డినెన్స్ జారీ చేయడం జరుగుతుంది ఇది ఈ స్పెషల్ ఆఫీసర్ల పాలనను మేము మా పార్టీ వారం వ్యతిరేకిస్తున్నాం. ఈ స్పెషల్ ఆఫీసర్సు వచ్చినప్పటి నుంచి, నాలుగంతస్థులు, పది అంతస్థుల బిల్డింగ్స్ లేస్తున్నాయే కాని ఎక్కడైనా ఒక్క స్లమ్ ఏరియా బాగుపడిందా అంటే లేదు. ఒక్క స్లమ్ ఏరియాలో స్ట్రీట్ లైట్‌గాని, నల్లా గాని వచ్చింది లేదు. గత 5, 10 సంవత్సరాల స్పెషల్ ఆఫీసర్ల దుష్పరిపాలనలో ప్రజల ఇబ్బందులు పెరిగిపోయాయి కాబట్టి మేము ఈ స్పెషల్ ఆఫీసర్ల ఎక్స్టెన్షన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.

శ్రీ పైడి శ్రీరామమూర్తి:- అధ్యక్షా, మునిసిపాలిటీస్, గ్రామ పంచా యితీలు, పంచాయతి సమితుల కాలపరిమితిని ఎక్స్‌టెండ్ చేస్తూ బిల్లును ప్రవేశ పెట్టారు. గతసారి ఇదే విధంగా తెచ్చినప్పుడు ప్రతిపక్ష సభ్యులు చాలామంది ఎన్నికలు జరపవలసిన అవసరాన్ని గురించి తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు లేకుండా ఒక స్పెషల్ ఆఫీసర్ ద్వారా పరిపాలన చేస్తామనే విషయాన్ని అధికార పక్ష సభ్యులు కూడా అంగీకరించలేదు. మిగతా రాష్ట్రాలలో చేసినా, చేయకపోయినా ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రం 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం అనేది ఒక ప్రధానమైన విషయం. శాసన సభలో ఏ రకంగా హరిజనులకు, గిరిజనులకు రిజర్వేషన్స్ కల్పించారో అదే విధంగా క్రిందిస్థాయిలోని గ్రామ పంచాయతీలలో కూడా రిజర్వేషన్స్ కల్పించి వాళ్ళ హక్కులను పునరుద్ధరించి, వాళ్ళను పైకి తీసుకురావాలనే ప్రయత్నం జరిగింది. ఇప్పుడు ఎన్యూమరేషన్ జరగాలి, ఇంతకు

ముందు 18 సంవత్సరాల వారికి ఓటు హక్కు ఇచ్చినప్పుడు, ఆ వయస్సుగల కుర్రవాళ్ళకు కాలేజీ చదువులు వుండడం, ఆ తరువాత వర్షాలు రావడం జరిగింది. ఏ పరిస్థితులలో అప్పుడు ఎలక్షన్స్ జరుపలేదన్నది ప్రతిపక్ష సభ్యులకు కూడా తెలుసు. బిల్లు వచ్చింది కాబట్టి దానిని విమర్శించాలనే దోరణిలో విమర్శించడం సబబు కాదని తోటి సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. ఇక పంచాయితీ వ్యవస్థలో చాలా వరకు శాసన సభ్యులను, ఇతర నాన్ అఫిషియల్స్‌ను కూడా నామినేట్ చేసారు. ప్రతి పక్ష సభ్యులు కానివ్వండి, ట్రెజరీబెంచెస్ నుండి కానివ్వండి ముందుగా ఎన్నికలు జరపాలని కోరితే జరపలేకపోతున్నాం. అఫిషియల్స్ వున్న బాడీలో ఒకరుకాని, ఇద్దరు గాని నాన్ అఫిషియల్స్ వున్నంత మాత్రాన వీళ్లు చేసే పొరపాట్లు ఏమీ వుండవు. వాళ్లకు అధికారాన్ని కేంద్రీకరించి యిచ్చేబదులు నాన్ అఫిషియల్స్‌ను కూడా కొంతమందిని వేస్తే బాగుంటుంది. ఒక తహసిల్దారును కలవాలంటే శాసన సభ్యుడు కూడా అరగంటపాటు వేచి వుండవలసినటువంటి ప్రస్తుత పరిస్థితులలో, ఒక సామాన్య పౌరుడు ఒక మునిసిపల్ కమిషనర్‌నుగాని, స్పెషల్ ఆఫీసరునుగాని కలవాలంటే రోజుల తరబడి వేచి వుంటేనేకాని రిప్రజెంట్ చేసుకోవడానికి వీలులేదు. వీరికి మనం టువేస్తున్నాం కాబట్టి మన కష్టాలను తీర్చగలడు అనే ఉద్దేశంతో ప్రజలు శాసనసభ్యుల వద్దకు చనువుగా రాగలుగుతున్నారు ఏ పార్టీకి చెందినవారైనా సరే ఒక శాసన సభ్యుణ్ని వీటిలో వేస్తే తప్పులేదు. నాన్ అఫిషియల్స్‌ను వేయడంలో తప్పు లేదు. పంచాయతీరాజ్ మినిష్టర్‌గారు కూడా యిక్కడేవున్నారు. పంచాయితీలకు కూడా ఇప్పుడు మనం ఎన్నికలు జరిపించడం లేదు ఎక్స్టెంషన్ చేసాం. రేపు ఎప్పుడు ఎన్నికలు జరిపిస్తారనేది సమస్య కాదు. ఎన్నికలు జరిపించాలనే వుద్దేశం మీకువుంది, ప్రజలు ఎన్నికలు కావాలంటున్నారు. ప్రతిపక్షాల వారుకూడా ఎన్నికలు జరిపించమని అడుగుతున్నారు 800 జనాభా కలిగినటువంటి గ్రామాలన్నింటినీ విడదీయడానికి కొంత టైము ఇచ్చారు. బైఫరికేషన్ కావాలన్నారు. ప్రపోజ్‌చేసిన క్రైటీరియా ప్రకారం వున్నటువంటి గ్రామాలను విడదీయమని మా జిల్లా శాసనసభ్యులం రిప్రజెంట్ చేసాం. మా దురదృష్టమో, ప్రజల అదృష్టమో కాని ఒక్కటి కూడా విభజన చేయకుండా మా రిప్రజెంటేషన్ రిజెక్ట్ చేసారు. మినిష్టరుగారికి కూడా అప్పీలు చేసాం. ఇప్పుడే ఎలక్షన్స్ జరగడం లేదు కాబట్టి పంచాయితీలను విభజన చేసే విషయంలో మాత్రం ఇంకా కొంచెం టైము యిచ్చి నోటిఫికేషన్ చేయాలని కోరుతున్నాను. ఇది జూన్ మాసం. ఇక నవంబర్, డిసెంబర్ వచ్చేటప్పటికి హార్వెస్టింగ్, థ్రాషింగ్ సీజను వస్తుంది. మళ్లీ కల్టివేషన్ టైము వస్తుంది కాబట్టి ఈ మూడు నాలుగు మాసాల్లో ఏ పరిస్థితిలోనూ ఎన్నికలు జరిపించలేము అందుచేత పంచాయితీలను బైఫరికేట్ చేసే విషయంలో ఎక్స్టెన్షన్ యివ్వవలసిందిగా వారిని కోరుతూ, మున్సిపాలిటీస్‌కు ఎన్నికలు జరిపి, వాటిలో నాన్ అఫిషియల్స్‌కు కూడా అవకాశం కల్పించాలని కోరుతూ ఈ అవకాశం నాకు యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

12-50 p. m. శ్రీ డి. చిన్న మల్లయ్య (ఇందుర్తి) :—అధ్యక్షా, మునిసిపాలిటీ పంచాయతీల యొక్క బిల్లును సవరిస్తూ మళ్ళీ పొడగించడం జరుగుతున్నది. మునిసిపాలిటి వ్యవహారాలలో 10 సంవత్సరాలుగా కౌన్సిలర్స్ లేకుండా పరిపాలన సాగిస్తూ ఉండే ఆఫీసర్స్ యొక్క విధానం, అక్కడ సాగుతున్న పని తీరు చూస్తే ఎలా ఉన్నది అంటే అభివృద్ధి కార్యక్రమాలు సాగడం లేదు గాని వేలకు వేల రూపాయలు అధికారులు అవినీతి పద్ధతిలో కాజేయడానికి ఎన్నో అవకాశాలు కనబడుతున్నాయి. ఇప్పుడే గౌరవసభ్యులు లక్ష్మీనారాయణగారు మాట్లాడారు. ఉదాహరణకు కరీంనగర్ మునిసిపాలిటీ, పంచాయతీలో నాకు తెలిసినంతవరకు మనవి చేస్తున్నాను. ఒక రోడ్ వేసే ప్లాన్ ఒక స్థలం నుంచి చూపించి యిది ప్లాన్‌లో వున్నది అని చెప్పడం ఆ తరువాత దానిని ఎత్తివేయడానికి వేలాది రూపాయలు కాజేయ చూస్తున్నటువంటి ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. అధికారుల పైన వదిలివేయడంవల్ల అక్కడ శాసనసభ్యుడు వెళ్ళి గాని, ప్రజా రిప్రజంటేషన్ చేసినప్పటికి గాని ఏ రిప్రజంటేషన్ వినకుండా డబ్బులతోనే మునిసిపల్ అధికారులు చలాయిస్తున్న దమననీతి కోకొల్లలుగా కనిపిస్తున్నది. 18 సంవత్సరాల వయస్సువారికి ఓటింగ్ హక్కు యివ్వాలి కాబట్టి వారికి ఈ మధ్యన పరీక్షలు ఉన్నాయని దానిని వాయిదా వేయాలని కోరినారని శ్రీ రామమూర్తి గారు చెప్పారు. దానితోడు వర్షాలు వచ్చాయి అని చెపుతున్నారు అక్టోబరు నవంబరు లోపల వర్షాకాలం ముగియవచ్చు కాబట్టి నవంబరు డిశంబరు లోపల అయినా జరిపాలి. అక్కడ ప్రజా ప్రతినిధులకు అవకాశం కల్పించే పద్ధతిలో ఈ బిల్లును సవరించి తొందరగా జరిపే ప్రయత్నం చేయాలి. ఈ ప్రజాప్రతినిధులకు అక్కడ ఉండే అధికారులను చెక్ చేసే అవకాశం కలిగిస్తూ ముందుకు తీసుకుపోవలసిన అవసరం వున్నది. మళ్ళీ మార్చి అనే వరకు దాదాపు ఒక సంవత్సరం పాటు మళ్ళీ ఆ అధికారినే నమ్మే అవకాశం కలిగించడం న్యాయంగా ఉండదు

గ్రామ పంచాయతీల విషయం ఒకటి చెప్పాల్సి వున్నది. బైఫర్‌కేషన్‌కు బిల్లును ఎట్లాను తీసుకురావడం లేదు. దానికి చాల దూరం వున్నది. 6, 7 మాసాలవరకు దూరం వున్నది కాబట్టి అక్టోబరు నవంబరు లోపల బైఫర్‌కేషన్ చేసే అవకాశం కూడా కలిగించాలని మీ ద్వారా మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి) :—అధ్యక్షా, ఈ బిల్లును సమర్థిస్తూ కొన్ని ముఖ్య విషయాలు మీ ద్వారా మనవి చేయదలుచుకున్నాను. 9, 10 సంవత్సరాల నుంచి లోకల్ బాడీస్ ఎన్నికలను ప్రభుత్వం కావాలని వాయిదా వేస్తూ వచ్చినదని గౌరవ సభ్యులు, ప్రతిపక్షాలవారు చాల ఆరోపణలు చేసినారు. వాయిదా వేస్తూ వచ్చినది 9,10 ఏళ్ళు అయితే కావచ్చు కాని ఈ ప్రభుత్వం వచ్చి 14 మాసాలు అయింది. ఈ 14 మాసాలు అన్నదానికి బలమైన కారణాలు ఉన్నాయి. దానిని గురించి నా కంటె ముందు మాట్లాడిన సభ్యులు

మనవి చేశారు. వస్తూనే ఈ ప్రభుత్వం పంచాయితి చట్టంలో, మునిసిపాలిటి చట్టంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం, పంచాయితీలలో హరిజనులకు రిజర్వేషన్, స్త్రీలకు రిజర్వేషన్, బాక్వర్డు క్లాస్ వారికి రిజర్వేషన్, అంతే కాకుండా డైరక్టు ఎలక్షన్స్ అనే చరిత్రాత్మకమైన మార్పు, అశోక్ మెహతా కమిటి సిఫార్స్ చేసిన సిఫార్సును ప్రప్రథమంగా మన రాష్ట్రం అమలు జరిపిందని వారు కూడ మనలను అభినందించిన విషయం గౌరవ సభ్యులకు తెలిసినదే. అట్లాగే 18 సంవత్సరాల వారికి ఓటింగ్ హక్కు. జనతావారు హామీ అయినప్పటికి దానిని అమలు జరిపిన ఖ్యాతి ఈ ప్రభుత్వానికి దక్కిందని మనవి చేస్తున్నాను. ఇన్ని చారిత్రాత్మకమైన ఎమెండ్ మెంట్స్ తీసుకరావడంలో ఒక సంవత్సరంపాటు జాప్యాన్ని, 9, 10 సంవత్సరాల జాప్యాన్ని ఈ ప్రభుత్వం చేసినట్లుగా ఆరోపణ చేయడం సబబుకాదు. అన్ని రకాల చరిత్రాత్మకమైన ఎమెండ్ మెంట్స్ తీసుకు రావడం వల్లనే ఈ వాయిదాలు పడినాయి. అయితే ప్రభుత్వం గతంలోనే ఎన్నికలు జరపాలని అనుకొన్నారు. 18 సంవత్సరాలకు ఓటింగ్ హక్కు ఇచ్చిన సందర్భంలో విద్యార్థులకు పరీక్షలు ఉన్నాయి. వారు కూడ ఓటింగ్ హక్కు వినియోగించాలని వారికి ఆ సదుపాయం కల్పించడంకోసం ఒక నెలరోజులుపాటు వాయిదా వేయడం, ఇంతలోనే దానిని కౌంటర్ చాలెంజ్ చేస్తూ రిట్స్ వేసిన సందర్భంలో కోర్టులో కేసు ఉండగా ఎన్నికలు జరపడం కంటెప్టు ఆఫ్ ది కోర్టు అవుతుందేమో, కోర్టు తీర్పు వెలువడిన తరువాత ఎన్నికలు జరపాలనే దృఢ నిశ్చయంతో ఈ ప్రభుత్వం వున్నది. ఎన్నికలు ఫేస్ చేయలేము అనే భయంగాని, లేకపోతే ఎన్నికలు జరపకూడదు అనే ఉద్దేశ్యంతోగాని...

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—కోర్టు దగ్గిరకు వెళ్ళి స్టే ఆర్డరు అడిగింది. The Court refused to oblige the Government.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—ఎన్నికలకు భయపడాల్సిన అవసరంలేదు. ఈ రాష్ట్రంలోనేకాదు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నా బై ఎలక్షన్స్‌లో వస్తున్న ఫలితాలు చూస్తున్నారు. నిన్నగాక మొన్న తంజావూర్ బై ఎలక్షన్ కూడ చూసినారు. అందు చేత ఈ ప్రభుత్వం ఎన్నికలు జరపడానికి జంకుతున్నదని ఆరోపించే జనతా సభ్యులకు నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఈ రోజుకు వారు వచ్చి మూడు ఏళ్ళు అయింది కనీసం వారి పార్టీ ఎన్నికలు జరుపుకోలేని పరిస్థితిలో ఉంటే మేము ఎన్నికలు జరపలేదని బాధ్యతారహితమైన విమర్శ ఆరోపణ సరైనదికాదు. ఈ ప్రభుత్వం ఎన్నికలు జరపడానికి, కృతనిశ్చయంతో వున్నది. ప్రజలలోకి వెళ్ళడానికి ఎట్టిపరిస్థితులలో భయపడదు. కాకపోతే చరిత్రాత్మకమైన కొన్ని ఎమెండ్ మెంట్స్ తీసుకురావడం వల్లనే ఈ జాప్యం అయింది తప్పిస్తే ఎన్నికలు వాయిదా వేయాలనే ఉద్దేశ్యంతోగాని ఈ ప్రభుత్వం ఎంతమాత్రం వెనుకంజ వేయడంలేదని మనవి చేస్తున్నాను. స్పెషల్ ఆఫీసర్సు రెజీమ్ 1974 నుంచి వేస్తూ వచ్చినారు అని చెప్పినారు. ఈ స్పెషల్ ఆఫీసర్స్‌ను తప్పించడానికి ఎన్నికలు జరిగేవరకు ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎమ్.ఎల్.ఏస్ ను, ఎమ్.ఎల్.ఏస్ లేనిచోట నాన్ అఫీషియల్ మెంబర్స్‌ను పెట్టి

అట్లాగే సమితుల గడువును పొడిగించి ఎమ్.ఎల్.ఏస్‌ను ప్రిసైడింగ్ ఆఫీసర్స్‌గా పెట్టి స్పెషల్ ఆఫీసర్స్‌ను తొలగించి బి.డి.ఓస్‌ను ఉంచిన విషయం గౌరవ సభ్యులు మరచిపోయి ఉంటారు. స్పెషల్ ఆఫీసర్స్‌ను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తొలగించినది. ఎమ్.ఎల్.ఏస్‌ను నాన్ అఫిషియల్స్‌ను ఇక్కడ ఎన్నికలు జరిగేవరకు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది కాబట్టి యిటువంటి విషయాలు అన్నిటిని హర్షించి అభినందించి మాతో సహకరించడానికిబదులు ఇటునుంచి ప్రజాస్వామ్యబద్ధమైన నిర్ణయాలు తీసుకొన్నటువంటి ప్రభుత్వాన్ని వారు విమర్శించడం శోచనీయం, దురదృష్టకరం అని మనవి చేస్తూ ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బి. సిద్దయ్య:—అధ్యక్షా, మన రాష్ట్రంలో మునిసిపాలిటీల స్పెషల్ ఆఫీసర్స్‌యొక్క కాలాన్ని 31 మార్చి 79 నుంచి 31 మార్చి 80 వరకు పొడిగించేందుకు ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువస్తున్నది. కాంగ్రెస్ (ఐ) పార్టీ నాయకని ఎన్నిక జరగడంతోనే వారి నాయకులు ఒక సుస్పష్టమైన ప్రకటన ఆనాడు చేశారు మేము అధికారానికి వచ్చిన ఆరు మాసాలలోపల మొత్తం రాష్ట్రంలో ఈ ఎన్నికలు, మునిసిపాలిటీలకు, పంచాయితీ రాజ్‌కు ఎన్నికలు నిర్వహిస్తాము అని సుస్పష్టము చేశారు. 1978 మార్చి 4 వ తేది లేక 6 వ తేదీ జరిగిన విషయం. మేము కూడ సంతోషపడ్డాము. అప్పట్లో ఒక సూచన కూడ చేశారు. ఆరు నెలలలో ఈ ప్రభుత్వం చేయకుండా పోతే మరల రెండు మూడు నెలలు పొడిగిస్తారా అంటే లేదు. లేదు, ఆ విధంగా పొడిగించే అవకాశం లేదు, మేము తప్పకుండా ఆరు నెలలలో మునిసిపాలిటీలలో, పంచాయితీ రాజ్‌లో మొత్తం ఎన్నికలు నిర్వహించి తీరుతాము అని చెప్పినప్పుడు మేము అందరము సంతోషించాము ఎలక్షన్స్ వచ్చేట్లుగా వున్నాయని తరువాత మూడు నెలల పొడిగింపు. ఆరు నెలల పొడిగింపు, ఇంకో మూడునెలల పొడిగింపు. ఇప్పుడు ఎక్కడకు వచ్చాము అంటే ఈ ఎన్నికల పొడిగింపుకు సాకుల కోసం వెతుక్కోవలసిన దుర్గతి పట్టింది. ఇప్పుడు మార్చి 79 నుంచి మార్చి 80 వరకు, మరల 1980 నుంచి 81 వరకు. ఈ విధంగా పొడిగిస్తూ పోతూ ఉంటే ప్రజాస్వామ్యబద్ధులమైన మేముగాని, ఆ పార్టీగాని ప్రజాస్వామ్య పద్ధతులకు వెనుక పోటు పొడిచినట్లుగా ఉంటుంది ఇది మన ప్రజాస్వామ్యానికి సక్రమంగా లేదు. ఇప్పుడైనా 31 మార్చి 80 వరకు అనకుండా ఆరు నెలలు తగ్గించి సత్వరంగా ప్రతి మునిసిపాలిటీలోను, గ్రామ పంచాయితీలలో ఎన్నికలు నిర్వహించడం సబబుగా వుంటుంది. ఈ విధంగా పెంచుతూ పోవడం సబబుగా లేదు. మిత్రులు శ్యామలరావుగారు రెండు మూడు విషయాలు చెప్పినారు. మునిసిపాలిటీలలో ఎడ్వయిజరీ కమిటీ వున్నదని, అది ఎక్కడ ఉన్నదో వివరించమని కోరుతున్నాను. ఆ విధంగా లేకుండాపోతే శ్యామలరావుగారు చెప్పిన సలహాను ప్రభుత్వం పాటించి తక్షణమే మునిసిపాలిటీలలో- శాసనసభ్యులు ఉన్నారు, ఎక్స్ కౌన్సిలర్స ఉన్నారు. పంచాయితి సమితులకు ఏ విధంగా అడ్వయిజరి కమిటీలు వేస్తామో అదే పద్ధతిలో వేసి స్పెషల్ ఆఫీసర్స యొక్క నియంతృత్వానికి స్వస్తి చెప్పి—

పంచాయితీరాజ్ శాఖ అనుసరించిన పద్ధతిలో మునిసిపాలిటీలలో కూడా అక్కడ ఉండే శాసనసభ్యులు, ఇంతకుముందు ఉండే కౌన్సిలర్స్ అడ్హాక్ కమిటి వేసి వారికి సర్వాధికారాలు యిచ్చేదానికి పూను కోవాలని చెప్తున్నాను.

శ్యామలరావుగారు మా పార్టీ నాయకత్వానికి మూడళ్ళుగా ఎన్నికలు లేవన్నారు, మీరేమిటి మాకు నేర్పించేది అన్నారు. మూడు సంవత్సరాలు ఎన్నికలు లేవు, కాని తమరు వచ్చిన తరువాత, మీ పార్టీలో అసలు ఎన్నికలనేవే పోయినవి. కాబట్టి మా పార్టీ ఎన్నికల గురించి కర్ణాటక రాష్ట్రంలో వచ్చిన ఎన్నికల గొడవ గురించి మాకు పాఠాలు చెప్పడం శ్యామలరావుగారు, సమంజసం కాదు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలనే దానిని నేను సపోర్టు చేస్తున్నాను. అందు వలన, యీ ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణిని విడనాడి, ప్రజాస్వామ్య పద్ధతిలో మన రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి జంగారెడ్డి :—అధ్యక్షా, ఆరినెన్సులు నాలుగు తెచ్చామని, ఇప్పుడు నాలుగు బిల్సు పెట్టారు. ఎన్నికలకోసం కే అర్డినెన్సు తెస్తే సరిపోయేది గదా, పేపర్ వేస్ ఎందుకు? ఇవన్నీ కలిపి ఒక బిల్లు తీసుకువచ్చి, ఒక మార్కు చేస్తే సరిపోయేదిగదా. నాలుగుపెట్టి, హౌస్ యొక్క టైము వేస్టు చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చి 14 నెలలు అయింది. పదేళ్లుగా జరగలేదు దానికి మేము బాధ్యులము కాము అన్నారు శ్యామలరావుగారు మంచిగా పొగిడారు. పొగిడే రోజులు తగ్గుతాయి అనుకుంటాను, కాబినెట్ త్వరలో పొడిగింపు వస్తుంది కాబట్టి. మాకు త్వరలోనే చెయ్యాలని వున్నదన్నారు. కాని కోర్టుకు కూడా మీరుకావాలని కొంతమందిని పంపించారు. అక్కడ స్టే యివ్వాలని మీ ప్లీడరు వాదించాడు. ఏమయినా రిట్ పిటీషన్ వచ్చినప్పుడు దానిని వ్యతిరేకించే బదులు ప్లీడరు, ఎన్ని కలు జరపకుండా వుండడానికి, అవకాశం కల్పించుకోవడం కోసం, మీ ప్లీడరు వారికి అనుకూలంగా వాదించాడు. ఇప్పుడు కోర్టుపై యీ ఆలస్యానికి కారణంగా నేరం నెట్టివేయడం అన్యాయం. మీకు ఎన్నికలలో విశ్వాసంలేదు తంజా వూర్ లో మీ అమ్మగారిని నిలబెడదామంటే చిక్కు ఎదురైంది. పరిస్థితి యీ విధంగా వున్నప్పుడు, మీరు యీవిధంగా ఒకటి చెబుతూ, మరొకరకంగా ప్రవర్తిస్తూ ఆ విధంగా మిత్రులు, పొగడడం బాగుండలేదు. 1-00 p.m.

శ్రీ పి వి. చౌదరి :—అధ్యక్షా, ఇందులో '80 వరకు సమయం తీసుకుంటుంటే అంతవరకు జరిపించరేమోనని, నవంబరు డిశంబరు వరకు కూడా జరిపించరేమోనని అనుమానం వెలిబుచ్చారు. నవంబరు, డిశంబరు కంటే ముందు జరిపించడానికి ప్రభుత్వం వెనుకాడడం లేదు. కొన్ని ఇబ్బందులవలన, కొంత మంది హైకోర్టుకు పోయినందువలన మరల ఏదయినా యిబ్బంది వస్తుందేమోనని వెనుకాడవలసివచ్చిందిగాని, యింకొకటి కాదు. ఇందులో వయస్సును 21 నుంచి 18కి తగ్గించాము, అంతేగాక, లక్ష జనాభా వున్నవరకు మునిసిపాలిటీస్ అన్నింటిలో డైరెక్టుగా చైర్మన్‌ను ఎన్నుకునే అవకాశం ఒకటి వున్నది. చాలా మంది మిత్రులు అధికారులు పరిపాలనలో పనులు సరిగా జరగడం లేదన్నారు.

నిధులు దుర్వినియోగం జరిగినవని అన్నారు. అలాంటిది స్పెసిఫిక్‌గా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాము. ఎన్నికలు జరిపి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి అవసరమైన చర్యలన్నీ ప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. దయచేసి, సభ్యులందరూ దీనిని ఆమోదించవలసినదిగా నేను కోరుతున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—ఒక క్లారిఫికేషన్ కావాలి. బాక్‌వర్డ్ క్లాసెస్‌కు రిజర్వేషన్‌కు అమెండుమెంటు తీసుకువస్తారని వింటున్నాం. అది వాస్తవమేనా?

శ్రీ పి. వి. చౌదరి :—అది ప్రభుత్వ ఆలోచనలో లేదు.

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979 be taken into consideration."

The motion was adopted.

Mr. Speaker:—The question is:

Clauses 2, 3, and 4 do stand part of the Bill.

The motion was adopted and Clauses 2, 3, and 4 were added to the Bill.

Mr. Speaker:—The question is:

Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

Opposition Members pressed for division. The House divided thus:

Ayes : 64.
Noes : 25.
Neutral : One.

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. V. Chowdary:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979 be passed."

Mr. Speaker :—Motion moved.

The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979 be passed."

The motion was adopted and the Bill was passed.

## The Andhra Pradese Municipalities (Second Amendment) Bill, 1979.

Sri P. V. Chowdary:—Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1979 be taken into consideration"

Mr. Speaker:- Motion moved.

The question is:

"That the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1979 be taken into consideration"

The motion was adopted.

Mr. Speaker:—The question is:

"That Clause 2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

The motion was adopted and the Clause 2, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. V. Chowdary:—Sir. I beg to move that the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1979 be passed.

Mr. Speaker :—Motion moved.

శ్రీ కె.బి.సిద్దయ్య :—అధ్యక్షా, ఇదివరలో చర్చలో చెప్పాను. శ్యామల రావు గారు కూడా చెప్పారు. ఎన్నికలు జరిగే వరకు ప్రతి మునిసిపాలిటీకి ఇదివరకున్న కౌన్సిలర్లతోను అక్కడ ఉండే స్థానిక శాసన సభ్యులతోను ఒక ఎడ్వైజరీ కమిటీ వేసి వారికి పూర్తి అధికారాలు ఇవ్వడానికి చర్య తీసుకుంటారా? 1-10 p.m

శ్రీ పి.వి చౌదరి: - అధ్యక్షా, వారు చెప్పిన సూచనను పరిశీలన చేయించవలసి ఉంది. పరిశీలన చేయించి అందులో సబబు ఉంటే తప్పకుండా పెడతాము.

శ్రీ కె. వి. వెంకటసుబ్బా రెడ్డి :—అధ్యక్షా, మునిసిపాలిటీలకు గత 10 సంవత్సరాలుగా ఎన్నికలు జరుగులేదనేది తెలిసినదే. అక్కడ ఉండే కమిషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు అనే అక్రమాలు చేస్తూ ప్రజలకు అంగ బాటులో లేకుండా ఉంటున్నారు. పంచాయితీ సమితులకు ఏ విధంగా శాసన సభ్యులను ఛైర్మెన్‌గా పెట్టి వ్యవహారం చేస్తున్నామో అదే విధంగా ఒక ఎడ్‌హాక్ కమిటీని ప్రతి మునిసిపాలిటీకి అక్కడ ఉండే పెద్దలతోను స్థానిక శాసన సభ్యులతోను ఏర్పాటు చేసి మునిసిపాలిటీలలో పరిపాలనా వ్యవహారాలు ప్రజలకు అందుబాటులో ఉండేట్లు చేయాలని కోరుతున్నాను. అర్బన్ ఏరియాలకు చెందిన శాసన సభ్యులు ఇదివరకు ముఖ్య మంత్రి గారికి ఒక మెమొరాండం ఇచ్చారు. దానిని పరిశీలించారో లేదో. ఇప్పటికైనా మంత్రి గారు ముఖ్య మంత్రిగారి దృష్టికి ఈ

విషయ తెచ్చి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోడానికి వీలుగా అటువంటి కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. [illegible]మ్మయ్య — అధ్య[illegible], పంచాయతీ సమితులకు ఎన్నికలు జరగ[illegible] పోయినప్పటికి [illegible] స్థానిక శాసన సభ్యుల ద్వారా అడ్వైజరీ కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా అనేక ప్రజా కార్యక్రమాలను తీసుకుంటున్నారు. అద[illegible] స్థానిక సంస్థలు [illegible] సంబంధించి స్థానిక శాసన సభ్యులతో ఇతర ప్రతినిధులతో అడ్వైజరీ కమిటీలను వేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. అటువ[illegible] [illegible] ప[illegible] త్వానికి [illegible] ఇంతకు ముందు శాసన సభ్యులు [illegible] రిప్రజెంట్ [illegible] చేసినది. దానిని ఆచరణలో ఇప్పటికైనా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

[illegible] రెడ్డి ([illegible]) — అధ్యక్షా, మునిసిపాలిటీలకు ఎన్నికలు చాలా కాలంగా జరగడంలేదు. స్థానిక శాసన సభ్యులతోను ఇతరు [illegible] కౌన్సిలర్లతోను ఒక అడ్వైజరీ కమిటీని వేసి వారిని మునిసిపాలిటీల [illegible] పాలనలో [illegible] చేసినట్లయితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఎన్నికలు జరిపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నట్లు చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. ప్రస్తుతం వర్షాకాలం వోటర్లను నమోదు చేయవలసి ఉంది. అందువల్ల [illegible] ఎన్నికలు జరపడం ఇబ్బందికరంగా ఉంటుంది. అయితే మునిసిపాలిటీల [illegible] [illegible] మైన [illegible] ఏర్పడింది. సక్రమంగా అక్కడ పనులు జరగడం [illegible] [illegible] స్పెషలాఫీసరుపై కంట్రోలు లేకుండా. కలెక్టరు అనేక పనులు. మునిసిపల్ వ్యవహారాలలో ఇంటరెస్టు తీసుకోవడం సాధ్యం కాదు. అఫీషియల్సు పరిపాలన [illegible] నప్పుడు కరప్షన్ కూడా ఉంటుంది. కరప్షన్ అనేది ఒక్క మునిసిపాలిటీ లోనే [illegible]ని నేను అనడం లేదు. అయితే కొంతవరకైనా తగ్గించడానికి అడ్వైజరీ కమిటీలను నేను చెప్పినట్లుగా నియమిస్తే ప్రయోజనం ఉంటుంది. దీనికి శాసన సభ్యుణ్ణి [illegible] [illegible]గా చేయవలసిన పని లేదు. కలెక్టరు అధ్యక్షునిగా ఉండవచ్చు, లేదా ఆర్.డి.వోను అధ్యక్షునిగా నియమించవచ్చు. మొత్తం 10-11 మంది [illegible]రులను, శాసన సభ్యునితో కలిపి, మునిసిపల్ వ్యవహారాల్లో ఇన్‌వాల్వ్ చేసినట్లయితే బాగుంటుంది. దీనిని క్షుణ్ణంగా ఆలోచించాలని కోరుతున్నాను. మునిసిపాలిటీలలో ఏ పనులు జరగడంలేదు. రోడ్లు, వీధి దీపాలు, నీటి వసతి వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు. మా నల్గొండ జిల్లా హెడ్ క్వార్టర్స్, మునిసిపాలిటీ ఆ మునిసిపాలిటీ ఉన్నదే ప్రజలకు అర్థం కావడం లేదు. ఎన్నో సార్లు కలెక్టరుకు చెప్పాం. ఐనా చర్య తీసుకోలేదు ఎన్నికలు జరిగే వరకు ఈ రకమైన ఏర్పాటు పంచాయతీ సమితులకు చేసినట్లుగానే చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఆదెయ్య (పాయకారావుపేట) :— అధ్యక్షా, మునిసిపాలిటీలోను పంచాయతీ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులలో ఎన్నికలు జరుగక పోవడానికి సంబంధించి సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మునిసిపాలి

టీలకు చాలా కాలంగా ఎన్నికలు జరుగలేదు. పంచాయతీ సమితులను చూడడానికి ఏ విధంగా శాసన సభ్యునితో ఎడ్వైజరీ కమిటీలను ఏర్పాటు చేసామో అదే విధంగా మునిసిపాలిటీలకు కూడా నియమించినట్లయితే స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన ఏ విధంగా జరుగుతున్నదో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు తెలుసుకోవడానికి వీలుంటుంది. ఈ విధమైన అవకాశం ఇవ్వకపోతే మునిసిపాలిటీలలో ఇప్పుడు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను అరికట్టలేము.

1-20 p.m.

ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరిజనులకు 14 శాతము, గిరిజనులకు 5 శాతము రిజర్వేషను ఏర్పాటు చేస్తూ చట్టమును సవరించినప్పుడు కొంతమంది కోర్టుకు పోవడం జరిగింది. వెంటనే ఎన్నికలను జరిపించాలనే ఆతృత ప్రభుత్వానికి వున్నా కోర్టు నుంచి ఎట్లా నెగ్గుకు రావాలనే తహతహ ప్రభుత్వానికి వుంది. కోర్టు అధికారాన్ని ప్రశ్నించే హక్కు మనకు లేదు. కోర్టు తీర్పుమీద ఎన్నికలు ఆధార పడివున్నాయి. కోర్టు నిర్ణయం మేరకు చేయాలితప్ప ముందుగా చేయడం ఏ విధంగాను సరికాదేమో అనే పరిస్థితి వుంది. దానిని పరిశీలించవలసివుంటుంది. పంచాయతీ సమితులలో, జిల్లా పరిషత్తులలో, మునిసిపాలిటీలలో యస్. సి ; యస్. టి. వారికి రిజర్వేషన్ యివ్వాలని ఒక సంస్కరణ తెచ్చినపుడు కోర్టుకు వెళ్ళడం జరిగింది. ఈ సంస్కరణ మన రాష్ట్రములోనే అమలుజరపడం జరిగింది. వారు ఎక్కువ వున్నచోట కాకుండా తక్కువ వున్న చోట రిజర్వేషన్ చేయాలని వున్నప్పుడు, కొంతమంది కోర్టుకు వెళ్ళినప్పుడు ఎన్నికలు జరపడం సమంజసము కాదేమో అన్పిస్తున్నది. ఎన్నికలు జరిపించకూడదు కాని జరిపించవలసిన అవసరం లేదని భావించడం లేదు. ఈ సమస్యను ఏ విధంగా అధిగమించాలని పరిశీలనలోకి తీసుకొన్నప్పుడు ఎన్నికలను కోర్టు తీర్పు వచ్చిన తరువాతనే జరిపించడం న్యాయం. గ్రామ ప్రాంతాలలో కాని, మునిసిపాలిటీలలో గాని పరిపాలన ఏ విధంగా జరుగుతున్నది ? పంచాయతీ సమితుల లెవెల్‌లో ఏ విధంగా అడ్వయిజరీ కమిటీలను ఏర్పాటు చేశారో ఆ విధంగానే మునిసిపాలిటీలలో కూడ ప్రజల సౌకర్యాలను చూడడానికి ఏర్పాటు చేయకపోతే సరియైన న్యాయం జరగదు. అందువల్ల ప్రభుత్వం దీనిని ఆమోదించవలసిన అవసరం ఎంతైనా ఉంది. సమితులలో ఏర్పాటు చేసినట్లు అడ్వైజరీ కమిటీలను మునిసిపాలిటీలలో కూడ ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను ప్రభుత్వ పక్షము వారు చెప్పారు. ప్రతిపక్షమువారు చెప్పారు అని కాదు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వంతో సహకరించాలి. ఎన్నికలు జరిపేలోపల ప్రతి మునిసిపాలిటీకి అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి నడిపిస్తే బాగుంటుంది. స్థానికముగా వున్న శాసనసభ్యుణ్ణి అందులో సభ్యునిగా వేయాలా వద్దా అనే విషయం వచ్చినప్పుడు 50 వేల మంది ఓటర్లకు ప్రతినిధిగా వున్న ఆ స్థానిక శాసన సభ్యునికి అవకాశం యివ్వకపోతే సరియైన న్యాయం జరగదు. వీరిని అడ్వయిజరీ కమిటీలను ఛైర్మన్‌గా వేస్తే ఇంకా బాగుంటుందని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ :— ఆఫీసు పనివేళల మార్పు పైన చర్చ ఎజెండాలో వుంది. అది ఎప్పుడు తీసుకొంటారు ?

మిస్టర్ స్పీకర్ :— రేపు తీసుకొంటాము. లిక్ కాక్‌కి సంబంధించిన తరువాత అంశాన్ని సభ్యుల్ని రిక్వెస్టు మీద వాయిదా వేస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—ఈ పక్షము, ఆ పక్షము అని కాకుండా జనరల్‌గా వారి పక్షము వారికే అధికార దాహం ఎక్కువ ఉంది. మంత్రిగారు వారిని అడ్డను చేసుకొని అడ్వైజరీ కమిటీ విషయం ముఖ్యమంత్రిగారు ఏమి అంటారో అని కాకుండా ఇప్పుడే నిర్ణయం తీసుకొని మంత్రిగారు అనౌన్స్ చేయాలి. మునిసిపాలిటీలలో గ్రేడ్స్ పెట్టారు థర్డ్ గ్రేడ్ అనే పేరు మంచిగాలేదు. థర్డ్ గ్రేడ్ అంటే చాల అసహ్యంగా వుంది. ఎ గ్రేడ్, బి గ్రేడ్, సి గ్రేడ్ అని పెట్టండి. ఇదివరకు ప్రభుత్వం పాస్ చేసినపుడు జనాభాను క్రయిటీరియాగా పెట్టి 25,000 మించితే మున్సిపాలిటీగా చేస్తామన్నారు. ఇక్కడ డబ్బును క్రయిటీరియాగా చెప్తున్నారు పాప్యులేషన్ క్రయిటీరియా ముఖ్యము. అధిక జనాభా వుంటే ఎ గ్రేడ్, 10 వేలు అయితే ఫలానా గ్రేడ్ అని పెడితే బాగుంటుంది. డబ్బును దృష్టిలో పెట్టుకుని చేస్తే ప్రజలను కన్సిడర్ చేయడం లేని లక్షణమవుతుంది. ప్రజల సౌకర్యము కోసము మునిసిపాలిటీలను ఏర్పాటు చేసుకొన్నప్పుడు డబ్బుతోపాటు జనాభాను కూడ దృష్టిలోకి తీసుకుని సవరణచేస్తే బాగుంటుందని, థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీ అని కాకుండా ఎ గ్రేడ్ అనో, బి గ్రేడ్ అనో మారిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి బాలయ్య (కామారెడ్డి) :—అధ్యక్షా, రద్దు అయిన పంచాయతీ సమితులలో అడ్వైజరీ కమిటీలను వేసి నడిపిస్తున్నారు. ప్రజాప్రతినిధులు లేకుండా మునిసిపాలిటీలను నడపడం చాల నష్టదాయకంగా వుంది. చాలమంది పెద్దలు సెలవిచ్చినట్లు మునిసిపాలిటీలలో పనిచేస్తున్న అధికారులు విచ్చలవిడిగా వారి స్వార్థంకోసము పని చేస్తున్నారనేది అందరకు తెలుసు. మునిసిపాలిటీలలో కూడ అడ్వయిజరీ కమిటీలను వేయాలని చెప్పారు. అఫీషియల్స్‌తో పాటు ప్రజా ప్రతినిధులు కూడ వుండాలి.
1-30 p.m. తెలంగాణా ప్రాంతములో ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సులో వున్న గ్రామ పంచాయతీలను టౌన్ మున్సిపాలిటీలుగా వ్యవహరించేవారు. పాపులేషను తక్కువ వుండడంచేత మిగతా కారణాలచేత టౌను మునిసిపాలిటీలను రద్దు చేశారు. పూర్వములాగ గ్రామ పంచాయతీలను మునిసిపాలిటీలుగా ఏర్పాటు చేయడానికి ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సందర్భం వున్నా లేకపోయినా ఒక విషయం పెద్దల దృష్టికి తెస్తున్నాను 18 సంవత్సరాల వయస్సుగల యువజనులకు ఓటు యిచ్చే అధికారం యిచ్చారు ఆ వయస్సులో విద్యార్థులు చాలామంది వుంటారు. ఆ వయస్సులో యువజనులు కేవలం చదువుకొరకు వుపయోగించే సమయం. చాలా మంది డాక్టర్లు, యింజనీర్లు, లాయర్లు, శాస్త్రవేత్తలు కావలసిన సమయములో వారికి ఓటింగు అధికారము యివ్వడంవల్ల వారు రాజకీయ నాయకుల వెంబడి వారి అమూల్యమైనటువంటి భవిష్యత్తును పాడు చేసుకునే అవకాశం వుంది భారత దేశములో ఒకటి రెండు రాష్ట్రాలలో తప్ప మిగతా రాష్ట్రాలలో 18 సంవత్స

రాలకు ఓటింగు అధికారము ఇచ్చినట్లు లేదు. ఈ విషయములో మన రాష్ట్ర పెద్దలు ఆలోచనచేస్తే బాగుంటుంది. వారి పరీక్షల సమయములో రాజకీయ నాయకుల వెంట తిరిగి భవిష్యత్తును పాడు చేసుకుంటారు. ఆ విషయం పునరాలోచన చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి సీతారామయ్య (సుజాతానగర్) :—అధ్యక్షా, చాలా కాలంనుండి మునిసిపాలిటీలకు ఎన్నికలు జరగకపోవడం చాలా దురదృష్టకరమైన విషయం. ఏ కారణాలవల్లనైతేనేమి ఎప్పటికప్పుడు పొడిగిస్తూ రావడం జరిగింది. స్థానిక సంస్థలలో స్థానికులు లేకుండా ప్రజాప్రతినిధులు లేకుండా నామమాత్రంగా కొనసాగించడం ఎప్పుడుకూడ ప్రజాస్వామ్యానికి క్షేమం కాదని మనవిచేస్తున్నాను. ఈనాటి పరిస్థితులలో బీదలు ఏ ఆఫీసు మెట్లు ఎక్కినా ఏ అధికారులను కలిసినా ఏ మాత్రం సౌకర్యం కల్పిస్తారో యీ దేశములో తమకు తెలుసు. వారు ఓటు వేసి తమ ప్రతినిధులను పంపినప్పుడు ఏ యిండ్ల పర్మిషను కావాలన్నా మరొకటి కావాలన్నా వెళ్ళి వారిని కలుసుకుంటారు. ఒక గుడిసెకు పర్మిషను కావాలంటే పట్టణాలలో వున్న కమీషనర్ లేక స్పెషల్ ఆఫీసరు వద్దకు వెళ్ళి పర్సనల్‌గా ఒక బీదవాడు పర్మిషను తెచ్చుకోగలడా? వారి దర్శనం దొరకడమే దుర్లభము అవుతుంది. ఇంత ప్రాముఖ్యత కలిగిన మునిసిపాలిటీస్ యీ స్పెషల్ ఆఫీసర్స్ ద్వారా కంటిన్యూ కావడం ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం క్షేమంకాదని మనవి చేస్తున్నాను. ఏదో ఒక రూపము లో పెద్దల కమిటీని — అక్కడ ఎన్నుకోబడిన శాసన సభ్యుడితో నైతేనేమి యితర స్థానికులతోనైతేనేమి—ఏర్పాటుచేసి దాని ద్వారా ప్రజల అవసరాలు తీర్చవలసిన అవసరం ప్రతి ప్రజాస్వామ్య ప్రభుత్వముపైన వుంది. అటువంటప్పుడు వెనక్కుపోవలసిన అవసరం వుండకూడదని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేగాకుండా యిష్టానుసారంగా రాజ్యము ఏలుతున్నారు. పెద్దపెద్ద మునిసిపాలిటీలలో చిన్న స్టేట్సులాగా రాజ్యం ఏలుతున్నారు అలా అధికారులు రాజ్యం ఏలుతూ వుంటే ప్రజాస్వామ్య విలువ ఏమిటి? ప్రజలకు జరిగే మేలు ఏమిటి? ఈ విషయాన్ని చిన్న విషయంగా భావించకుండా చాలా అత్యవసరంగా భావించి ఏదో ఒక రూపములో ప్రజాప్రతినిధులకు వాయిస్ కల్పించి ఒక కమిటీ ఏర్పాటుచేసి ప్రజల అవసరాలు తీర్చడం అవసరమని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker:—The question is:

"The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1979 be passed."

The motion was adopted and the Bill was passed.

## ANNOUNCEMENTS

### re: Messages from the Council.

Mr. Speaker:—I am to announce to the House that the following two messages have been received from the Chairman of the Legislative Council.

"In accordance with Rule 127 of the Rules of procedure and conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1979 as passed by the Legislative Council on 22-6-79 and signed by me for the concurrence of the Legislative Assembly."

"In accordance with rule 127 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1976 as passed by the Legislative Council on 22-6-79 and signed by me for the concurrence of the Legislative Assembly."

Mr. Speaker :–Chief Minister wants to make a statement.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :—అధ్యక్షా, ఆ స్టేట్‌మెంట్ కాపీలు మాకు ఇస్తే బాగుంటుంది.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, పోలీసువారి విషయం. ప్రత్యేకించి పోలీసు కమీషనరు యిచ్చిన రిపోర్టును దృష్టిలో పెట్టుకొని, పోలీసువారి ప్రతినిధులు చేసిన రిప్రజంటేషన్సు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వము చేసిన నిర్ణయాలు మీ అనుమతితో హౌస్ ముందు స్టేటుమెంట్ రూపములో చదువుతున్నాను.

## STATEMENT BY THE CHIEF MINISTER.

re: Service conditions and allowances of Police Officers and Police-men in the State.

Dr. M. Channa Reddy :—Hon'ble Members are aware that the service conditions of Policemen have recently been the subject matter of considerable discussion and public concern. We have been attending to these matters to the best of our ability from time to time. The question of the pay scales of Police Officers and Policemen is one of the issues which has been looked into by the Pay Revision Commissioner as part of the general pay structure of the State Government employees. I am confident that as a result of the recommendations of the Pay Revision Commissioner, the pay scales, as well as the total emoluments of Policemen and Police Officers will be improved compared to the existing levels. A decision in this regard will be taken along with the decisions on the recommendations of the Pay Revision Commissioner, which, as Hon'ble Members are aware, is under active consideration of the Government.

One of the important policy issues is with regard to the right of association of Policemen and the manner in which this can be brought

about consistent with, on the one hand, the need to provide a forum for discussing the general service conditions and other grievances of the Policemen and, on the other, with the special nature of the police force as a uniformed force responsible for the maintenance of law and order.

Government have already accepted in principle the right of association of Police Officers. Government are aware of the adverse consequences of having a multiplicity of associations in an organisation like the police force. There could therefore be three associations one for the Indian Police Service, one for the Andhra Pradesh Police Gazetted Officers and one for the remaining officers. In this connection Government note that an Andhra Pradesh Police Officers Association has been formed.

Government are of the view that such Associations should cover all the members of the services concerned so that a member of the service is ipso facto a member of the relevant association. Government can then automatically deduct the subscription and remit it to the Association concerned.

Government are in agreement with the recommendations of the National Police Commission that the following guide lines should be kept in view while granting recognition to the Policemen's Associations:

(i) Membership shall be restricted to serving policemen only. No outsiders, whether a Government servant or not, shall be entitled to membership or function as an office bearer of the Association or be connected with it in any advisory or other capacity.

(ii) Members shall not have the right to strike work or with hold their services or otherwise delay the performance of their duties in any manner.

(iii) The Association shall not resort to any coercive method or agitation for obtaining redressal of grievances.

(iv) The Association shall not do anything which may affect the efficiency of the force or undermine its discipline.

(v) The Association shall be absolutely non-political in character and shall not be connected directly or indirectly with political activity of any kind.

I have discussed this matter with representatives of the Policeman and they have agreed that the rules of the Association that could be formed would follow these guidelines. The rules of the existing

associations also should where necessary be amended to be in keeping with these guide lines.

There are a number of issues relating to the various allowances to which policemen are eligible and there have been requests that these require to be suitably revised. The Chief among these relate to the fact that Policemen work on holidays and that even on normal working days they have to work for much longer hours than other Government employees. Their duties also are such that they are very often exposed to risk and subjected to strain. Some recompensation has therefore to be considered taking these factors into account.

1-40 p.m. Compensation for Working Overtime & on Gazetted Holidays: Policemen have to be on duty on gazetted holidays and even on Sundays. This situation can be changed and policemen allowed to avail of atleast a weekly holiday just as other Government employees only when the force is suitably strengthened in numbers. Since these would take sometime, Government have decided that policemen of the rank of Inspector and below should be compensated for working on public holidays by 15 days additional earned leave being credited to their account and by their being permitted to encash this additinoal earned leave in the same manner as Government employees are now permitted to encash 15 days of normal earned leave per year, in case the policemen are denied availment of this leave in the public interest.

Besides working on public holidays the policemen also work beyond normal hours. There are practical difficulties in evolving any suitable system of payment of overtime allowances for such additional work. Government have, therefore, decided that as a compensation for working overtime, policemen of and below the rank of Inspectors be entitled to a further additional earned leave of 15 days per year, which they will be allowed to encash to the same manner as other Government employees are permitted to encash normal earned leave. This additional earned leave of 15 days and its encashment is in addition to the 15 days sanctioned as a compensation for working on public holidays.

The total additional earned leave that policemen of and below the rank of Inspector would be entitled to on the basis of the above decisions would, therefore, be 30 days in a year. This will be credited to the account of the employees concerned in the same manner as normal earned leave is credited, viz., 15 days being credited to the account on the 1st of January and another 15 days on the 1st of

July every year. The first such credit will be given on the 1st of July 1979 which means that during the second half of this year the policemen of and below the rank of Inspectors will be paid to encash 15 days of earned leave in addition to the normal earned leave to which they will be entitled like other Government employees. Thus they will be able to encash 45 days leave in each year in additional to 15 days availment of earned leave.

It is estimated that these two measures will cost Rs. 2.5 crores per annum.

Conveyance Allowance:—The next item is with regard to the conveyance allowances. At present there are C. As for several isolated categories which are meagre considering the present costs of maintenance of a conveyance. It has, therefore, been decided to sanction Conveyance Allowance at the following rates:—

| | | City | Other Places |
|---|---|---|---|
| Inspectors and Sub-Inspectors | .. | Rs. 150 | Rs. 75 |
| Head Constables & Police Constables | .. | Rs. 20 | Rs. 10 |

It is estimated this proposal will cost Government a total of Rs. 85 lakhs per annum.

Uniform Allowances:—Where the monetary grants are now given periodically as Uniform Allowances, these will be doubled. In respect of Head Constables and Police Constables a washing allowance of Rs. 40/- per annum is payable at present. It has been decided to increase this to Rs.10/ per mensem.

This will cost Rs. 40 lakhs per year additionally.

House Rent Allowance:—The existing permissible limits for House Rent Allowance are as follows:

| | | |
|---|---|---|
| Inspectors | .. | Rs. 150 |
| Sub-Inspectors | .. | Rs. 125 |
| Head Constables | ... | Rs. 7o |
| Police Constables | . | Rs. 50 |

Inspectors are at present eligible to rent-free quarters only in the city It has been decided to make Inspectors eligible for rent-free quarters throughout the State as is the case with the Sub-Inspectors and other Policemen. The permissible limits of H. R. A. in their cases will be Rs. 200 for the city, Rs. 150 for District Head quarters and

Rs. 125 in other places. In the case of others it has been decided to revise the H. R. A. limits as follows:

| | City | Other places |
|---|---|---|
| Sub-Inspectors .. | Rs. 150 | Rs. 125 |
| Head Constables .. | Rs. 110 | Rs. 75 |
| Police Constables .. | Rs. 90 | Rs. 60 |

The total additional cost of this proposal will be Rs. 70 lakhs per annum.

Dietary Charges:- In regard to the Dietary charges, it has been decided to double the existing rates, subject to a minimum of Rs. 5/- per day. The extra cost on this item is expected to be about Rs. 25/- lakhs annum.

Promotional Avenues:—In regard to Armed Reserve and Andhra Pradesh Special Police, in order to improve their promotional prospects, it has been decided to upgrade all posts of Lance Naiks and Naiks to that of a Head Constable over a period of two years. In the current year all Naiks posts will be upgraded to those of Head Constables. The additional expenditure on this will be Rs. 14 lakhs this year and a further 14 lakhs next year when Lance Naiks posts will also be upgraded to that of Head Constables.

Compensation for Injury, Etc:—According to the order contained in G. O. Ms. No. dated 30-4-71 families of the members of the Police Force are entitled to a compensation of Rs. 10,000 when the member is killed in the course of the performance of his duty and the member is entitled to a certain compensation when he suffers various types of disabilities. The compensation in the case of permanent disablement which is at present Rs. 3,500/- will be raised to Rs 5,000/-. The Police Officers will be eligible to the various compensations mentioned in the G. O. cited above in addition to the benefits that thay are entitled to under the Family Benefit Scheme.

Orderly System:—The Government have decided to abolish the present system of Orderlies and replace it by an alternative system of assistance to the officeres in performance of certain duties, details of which are being worked out separately. Where orderlies are abolished an allowance of Rs. 125/– p. m. per orderly subject to amaximum of

Accommodation:—Apart from the above, the Government are Paying increasing attention to provision of full family accommodation to Police Officers who are entitled to rent free quarters. The Andhra pradesh Police Housing Corporation is already engaged in the construction of quarters for policemen in order to reach the target of 75% family accommodation. The Government will fully utilise the amount of Rs 12. 25 crores alloted by the Seventh Finace Commission for this purpose during the next five years. A proposal to use this amount as margin money and obtain additional funds from Financing Institutions is also under consideration.

The total cost of the measures that I have announced above comes to Rs. 5 crores. This is besides the cost of revision of pay scales of the Police Services which will be taken up as part of the general decisions on the recommendations of Pay Revision Commissioner.

At the time I had announced interim relief to the Government employees in March, 1979 I had mentioned that the various measures I had then announced would cost a considerable financial burden on the Government. The amount of Rs. 5 crores which the present measures would cost will be over and above the earlier commitments. Our financial position is such that this will naturally impose a considerable further strain on it. Yes Government have decided to undertake these measures because of their anxiety to provide for the welfare of the State Police Force. The State Police have been a disciplined force which has done its duty in regard to the maintenance of law and order with commendable devotion. The Government have been aware and appreciative of this I am fully confident that the Police force will continue to uphold the traditions in all circumstances. The Police Force has always been a symbol of descipline and of the prestige of the State. I may assure them that Government will always take whatever measures are necessary to ensure their welfare.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—అధ్యక్షా, ఆ స్టేట్ మెంటు టేబులు మీద పెట్టాలి. పోలీసు డిపార్టుమెంటు సిబ్బందికి ఇచ్చినంతవరకు సంతోషమే కాని దానిమీద ఇది సరిపోతుందని ఆశించడం వేరు. వాస్తవాలు వేరుగా ఉంటాయను కోండి. అందుచేత దీనిమీద డిబేటుకు అవకాశం ఇవ్వవలసి ఉంటుంది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—ముఖ్య మంత్రిగారు చాలా ముఖ్యమైన స్టేట్ మెంటు చదివారు. అది పోలీసు వారికి సంబంధించినటువంటి విషయం. ఈ విషయంలో గత బడ్జెటు సమావేశంలో పోలీసు బడ్జెటుపైన దీర్ఘంగా చర్చ కూడా జరిగింది. పోలీసువారి జీతాలు, సౌకర్యాల గురించి

మా తరఫున చాలా ప్రతిపాదనలు చేయడం జరిగింది. అయితే ఇప్పుడు వారు చదివింది పోలీసువారి యొక్క సంఘంతో చర్చించి జరిగిన ఒప్పందాన్ని ఆధారం చేసుకొని చేసారా? పే రివిజను కమిటీ నిర్ణయాలు వచ్చేంతవరకు వారు వేచి ఉండాలా లేక, దాని ముందు ఇంటీరియం రిలీఫ్ ఇవ్వబడుతుందా అనేది అందులో స్పష్టంగా లేదు పోలీసు సంఘాన్ని పెట్టుకోవచ్చు కాని ఐక్ నో రైట్ టు యాజిటేషన్ అని అన్నారు. యాజిటేషన్ అనేది అనేక రకాలుగా ఉంటుంది. యాజిటేషను లేకుండా ఏ మాత్రం తమ హక్కులు సాధించకోలేరు. కొద్దో గొప్పో ఆ దోళన చేసే అధికారం లేనటువంటి సంఘాన్ని వారు ఎలా ఒప్పుకున్నారు? ఈ విషయాలు స్పష్టం చేయాలని మనవి చేస్తున్నాను.

1.50 p.m. శ్రీ సి. జంగారెడ్డి:— పోలీసు వాళ్ళకు జైలు సిబ్బందికి సమానంగా రాష్ట్రంలో జరుగుతుంది. కాబట్టి ఇప్పుడు ప్రకటించిందంతా జైలు సిబ్బందికి వర్తిస్తుందా లేదా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:— అధ్యక్షా, నం. 1. ఇవి అన్ని పోలీసువారి ప్రతినిధులతో మాట్లాడారా అని గౌరవ సభ్యులు అడిగారు. పేజి నం. 2లో నేను చదివిన దాంట్లో.

I have discussed this matter with representatives of the Policemen and they have agreed that the rules of the Association that could be formed would follow these guidelines.

మిగతా ఎలవెన్సెస్ గురించి కూడా నేను వారితో మాట్లాడను. ఇక్కడ నేను చదివిన రిపోర్టులో పేజి 5 లో.

It has been decided to increase this to Rs 10 per mensem, Per year,

అని నేను చదివినాని ఇప్పుడే అన్నారు. ప్రెస్ రికార్డులో అలా పడితే అది పొరపాటు. అది కరెక్టు చేయాలి. మూడవ విషయం ఇది జైలు సిబ్బందికి సంబంధించింది ఏమీ లేదు. నాల్గవ విషయం, దీని పైన చర్చ గౌరవనీయులైన సుందరయ్యగారు చెప్పారు. నా అభిప్రాయం ఏమిటంటే ఇది అంతా వారితో చర్చించి వారి అంగీకారంతో చేసింది కాబట్టి దీని అవసరం లేదని నేను అనుకుంటున్నాను 6వ విషయం, ప్రభుత్వం పే రివిజన్ కమిషన్ ఇంటెరిమ్ రిలీఫ్ అందరికి ఇచ్చినట్లుగా వారికి ఇవ్వబడ్డది ఇప్పుడు, లేక ఇంటెరిమ్ రిలీఫ్ అనే సమస్య లేదు. పే రివిజన్ కమిషన్ది మొత్తం మేము డిసైడు చేసినట్లు వారితో మేము చర్చించి చెప్పినాము కూడా. వారు దాంట్లో ఉండేటటువంటి సేలరీస్ అండ్ ఎమాల్యుమెంట్సు పెరుగుతాయి, ఆ పెరిగేవే ఇప్పుడు మేము ఒక డిపార్టుమెంటుకి వేరుగా కాకుండా దానితోబాటు ఓపిక పట్టాలని చెప్పినట్లు వారు అంగీకరించారు, సమిష్టిగా పరిశీలన జరిగింది.

శ్రీ పి. సుందరయ్య:— టేబిల్ మీద పెడతారు అని ఆశిస్తున్నాను. లేక పోతే మన ఆఫీసు చూస్తుంది అనుకోండి. అది వేరే సంగతి. కాని ఇంత ముఖ్యమైన స్టేటుమెంటు, ఇది కేవలం, పోలీసు గవర్నమెంటుకి సంబంధించి ఒక డిసిప్లిన్‌కి సంబంధించిన విషయం కాదు. దేశం అంతా కూడా, పోలీసులలో అసంతృప్తి చాల ఏళ్లుగా పేరుకొని దాని పర్యవసానంగా. డిస్‌ప్లిన్‌గా చేయవలసిన పోలీసులు బహిరంగ ప్రదర్శనలు దానికి ఒక రకమైన సమ్మె అనకపోయినా సమ్మెకన్నా ఎక్కువ బలమైనటువంటి శక్తిని వారు ప్రయోగించబట్టె ఇప్పటి కప్పుడు గవర్నమెంటు చేయవలసివస్తోంది. ఆర్డర్లీని తీసివేస్తాము అంటున్నారు. దాని బదులు అసిస్టెంటు ఆర్డర్లీ అంటున్నారు. ఈ విషయంలో అన్ని కేవలం ప్రభుత్వం, పోలీసు తరఫున వచ్చిన కొంతమంది—వాళ్లతో మాట్లాడి మేము ఎగ్రిమెంటుకి వచ్చాము కాబట్టి దీనిని గురించి చర్చకు అవకాశం లేదు అనడం సరిఅయిన పద్ధతి కాదు. మనం ఏమిటి? ఈరోజు పోలీసులందరిని కూడా తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని కూల ద్రోసేయమని చెప్పి మేము చెప్పే పరిస్థితిలోను లేము, అది జరగనుకూడా జరగదు. కాని ఇటువంటి ఘటనలు దేశంలో ఒక్క మన రాష్ట్రంలోనే కాదు ఈరోజున నాకు తెలిసిన ఇన్‌ఫర్మేషను ఏమిటంటే సి ఆర్ పి. పెద్దఎత్తున బహిరంగ ప్రదర్శన జరిపింది అని దానిమీద గవర్నమెంటు ఈ నిర్ణయం తీసుకుంది అని. ఇది అంతాకూడా దాచిపెట్ట దలచుకున్నా కూడా తెలినటువంటి రహస్యము. ఆ పరిస్థితులలో ఆ ప్రజా ప్రతినిధులు కూడా ఉన్నప్పుడు, ప్రభుత్వం ఇచ్చింది, కొంతమంది పోలీసుల తరఫున వచ్చినటువంటి ఆఫీసర్లు లేకపోతే కొంతమంది వ్యక్తులే అంగీకరించినంతమాత్రాన ఈ పోలీసు వాళ్ళలో వచ్చిన అసంతృప్తి పోతుందా లేదా అన్న విషయాలు కూడా మనం చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం కనీసధర్మం. అందుచేత చర్చకు తప్పకుండా అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు అంగీకరించాలని. తారీకు, గంటలు అనేది రేపు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో చూసుకోవచ్చుగాని చర్చకు మాత్రం అవకాశం ఉండాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. శ్యామలరావు :—అధ్యక్షా, దీనిని ఆ ఎసోసియేషనులతో స్థూలంగా చర్చించిన తరువాత, ఎసోసియేషన్ అంటే మొత్తం సిబ్బంది తాలూకు ఉద్యోగులను ప్రతిబింబించేది కాబట్టి వారితో స్థూలంగా చర్చించిన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నది కనుక ప్రభుత్వం, దీనిమీద చర్చ అనవసరం అని మా అభిప్రాయం.

శ్రీ పి. సుందరయ్య: ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చదివినదానినిబట్టి ఈ పోలీసులు ఎసోసియేషన్ పెట్టుకునే హక్కును మేము ఇప్పుడు గుర్తిస్తున్నాము అని దానికి ఏవో కొన్ని సూచనలు చేశారు. ఇదివరకు ఇచ్చిన ఎసోసియేషన్ ఏదో తాత్కాలికంగా, ఎడ్‌హాక్‌గా వచ్చిన అసంతృప్తితో పెట్టుకుంటే కావచ్చు, ఇది ఎంతవరకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇప్పుడు వారు కోరుతున్నది ఏమిటి అవి

అన్నికూడా మాకు పూర్తిగా తెలియవు. వీరు వారు ఏదో వచ్చారు అని చెబుతున్నారు. మళ్ళీ పోలీసులు వీధిలోకి వచ్చినప్పుడే మేము గుర్తించవలసిన పరిస్థితి ఉంటుంది మాకు. చర్చించేదానికి అవకాశం ఇవ్వడాని ఎందుకు వెనుకాడుతున్నారో మాకు అర్థముకావడంలేదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— ఎసోసియేషన్‌కి సంబంధించిన వివరాలు ముఖ్యమంత్రిగారు చెప్పలేదు. ఏజిటేషన్ ఏదో లేకుండా చేర్చాము అన్నారు. అది చెప్పలేదు. ఎసోసియేషను ఎప్పుడు వారికి ఉండే హక్కుల విషయాలు వారు నిర్ణయించుకుంటారు. దానికి గవర్నమెంటు ఏదైనా కండిషన్ పెడితే వారు ఒప్పుకుంటారా లేదా అనేది మాకు తెలియదు. తెలిస్తే చూస్తాము. ముఖ్యమంత్రిగారు నిజంగానే కొన్ని కన్సెషన్స్ ఇచ్చినారు రాష్ట్రానికి సంబంధించిన పోలీసు సిబ్బందికి సంబంధించినటువంటి చర్చ విషయం వారు సభా వేదిక మీద పెట్టిన తరువాత అది ఆ ఎసోసియేషను లేక గవర్నమెంటుయొక్క స్వంత విషయం కాదు. శాసన సభా టేబిల్ మీదకి వచ్చిన తరువాత, అటువంటి డాక్యుమెంట్ వచ్చిన తరువాత శాసన సభలో కూడా ఈ పోలీసు కాన్‌స్టేబుల్స్ అందులో ఉన్న సెంట్రల్ సిబ్బంది ఎవరు, రాష్ట్ర సిబ్బంది ఎవరు, ఎవరు ఆర్మ్‌డ్ కానిస్టేబులు వారి వివిధ తరగతులు ఏమిటి? ఎవరెవరికి ఎంత లాభం వస్తుంది ఏ విధంగా దీనిని చర్చించాలి అనే విషయం Now it is our property. We have got every right to demand the Government to give time for discussion. ఇది సింపుల్ విషయం కాదు. 5 కోట్లు అన్నారు. ఇంకా నాలుగు కోట్లు పెరగవచ్చు. 9, 10 కోట్లు రాష్ట్ర బడ్జెట్‌కి సంబంధించిన విషయం, వివరంగా దీనిపైన చర్చించి అటు పోలీసు వారికి ఇటు పబ్లిక్‌కి కూడా సంతృప్తి కలిగే విధంగా ఈ శాసన సభ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం చాల అవసరం కాబట్టి తప్పనిసరిగా చర్చకు అవకాశం ఇవ్వాలని మేము కోరుతున్నాను. బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో కూడా రాలేదు. ఇది హఠాత్తుగా వచ్చింది. బహుశః ఈ పాటికే పోలీసువారు బజారులోకి వచ్చేవారు. వారు తమయొక్క ఆందోళన వారియొక్క ఊరేగింపుల ద్వారా ఈ సమస్యను పబ్లిక్ సమస్యగా మార్చి వేసినారు. అందుకే బహుశః ముఖ్యమంత్రిగారు ఈ రోజు అవకాశం తీసుకొని తమ ప్రభుత్వ అభిప్రాయం చెప్పదలచుకున్నారు, సంతోషమే. ఆ విధంగా రిపేర్లు కావడం పోలీసువారి బలానికి, వారి ఆందోళనను గురించి తమయొక్క నిర్ణయాన్ని ప్రభుత్వము వారు ప్రకటించడం కొంతవరకు నేను అభినందిస్తున్నాను కూడా. దీనిని సంపూర్ణంగా శాసన సభ చర్చించాలని, ఈ సమస్య పరిష్కారం కావాలంటే చర్చించి దానియొక్క సమగ్రమైన స్వరూపాన్ని పబ్లిక్‌కి అటు పోలీసువారికి ఇటు అందరికి కూడా తెలియాలి కాబట్టి చర్చనీయాంశముగా ఉండాలని కోరుతున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— అధ్యక్షా, ఇందులో రెండు విషయాలు పొరబాటు కనబడుతోంది. ఒకటి గౌరవనీయులైన సుందరయ్యగారు ఇంత అనుభవం గలిగినటువంటి వారు ఇది ఏదో సి.ఆర్.పి. వారు వచ్చినారు, మేము ఏదో భావి

పెడుతున్నాము దానికి అని ఈనాడు పరుగెత్తుకొని వచ్చినాము అన్నమాట సరి అయినది కాదు. సి.ఆర్.పి. వారు నిజంగా, ఈ రోజు రహస్యము ఏమీ లేదు, బజారులోనికి పోయినారు. వారికి మన రాష్ట్ర ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదు. వారికి ఉండే సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. వారు మొత్తం అఖిలభారత స్థాయిలో ప్రారంభించి ఈనాడు ఢిల్లీలో ఒరిస్సాలో కేరళలో... కేరళలో కూడా జరిగింది రాష్ట్ర ప్రభుత్వంతో తగాదా కాదు. అక్కడ వారు అంతర్యుద్ధం, లోపల వచ్చినటువంటి సమస్యలు అవి. అటు వంటప్పుడు వారు వచ్చినందుకు రాలేదు అవి. కాని ఈ నెల 5 వ తేదీన మేము ఇన్ ప్రిన్సిపుల్ యూనియన్ ఎసోసియేషన్ ఒప్పుకుంటాము అని చెప్పేటటువంటి ప్రకటన చేసేదానికి ఒక కమిటి, ఫైనాన్సు, హోమ్ సెక్రటరీ అండ్ ఐ.జి.పి. తో ఒక కమిటీ ఏర్పాటు చేసిన విషయం పత్రికలలో గౌరవనీయ సభ్యులు గమనించి ఉంటారనుకుంటాను. వారు రిపోర్టు తయారు చేయాలని, వారు రిపోర్టు చేయడమే కాకుండా వారు అందరితో చర్చించాలని, అందరు చర్చించి ఆ విధంగా ఒక నివేదికను తయారు చేసిన తరువాత నేను ఈ రోజు వారందరితో కూర్చుని మాట్లాడి, ఫైనలుగా ఇంకా కొన్ని మాటలలో ఏమైనా భేదాభిప్రాయాలు వుంటే, ఇంకా అధికంగా కావాలి అంటే అది కూడా నేను అంగీకరించి వారు ఎడిషనల్ ఎన్‌కేషబుల్ లీవు అది ఇంకో 15 రోజులు పెంచాలని వారు అడిగితే అదికూడా నేను ఒప్పుకొని వారితో ఈ విధంగా చేసినాము గాని ఈ వేళ సి ఆర్.పి. వారు పరుగెత్తుకొని రావడంవల్లనో లేక మరొక కారణం వల్లనో చేయలేదు. రాజేశ్వరరావుగారు అన్నారు. పోలీసువారు అప్పుడే రోడ్డుకి వచ్చేసినారు అని. వారికి ఎక్కడ కనబడుతున్నారో నాకు తెలియదు కాని వారు వచ్చినందుకు మేముచేసినందుకు సంతోషిస్తున్నారు కాబట్టి వారురాకుండానే చేసినందుకు మరింత అధికంగా నన్ను అభినందిస్తారని నేను ఆశిస్తున్నాను. కాబట్టి మేము రెస్పాన్సివ్‌గానే ఉండదలచుకున్నాము. అఖిలభారత స్థాయిలో చీఫ్ మినిస్టర్ల కాన్‌ఫరెన్సు కూడా పెట్టి చర్చ జరిగింది. అక్కడ కూడా ఈ విషయాలపైన స్పష్టమైన అభిప్రాయలు చెప్పినాను. యూనియన్ రికగ్నైజు కావాలని అన్నాము. అది కూడా జరిగింది. మూడవ విషయం ఈ ఎసోసియేషను ఎవరిది ఎక్కడిది అనేది. 1968 నుంచి పని చేస్తున్నది. అధ్యక్షా, అయితే ఏది రిప్రెజెంటేటివ్ ఏది ఫుల్ రిప్రెజెంటేటివ్ అని చెప్పేప్పుడు మన గురించే మనం ఎన్ని గ్రామాలకు ఎంతమంది ప్రతినిధులను పంపించుకుంటున్నాము అనే మాట ఉంటుంది. మా స్వంత సొత్తు అయితే అసలే కాదు. ఇది ప్రభుత్వం సొత్తు కాదు, నేను ఇది సొత్తు కాదు అనే మాట అనడంలేదు. అది ఎసంబ్లీ సొత్తు అయితే మాకు ఇంకా గౌరవం. చాల విస్తారమైన, విశాలమైన ఆధారముమీద, ఉండేటటువంటిది అంటే ఈ సొత్తుకి ప్రతిష్ట దొరుకుతుంది. కాబట్టి మేము కాదు అనేది కాదు. అయితే ఇది అంతా ఎడ్మినిస్ట్రేటివ్ మేటర్ కి సంబంధించింది. డిటేల్సు ఉన్నాయి. ఇది ఇక్కడ చర్చించడం అనవసరం అని చెప్పాను. అది కాకుండా మీరు అనుమతి ఇచ్చారు. లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ మీద

డిస్కషన్‌కు. ఆ నాడు కూడ ఈ విషయం చర్చించుకోవచ్చు. అధ్యక్షా, దీనిని మీ పైన వదిలి పెట్టడానికి ఎప్పటికి సిద్ధముగా ఉంటాను, నా అభిప్రాయం, ఇంకా ఏదో ఇది మీది కాదు కాబట్టి మీరు మాట్లాడకూడదు అనే ఉద్దేశం నాది అసలే కాదు. పాపము వారిని ఎందుకు బాధ పెట్టాలి ? ఈ సబ్ ఇన్స్పెక్టర్సు ఇవి అన్నీ డిటేల్సు మాట్లాడతాము అని రాజేశ్వరరావుగారు అన్నారు గాని, ఈ హౌసులో మెంబర్లను, పత్రికలవారిని ఇంత బాధ పెట్టకూడదు, ఇది ప్రభుత్వం ఎడ్మినిస్ట్రేటివ్, ఇంటర్నల్ మేటర్ అని చెప్పి అన్నాముగాని, లేకపోతే ఎడ్మినిస్ట్రేటివ్ మేటర్ కూడా మాట్లాడే అధికారం ఉంది. అయ్యా మీరు డబ్బు ఇవ్వకపోతే ఎక్కడి అధికారం ఉంటుంది, బడ్జెట్ పాస్ కాకపోతే ఎక్కడ ఉంటుంది ? కాబట్టి I am not questioning the right of the House. I am only explaining the practical point of view. Hon. Members may consider that this not necessary.

2-00 p.m. Sri E. Ayyapu Reddy (Panyam) :—How are they going to meet this additional financial commitment ? What are the resources and what are the budget proposals which are going to be axed to finance this commitment ? దానిగురించి చెప్పలేదు. ఎక్కడనుంచి రిసోర్సెస్ మోబిలైజ్ చేస్తున్నారు? ఇంతవరకు వున్నటువంటి ప్రపోజల్సు ఏవైనా ఛేంజ్ చేసారా ? ఎడిషనల్ టాక్సేషన్ ఏదైనా అవసరమా ? మున్నగు విషయాల గురించి చెబితే బాగుంటుంది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—జైలులో వున్నటువంటి పోలీసువాళ్ళకు కూడా సేమ్ డ్యూటీస్ కాబట్టి వాళ్లను కూడా చేరిస్తే బాగుంటుంది. మళ్లీ వాళ్లకు వేరే అసోసియేషన్ అనకుండా మీరు దానిని చేస్తే బాగుంటుంది.

డా. యం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు గౌరవనీయులైన అయ్యపు రెడ్డి గారు చెప్పిన సమస్య చాలా ప్రధానమైనదే. మనం ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు అడుగుతాం, ఒక రోడ్ అడుగుతాం, రైల్వే బ్రిడ్జి అడుగుతాం. ఇలా అడిగినప్పుడు వెంటనే రిసోర్సెస్ తీసుకురమ్మని మేము బాధపెట్టము. ముఖ్యమైంది ఏదో చేసుకుంటాం. తరువాత అయ్యపురెడ్డిగారికి చెప్పవలసింది మేము ఆలోచన చేయాలి. రిసోర్సెస్ పెంచాలా, ఉన్నదానిలో మిగిల్చాలా, లేకపోతే బకాయీలు వసూలు చేసుకోవాలా, లేకపోతే తప్పనిసరిగా ఏవైనా తగ్గించుకోవాలా అనే విషయాలు ఆలోచించాలి. అవన్నీ ఇప్పుడు చెప్పడానికి It is too early. ఇక జైలు వాళ్ళ విషయం వేరు. దీనికి, దానికి ముడిపెట్టడం సాధ్యం కాదు.

Mr. Speaker :—Now the House stands adjourned to meet again at 8-30 a.m. tomorrow.

(The House then adjourned to meet again at half past eight of the clock on Tuesday, the 26th June. 1979.)